జానపద బ్రహ్మ బి. విఠలాచార్య
అపూర్వ సృష్టి
విశ్వదాత్ర ప్రొడక్షన్స్
జైభేతాళ
3D స్టీరియో విజన్

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

J2851

ఉదయం

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

Andhra Patrika Regd. H|VJ No. 49 — విజయవాడ — బుధవారం — 16-10-85 — సంపుటం : 72 — సంచిక : 195 — పుటలు : 8 — వెల : 70 పైసలు

For Distinctive craftsmanship in gold jewellery.. Rely on Bapalal.
A renowned name for over 70 years
బాపాలాల్ & కో జ్యూయలర్స్
29, రత్న నగర్, మద్రాసు-600 003
ఫోన్: 37053 & 39573
టెలి: BAPALALCO

మరో 247 మండలాలు కరువు పీడిత ప్రాంతాలుగా గుర్తింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 15 : కొత్తగా మరో 247 మండలాలను కరువుపీడిత ప్రాంతాలుగా గుర్తించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు వేదు తెలియజేశారు.

జిల్లా కలెక్టర్లు, జిల్లా ప్లానింగ్ బోర్డులు కరువు పరిస్థితిపై పంపిన నివేదికలు పరిశీలించి తగు విధంగా రూపొందించినట్లు మంత్రివర్గ సమావేశం తర్వాత ఆయన విలేఖరులతో చెప్పారు.

మంత్రివర్గ సమావేశంలో కరువు పరిస్థితి గురించి సావధానంగా చర్చించామని ఆయన చెప్పారు.

కరువు సహాయక చర్యలకు, ప్రత్యేకించి మంచినీటి కొరత తీర్చేందుకు లోగడ విడుదల చేసిన 8 కోట్ల 26 లక్షల రూపాయలుకాక వ్యవసాయ నిర్మాణాలను ఎదుర్కొనగోలుకు రైతులకు సహాయం చేసేందుకు నేడు మరో 85 లక్షల రూపాయలను విడుదల చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

లోగడ 487 మండలాలను కరువుపీడిత ప్రాంతాలుగా ప్రకటించి సహాయం, కోరుతూ నివేదికను పంపిన సంగతిని ఆయన ప్రస్తావించారు. అయితే యాంత వరకు అడ్వాన్స్ సహాయంకాని, కేంద్ర బృందంగాని రాలేదని ఆయన చెప్పారు. శ్రీ శరద్ నాయకత్వంలో కేంద్ర బృందాన్ని నియమించినట్లు తెలిసిందని అయితే వారెప్పుడు వస్తారో తెలియదని ఆయన అన్నారు.

ప్రధాని బ్రిటన్ పర్యటన ముగించుకొని వచ్చిన తరువాత ఆయనను కలుసుకొని రాష్ట్ర కరువు పరిస్థితిని వివరిస్తామని ఆయన తెలిపారు. కేంద్రబృందం పర్యటించిన తర్వాత సహాయక చర్యల గురించి ప్రతిపక్ష నాయకులతో సంప్రతిస్తామని ఒక ప్రశ్నకు బదులుగా ఆయన చెప్పారు.

జిల్లా కలెక్టర్లు, పాలింగ్ బోర్డులు పంపిన నివేదికలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం. మొత్తం పంట నష్టం, కేంద్రం నుండి కావలసిన సహాయం గురించి మరొకసారి మదింపు చేస్తారని ఆయన చెప్పారు.

కరువువల్ల ఇంతనష్టం జరిగిందని ఒకే పాటి చెప్పడం సుదరదని పరిస్థితి ఎప్పటికప్పుడు మారుతుందని ఆయన అన్నారు. వర్షాలు లేక ఖరీఫ్‌పంట వేసుకోవడానికి రైతులు అవకాశం కలుగలేదని. ఇటీవల కురిసిన వర్షాలకు రబీపంటవేశారని అయితే వెంటనే మళ్ళీ వర్షాలు రాకపోతే అది కూడా దెబ్బతినే ప్రమాదమున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

వర్షం సమతూకంగా కురవకపోవడం అందువల్ల ఇటీవల వర్షాలవల్ల పరిస్థితి మారిందని అనుకోవడం సరికాదని ఆయన అన్నారు. మేజర్ ప్రాజెక్టు ఆయకట్టు కింద వున్నప్పటికీ కాల్వలు సరిగా నిర్మాణం కాక నీటిని వినియోగించుకోలేని ప్రాంతాల్లో కూడా కరువు పరిస్థితి నెలకొని వుందని కాల్వ చివరి భూములకు నీరందక పంటలు దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు

కాగా పరిస్థితిని అంచనా వేసిన అనంతరం. కేంద్రానికి మరో మెమొరాండంను పంపిస్తామని ఆయన తెలిపారు. కాగా ఇదివరకే ప్రధానికి ఒక లేఖ వ్రాశామని ప్రభుత్వం తరపున మెమొరాండం కూడా పంపామని ఆయన చెప్పారు. అనంతపురం ధర్మవరం కాల్వ పనికి ప్రభుత్వం 75 లక్షలు రూపాయలు విడుదల చేసిందని 10 వేల మంది ప్రజలతో దీనిని ప్రజా ప్రాజెక్టుగా చేపట్టాలని నిర్ణయించామని శ్రీ రామారావు తెలిపారు.

విలేఖరుల గోష్ఠిలో పాల్గొన్న సహాయ పునరావాస శాఖ కమిషనర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ మాట్లాడుతూ చెన్నైం బరు 30వ తేదీవరకు వున్న కరువు పరిస్థితుల ఆధారంగా కలెక్టర్లు నివేదికలు పంపారని చెప్పారు.

కలైడోస్కోప్

మంత్రివర్గంలో మార్పులు కూడా వుండవనుకుంటా!

ఢిల్లీలోని "హైదరాబాద్ హౌస్"ను విక్రయించే ప్రశ్న లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 15 : ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విలాసవంతమైన "హైదరాబాద్ హౌస్"ను కేంద్ర ప్రభుత్వానికి అమ్మకూడదని మంత్రివర్గ సమావేశం నేడు నిర్ణయించింది.

మంత్రివర్గ సమావేశం తర్వాత ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు తమ నివేదికలో తెలిపారు.

సంవత్సరానికి రు. 128 వేలు చెల్లించే షరతుపై ఈ భవనాన్ని 1976లో కేంద్ర ప్రభుత్వం లీజుకు తీసుకున్నదని, అయితే ఇంతవరకు వాడు లీజు డబ్బు చెల్లించనే లేదని ఆయన చెప్పారు.

ఈ భవన నిర్వహణ ఖర్చులను ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నదని ఆయన తెలిపారు.

ఈ భవనం రాష్ట్రానికి అవసరమని అందువల్ల దానిని తిరిగి ప్రభుత్వానికి స్వాధీనం చేయాలని కేంద్రాన్ని కోరామని ఆయన చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానంగా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరపాలని తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

బారత్‌కు బ్రిటన్ హామీ

లండన్, అక్టోబరు 15 : భారత్ వ్యతిరేక కార్యకలాపాలు జరిపే ఉగ్రవాదులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని బ్రిటన్ హామీ యిచ్చింది.

"ఉగ్రవాదాన్ని బ్రిటన్ తుడిచి పెడుతుంది. ఉగ్రవాదాన్ని రెచ్చగొట్టే వారిని, ఆ చర్యలలో పాల్గొనే వారిని చట్టరీత్యా శిక్షించడం జరుగుతుంది అని భారత్‌కు బ్రిటన్ స్పష్టం చేసింది.

ఉగ్రవాద నిరోధక చట్టాని ఓ భారత వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనేవారికి కూడా విస్తరించడానికి బ్రిటన్ సంసిద్ధత తెలిపింది.

రెండు రోజుల అధికార పర్యటనకు వచ్చిన భారత ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి బ్రిటిష్ ప్రధాని శ్రీమతి మార్గరెట్ థాచర్ గత రాత్రి ఈ హామీ యిచ్చారు.

శ్రీ రాజీవ్‌గాంధీ రాజనీతిజ్ఞత ప్రదర్శించి మితవాదులైన శిక్కులతో పంజాబు ఒప్పందం కుదుర్చుకున్నారనీ, ఆ ఒప్పందాన్ని పంజాబు ప్రజలు ఆమోదించారని, ఈ పరిణామాలు శిక్కు తీవ్రవాదులకు ఖ్లాస్తాదియం కలిగిస్తాయని ఆశిస్తున్నామని శ్రీమతి థాచర్ పేర్కొన్నారు.

శ్రీమతి థాచర్ గత రాత్రి విందు సందర్భంగా చేసిన ప్రసంగాన్ని నేటి ఉదయం విడుదల చేశారు.

బ్రిటన్‌లో చాలా మంది భారతీయులున్నారనీ. వారిలో వారి సామర్థ్యం. వారు పాలించే విజయాలు ఒక్కొకవారి అనూయ కూడా కలిగిస్తున్నాయని శ్రీమతి థాచర్ అన్నారు.

పంజాబు స్పీకర్‌గా రవిఇందర్‌సింగ్

చండీగఢ్, అక్టోబరు 15 : అకాలీదళ్ (ఎల్) అభ్యర్థి శ్రీ రవిఇందర్‌సింగ్ పంజాబు విధానసభా స్పీకర్‌గా నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ రవిఇందర్‌సింగ్‌ను అన్ని పక్షాలకు చెందినవారు అభినందించారు.



ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ బడుదేశాలలో పర్యటించేందుకు ఈ 14 న బయలుదేరి వెళ్ళేముందు మంత్రివర్గ సహచరులు, ఇతరులు అయనకు ఢిల్లీ విమానాశ్రయంలో వీడ్కోలు చెప్పారు.

లిపురలో బంద్ విఫలం

అగర్తలా, అక్టోబరు 15 : భారత యూనియన్‌లో త్రిపురను 1949లో చేర్చినందుకు నిరసనగా అజ్ఞాత గిరిజన జాతీయ దళం యిచ్చిన పిలుపుపై నేటి అర్ధరాత్రి నుండి 24 గంటల బంద్ ప్రారంభమయింది.

బంద్ సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేటి మధ్యాహ్నంవరకు ఎట్టి దుస్సంఘటనలు జరగలేదు. బంద్ ప్రభావం ఏమీ కనిపించలేదు.

మారుమూల గిరిజన ప్రాంతాలలోకూడా దుకాణాలు తెరిచారు.

పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

విశాఖలో విషవాయు కాలుష్యం

విశాఖపట్నం, అక్టోబరు 15 : విశాఖపట్నంలో నేటి ఉదయం వివిధ పరిశ్రమలలోని పొగగొట్టాలనుంచి నల్లని దట్టమైన పొగలు, విషపూరితమైన వాయువులు వెలికివచ్చి వగరుమంతటా వ్యాపించాయని వాతావరణ కాలుష్య నివారణవిభాగం ప్రొఫెసర్ శివాజీరావు తెలియజేశారు.

పొగగొట్టాలు వదిలేపొగ, వాయువుల వల్ల వాతావరణం కలుషితమవుతోందని ఆయన చెప్పారు.

ఈ నగరం కొండలనడుమ వున్నదని, పరిశ్రమలనుంచి వదలబడే పొగలు, వాయువులు త్వరగా బయటపడకపోకుండా వుండడంవల్ల వాతావరణం కలుషితమవుతోందని ఇలా తరచుగానే జరుగుతోందని ప్రొఫెసర్ రావు పేర్కొన్నారు.

ఈ పొగలు, వాయువులు సోకి చేలాది పొదలకు దగ్గరవచ్చిందని కళ్ళ వెంటనీరు కారుతోందని, గొంతుమంట పుడుతోందని ఫిర్యాదుచేశారు.

వాతావరణ కాలుష్య నివారణకు తీసుకోవలసిన చర్యలను ప్రొఫెసర్ శివాజీరావు వివరిస్తూ, వాతావరణం కలుషితం కాకుండా తక్షణ నివారణ చర్యలు తీసుకోవలసిందిగా పరిశ్రమల యాజమాన్యాలకు గట్టిగా చెప్పవలసిన అవసరంకలదని, అలాగే వాతావరణ కాలుష్యనివారణకు సంబంధించి చట్టపరమైన చర్యలను జిల్లా అధికారులు, విశాఖపట్టణాభివృద్ధి సంస్థ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు తీసుకోవాలని ఆయన కోరారు.

ఫోర్జరీ డ్రాఫ్ట్‌తో కోటి రూపాయలకు ఎసరు

కొచ్చిన్, అక్టోబరు 15 : ఫోర్జరీ చేసిన డిమాండ్ డ్రాఫ్టుద్వారా కోటి రూపాయల మేరకు జరిగిన మోసంలో సంబంధం గల నలుగురు వ్యక్తులను ఆంధ్రప్రదేశ్ పోలీసులు నేడు అరెస్టు చేశారు.

అరెస్టయిన వారిలో ధనలక్ష్మి ప్రైవేటు బ్యాంకు బ్రాంచి మేనేజరు, ఒక వ్యాపారస్తుడు వున్నారు.

ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ క్రైం బ్రాంచి డి. ఐ. జి. శ్రీ ఏ. కె. రావన్ ఇక్కడికి వచ్చారు.

అరెస్టయిన వారిని కాస్టాడియల్ రిమాండుపై విశాఖపట్నం తీసుకువెడుతున్నట్లు డి. ఐ. జి. చెప్పారు.

విశాఖపట్నంలో జరిగిన ఒక అడ్వాన్సీ వేలం సందర్భంగా ఫార్జరీ డిమాండ్ డ్రాఫ్ట్ యివ్వబడింది.

బ్రాంచి మేనేజర్ వి. నందనన్. వ్యాపారస్తుడు కృష్ణకుమార్‌తోపాటు స్థానిక కాంగ్రెసు (ఐ) కార్యకర్త సత్యుడు టి. వై. యూసఫ్. అడ్వాన్సీ కాంట్రాక్టరు సి. ఎం. మంగళకుమార్‌లను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. కొచ్చిన్‌లోని ధనలక్ష్మి బ్యాంకు అసిస్టెంట్ మేనేజరు ఉన్ని కృష్ణన్. నెల్లూరుకు చెందిన హరిగోపాల్ రెడ్డికి కూడా ఈ ఫోర్జరీ కుంభకోణంతో సంబంధంవుందని శ్రీ రావన్ తెలిపారు.

గత ఆగస్టు 22న జరిగిన అడ్వాన్సీ వేలంలో ఈ డిమాండ్ డ్రాఫ్టు యివ్వబడిందనీ, అనాటి వేలకు పశ్చిమబెంగాల్ కలెక్టరు అధ్యక్షత వహించారని. ఉన్ని కృష్ణన్, హరిగోపాల్‌రెడ్డి వేలంపాట పాడినమీదట అధికారులు డ్రాఫ్టును విశాఖపట్నంలోని అ బ్యాంకు బ్రాంచికి పంపారని. అది ఫోర్జరీ చేయబడినట్లు అక్కడ గుర్తించబడిందనీ శ్రీ రావన్ వివరించారు. వారు వేలంపాట అధికారులకు యిచ్చిన 72 లక్షల రూపాయల చెక్కును విశాఖలోని ఆంధ్ర బ్యాంకు తిరస్కరించిందని డి. ఐ. జి. చెప్పారు. వీరిద్దరూ విజయవాడ, బందరులలో జరిగిన అడ్వాన్సీ పాటలలో ఇదే డ్రాఫ్టును యిచ్చారనీ. వేలంపాట పాడటానికి వచ్చినవారి నుండి డబ్బు సంపాదించారనీ ఆయన పేర్కొన్నారు.

ఈ ఫోర్జరీలో బ్యాంకు యాజమాన్యానికి సంబంధం వుందా అన్న విషయం దర్యాప్తు జరుగుతోందని శ్రీ రావన్ చెప్పారు.

కృష్ణంరాజు, సుహాసినిలకు ఫిలింఫేర్ అవార్డులు

మద్రాసు, అక్టోబరు 15 : 1984 సంవత్సరానికి దక్షిణాది చలనచిత్రాలకు ఫిలింఫేర్ అవార్డులను నేడు ప్రకటించారు.

తెలుగులో ఉత్తమనటుడుగా కృష్ణంరాజు (బొబ్బిలి బ్రహ్మన్న)కు అవార్డు లభించింది. "స్వాతి" చిత్రం కథానాయిక సుహాసినికి ఉత్తమనటి అవార్డు లభించింది. ఉత్తమ చిత్రంగా క్రాంతికుమార్ నిర్మించిన "స్వాతి" ఎన్నికైంది. జంధ్యాల ఉత్తమ దర్శకుడు (శ్రీవారికి ప్రేమలేఖ)గా ఎన్నికయ్యారు.

తమిళంలో బాలచందర్ నిర్మించిన "అవర్గళ్ అవర్గళ్"కి మూడు అవార్డులు లభించాయి. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు (బాలచందర్), ఉత్తమనటి (సరిత) అవార్డులు ఈ చిత్రానికి లభించాయి. ఉత్తమనటుడుగా రజనీకాంత్ ఎన్నికయ్యారు.

కన్నడంలో ఉత్తమ నటుడుగా రాజకుమార్ ఎన్నికయ్యారు. ఉత్తమ చిత్రం "అనురూప". ఆ చిత్రంలో నటించిన లలితమ్మ ఉత్తమనటి అవార్డు పొందింది. శంకరనాగ్ ఉత్తమ దర్శకుడు (యాక్సిడెంట్)గా ఎన్నికయ్యారు.

పోలీసు వ్యవస్థలో మార్పులు: వసంత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 15 : రాష్ట్రం ఎదుర్కొంటున్న సవాళ్ళను దృష్టిలో పెట్టుకొని పోలీసు వ్యవస్థలో అడుపిక, సాంకేతిక విధానాలను పెంచుకోవలసిన అవసరం ఎంతయినా వున్నదని హోంశాఖమంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు పేర్కొన్నారు.

ప్రతిరాష్ట్రం ఏదోఒక సమస్యతో సతమతమవుతుంటే, ఆంధ్రప్రదేశ్ ఉగ్రవాద, అరాచక, పంపు విద్రోహ శక్తులు, మత కలహాలు, ముఖాతగాదాలు, బందులాంటి తయారీవంటి అనేక సమస్యలను పరిష్కరించి శాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై వున్నదని అన్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో రాజకీయ సమస్యలు లేవన్నారు.

ఇటువంటి సవాళ్ళను ఎదుర్కొనేందుకు వైర్‌లెస్ నెట్టు పెంచుకోవాలని వేలిముద్రల పరీక్షలో అధునిక పాంకేతిక విధానాలను అనుసరించాలని, పోలీసు తక్కువ బృందాలను పెంచుకోవాలని, ఇటువంటి వాటిని పోలీసుశాఖకు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అయన వివరించారు.

బొంబాయి గ్రామ సమీపంలో 27వ ఆంధ్రప్రదేశ్ పోలీసు వృత్తిపరమైన పోటీలకు మంత్రి శ్రీ నాగేశ్వరరావు మంగళవారం రైఫిల్ పేల్చి ప్రారంభోత్సవం చేశారు.

ఈ పోటీలలో రైఫిల్, పిస్టల్ షూటింగ్ వేలిముద్రలు. వివిధ వృత్తిపరమైన పరీక్షలలో పోటీలు జరుగుతాయి.

పోటీలలో విజేతలకు డిసెంబరులో పాట్నాలో జరిగే అఖిలభారత పోటీలలో పాల్గొంటారు.

మంత్రి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర పోలీసులకు ధైర్య సాహసాలలో గాని, రాష్ట్ర సమస్యలను ఎదుర్కొనడంలో గాని ఆంధ్రప్రదేశ్ పోలీసులు తీసిపోరని అన్నారు.

ఏ శాఖ ఉద్యోగికైనా రోజుకు ఎనిమిది గంటలు పనిచేయాలి. పోలీసులు 24గంటలూ పనిచేయాలి అందువల్ల ప్రజలకు నీడు చేసే తప్పు, ఒప్పులు కనిపిస్తాయనీ, అలాగే పోలీసులు మనో స్థయిర్యాన్ని విడనాడవలసిన పనిలేదని. భవిష్యత్తులో పోలీసులపైనే రాష్ట్ర సమైక్యత నెలకొని వుంటుందని పోలీసుల సుద్దేశించి ఆయన అన్నారు.

అదిలాబాద్, వరంగల్ జిల్లాలలో పోలీసులు కనబరచిన నిజాయితీని, రాయలసీమ ప్రాంతంలో బాంబులు, నాటుతుపాకులు పోలీసులు పెద్దయెత్తున పట్టుకున్న సంఘటనలను మంత్రి ఉదహరిస్తూ ఇది పోలీసుల సత్ప్రవర్తనకు నిదర్శనమన్నారు.

రాష్ట్రం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పోలీసుశాఖ సమయస్ఫూర్తితో పరిష్కరిస్తున్నందుకు మంత్రి, అశాఖను అభినందించారు.

అంతకుముందు పోలీసు డైరక్టర్ జనరల్ శ్రీ పి. వి. జి. కృష్ణమాచార్యులు మంత్రికి స్వాగతంచెబుతూ. మొదట్లో రాష్ట్రపోలీసులకు రివాల్వర్, రైఫిల్ షూటింగ్‌లలో బహుమతులు లభించాయని, అయితే గత పదేళ్ళుగా కాంతిభద్రతల దృష్ట్యా తగినశిక్షణలేక బహుమతులు రాలేదని అన్నారు. అంతేగాక రైఫిల్ షూటింగ్‌కు తగినస్థలంలేదని ఆయన తెలిపారు.

యూసఫ్‌గూడాలో పిస్టల్ షూటింగ్‌కు స్థలం వున్నప్పటికీ, దాన్ని రైఫిల్, స్టెన్ గన్ షూటింగ్‌లకు ఉపయోగించుకోలేక పోతున్నామని, దానికి 10-15 అడుగుల ఎత్తు గోడ కడితే అక్కడ శిక్షణ జరుపుకోవచ్చునని ఆయన చెప్పారు.

పోలీసు శాఖకు చెందిన అనేకమంది ఉన్నతాధికారులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

మరో 25 నౌకలు సేకరణ

బొంబాయి, అక్టోబరు 15 : భారత నౌకాయాన సంస్థ తన నౌకా బలాన్ని అధునికం చేసుకోడానికి 25 నౌకలను సంపాదించింది.

మరో 12 నౌకలను వచ్చే ఏడాదిలోగా సమకూర్చుకుంటుంది.

భారత నౌకాయాన సంస్థకు గత ఏడాది 52 కోట్లరూపాయలు నష్టంవచ్చింది. నష్టాలను పూడ్చుకొని ఈ ఏడాది 2.27 కోట్ల రూపాయలు లాభం ఆర్జించిందని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

84-85 లో సంస్థ మొత్తం 118 కోట్ల రూపాయల లాభం ఆర్జించింది. ఇందులో వడ్డీక్రింద 61 కోట్ల రూపాయలు వస్తులక్రింద కోటి రూపాయలు పోగా మిగిలిన లాభం 60 కోట్ల రూపాయలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం వల్ల, ఖర్చులను తగ్గించడంవల్ల లాభాలను ఆర్జించడం సాధ్యమైంది.

విశాఖలో ఉద్యుతంగా కండ్లకలక

విశాఖపట్నం, అక్టోబరు 15 : విశాఖపట్నంలో కండ్లకలక అంటువ్యాధి ఉధృతంగావుంది,

కె. జి. ఆసుపత్రిలో రోజూ చాలా మంది రోగులు చికిత్సచేయించుకుంటున్నారని ఇ. ఎన్. టి. శాఖకు చెందిన ప్రొఫెసర్ సత్యమూర్తి తెలిపారు,

కొద్దిరోజులనుండి తమవద్దకు చాలా మందితోండకలక వ్యాధితో వస్తున్నారని ప్రైవేటు ఆసుపత్రుల డాక్టరు చెప్పారు.

తోడేలు కాల్చివేత

అనంతపూర్, అక్టోబరు 15 : కలిగెరి గ్రామంలో గత రాత్రి ఒక ఇంటిలోకి తోడేలు ప్రవేశిస్తుండగా ప్రత్యేక పోలీసు దళం కాల్చి చంపివేసింది.

ఈ తోడేలు ఇంతకుముందు ఈ ఇంట్లో ప్రవేశించి, ఒక బాలికను ఎత్తుకొనిపోయి చంపివేసిందని పోలీసులు చెప్పారు.

పోలీసులు గతవారం నుండి "హైనా"ల ఏరివేత కార్యక్రమంలో వున్నారు.

విశాఖ రేవులో ఖనిజం ఎగుమతి సమస్య

(ఆంధ్రపత్రిక విశేషం)

న్యూఢిల్లీ, అక్టోబరు 15 : విశాఖ ఓడరేవుకు ఒకదాని తరువాత ఒకటి ఇబ్బందులు ఎదురవుతూనే వున్నాయి. ముఖ్యంగా ఇనుపఖనిజం ఎగుమతి విషయంలో ఎదురయ్యే సమస్యలవల్ల విదేశీమారకద్రవ్యం మనం దాదాపుగా కోల్పోతున్నాం.

ఇనుపఖనిజం ఎగుమతులు పడిపోవడం వల్ల 10 కోట్ల డాలర్ల విదేశీ మారకద్రవ్యం నష్టపోవచ్చునేటు అందరూ. ఈఏడాది మొదటి ఆరుమాసాలలో పెలుగు లక్షలటన్నుల ఇనుపఖనిజం ఎగుమతులు తగ్గినట్లు తెలుస్తోంది.

ఈ సమస్య ఇలా వుండగా అపుటర్ హార్బర్‌లో ఇనుప ఖనిజం కోసం కాలాతీతమైనప్పటికీ వేచి వున్న నౌకలకు డార్జీలు చెల్లించవలసి వుంది. ఒక సమస్య మరో సమస్యకు దారి తీస్తున్నది. సమస్య తక్షణం పరిష్కారమయ్యే మార్గాలు లేవు.

1984-85 ప్రథమార్ధంలో 29.2 లక్షల టన్నుల ఇనుప ఖనిజం జపాన్‌కు ఎగుమతి కాగా ఈ ఏడాది ఆదే కాలంలో 25.3 లక్షల టన్నులు మాత్రమే ఎగుమతి అయిందని అధికారి ఒకరు చెప్పారు.

ఇనుప ఖనిజాన్ని గనులవద్ద నుండి తీసుకువచ్చే కన్వేయర్ బెల్టు దెబ్బతిన్న కారణంగా, అసలు సమస్య ప్రారంభమైనట్లు కనిపిస్తోంది, కొత్తకన్వేయర్ బెల్టును అమర్చడం ద్వారా ఈ ఏడాది మిగిలిన మాసాలలో ఇనుప ఖనిజం ఎగుమతులు పెరుగుపడగలవని పోర్టు అధికార వర్గాలు చెప్పారు.

విశాఖలో ఉద్యుతంగా కండ్లకలక

విశాఖపట్నం, అక్టోబరు 15 : విశాఖపట్నంలో కండ్లకలక అంటువ్యాధి ఉధృతంగావుంది,

కె. జి. ఆసుపత్రిలో రోజూ చాలా మంది రోగులు చికిత్సచేయించుకుంటున్నారని ఇ. ఎన్. టి. శాఖకు చెందిన ప్రొఫెసర్ సత్యమూర్తి తెలిపారు,

కొద్దిరోజులనుండి తమవద్దకు చాలా మందితోండకలక వ్యాధితో వస్తున్నారని ప్రైవేటు ఆసుపత్రుల డాక్టరు చెప్పారు.

రాజీవ్ హాజరయ్యే తొలి కామన్వెల్త్ మహాసభ

నాసౌ, (ది బహామాస్) అక్టోబరు 15 : స్వదేశంలో పడుగా అనేక మన విజయాలు, విజయవంతంగా. రెండు అతి-ఉగ్రరాజ్యాలలో పర్యటన అనంతరం. భారత ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ. ఇక్కడ రేపు బుధవారంనాడు ప్రారంభం కానున్న కామన్వెల్త్ దేశాల అధినేతల సమావేశంలో పాల్గొనటంద్వారా, అంతర్జాతీయరంగంపై ప్రప్రథమంగా తమ వ్యక్తిత్వాన్ని ఆవిష్కృతం చేయబోతున్నారు.

శ్రీ గాంధీ జనవరిలో. అయుధాలపోటి నివారణగా పెరుగుతున్న అంతర్జాతీయ సమాజదృష్టికి తీసుకొని రావటానికి అరుదేశాల అధినాయక సమావేశానికి ఆతిథ్యం, ఆధ్వర్యం నిర్వహించి ప్రశంసలు మూటగొన్నారు. అయితే. ప్రధాన మంత్రి దాదాపు వారంరోజులపాటు దుమారు 40 మంది ప్రసంగ వాయువులతో గడపటం అనేది ఇక్కడ జరిగే కామన్వెల్త్ దేశాల అధినాయక సమావేశమే ప్రప్రథమ సందర్భం అవుతుంది ఇక్కడ ఆయన కలుసుకొనే వారిలో ఇండియా అధ్యక్షుడు కొండా, సింగపూరు ప్రధాని లీన్‌హాన్‌యూ వంటి, కామన్వెల్త్‌లో తలపండిన వృద్ధ రాజనీతివేత్తలు కూడా కొందరు వుంటారు.

శ్రీ రాజీవ్‌కు. యీ అధినాయక సమావేశం ప్రత్యేకతతో కూడుకొన్నది అయితుంది ఆయన స్వర్గీయ జవాహర్‌లాల్ నెహ్రూ. స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ అడుగుజాడలలో కామన్వెల్త్‌లో పాల్గొంటున్నారు కామనెల్త్‌లో వుండిపోవాలనే నిర్ణయం చేసినవాడు జవహర్‌లాల్.

1983లో కడపటి కామన్వెల్త్ అధినేతల సమావేశాన్ని న్యూఢిల్లీలో ఆతిథ్యమిచ్చి నిర్వహించినవారు శ్రీమతి ఇందిరాగాంధీ

లండన్ నుండి నేడుగా బుధవారం ఉదయానికి ఇక్కడికి చేరుకొనవున్న ప్రధాన మంత్రి కామన్వెల్త్ దేశాల అధినేతల సమావేశ ప్రారంభానికి సరిగా ముందు ప్రతిజ్ఞాధినేతలకు, వారి విదేశాంగ మంత్రులకు, మధ్యాహ్న భోజన సత్కారానికి ఆతిథ్యం నిర్వహిస్తున్నారు.

ఈ సంఘటనలో ఎత్తైత వుంది. కామన్వెల్త్ దేశాల బృందానికి చిహ్న మాత్రంగానయినా అధినాయకస్థానంలో వున్నవారు బ్రిటిషువారే. ప్రస్తుత. ఈ అధినేతల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్నది బహామాస్ ప్రధాని శ్రీ లిండన్‌పిండ్లింగ్ కాగా. అధినేతలేక శిఖరాగ్ర సమావేశంకి హాజరవుతున్న నాయకులకు ప్రత్యేకంగా సత్కారం ఏర్పాటుచేసున్న ప్రతిజ్ఞా అధినేత శ్రీ రాజీవ్‌గాంధీ ఒక్కరే

శిఖరాగ్ర సమావేశ ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీ రాజీవ్ ఒక ప్రసంగం చేయనున్నారు. కామన్వెల్త్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్‌ఫాల్. బహామాస్ ప్రధాని కాక. ఇంకా ప్రారంభోత్సవంలో ప్రసంగాలు చేసే అయిదుగురు అధినేతలలో శ్రీ రాజీవ్ ఒకరు మిగిలినవారు ఆస్ట్రేలియా. కెనడా. మలేషియా జింబాబ్వే ప్రధానమంత్రులు.

మంగళాపురం గ్రామపంచాయితీ

టెండరు ప్రకటన

ఆర్.సి.వి. నెం. 201/85 తేది 11.10.85

తక్కువధరకు, మెరుగైనదానికి, మంగళాపురంగ్రామపంచాయితీకి కావలసిన లిస్టు దాఖలాలకొరకు దీనిమీద పాడబడిన పాడుపనులు పిలిచ్చి కంపెనీవి తేదీ. ఇ. పి. కంపెనీ మాత్రమే పన్నులు చేయుటకు ది 28-10-85 సోమవారం వరకు గం. 1.00 ఒకగంట లోగా సీల్డు టెండరు కోరబడుచున్నవి.

ఇతర కలెక్షనీల బాటి టెండరు త్రోసివేయబడును. ఇతర వివరములు ఆఫీసువని చేయు సమయములో తెలుసుకొనవచ్చును

(సం.) టి.రామచంద్రరావు,

కార్యనిర్వహణాధికారి.

శుభాతంగ వేలం

1. శ్రీ కనకదుర్గా వ్యాంకట్టు, ప్రొ॥ అక్కిరాజు సైన్, హన్ ప్రోకట్టు, శ్రీమతి నాగమ, కాకినాడవారి వద్ద పున్న నేల క్యాషలాగులో పుడబారించిన (వి.18-10-81నుండి18-7-84వరకుగల) కాట్టు వస్తువులు ది. 27-10-85 వరకు సేకరిస్తుంది మధ్యాహ్నం 1గంట 30నిలగాయుట పడుట పై ఆధ్రమలో వేలం చేయబడును.

2. హేంకాకాజైన్, హన్ ప్రోకట్టు, శ్రీ వి. ఎల్. స్వామి రోడ్డు, రాజమండ్రివారి వద్ద పున్న నేల క్యాషలాగులో పుడబారించిన ది. 4-11-81 నుండి ది. 28-10-84 వరకుగల కట్టుబడ్డ వస్తువులు, మరియు (బి) నేల పూవరుతుండ్ హౌస్ లాన్, హన్ ప్రోకట్టు, శ్రీ. వి. ఎల్. స్వామి రోడ్డు, రాజమండ్రివారి వద్ద పున్న నేల క్యాషలాగులో పుడబారించిన ది. 12-12-82 వరకుగల కట్టుబడ్డ వస్తువులు ది. 28-10-85 సంవత్సరం 1గంట 30నిలగాయుట పడుట పై ఆధ్రమలో వేలం చేయబడును.

3. హేంకాకాజైన్, హన్ ప్రోకట్టు, శ్రీ వి. ఎల్. స్వామి రోడ్డు, రాజమండ్రివారి వద్ద పున్న నేల క్యాషలాగులో పుడబారించిన ది. 4.11.81 నుండి ది. 28.10.84 వరకుగల కట్టుబడ్డ వస్తువులు, మరియు (బి) నేల పూవరుతుండ్ హౌస్ లాన్, హన్ ప్రోకట్టు, శ్రీ వి. ఎల్. స్వామి రోడ్డు, రాజమండ్రివారి వద్ద పున్న నేల క్యాషలాగులో పుడబారించిన ది. 8-5-83 నుండి 11-7-86 వరకుగల కాట్టు వస్తువులు ది. 29-10-85 సంవత్సరం తేదిన మధ్యాహ్నం 2.00 గంటలు లగాయుట పడుట పై ఆధ్రమలో వేలం చేయబడును.

4. నేల ఆశోకకుమార్ జయంతివారి, హన్ ప్రోకట్టు, మిమ్మిడివరం గేటు ఎదుటగా, అమలాపురంవారి వద్ద పున్న నేల క్యాషలాగులో పుడబారించిన ది. 14-12-83 నుండి 1-10-84 వరకుగల కాట్టు వస్తువులు ది. 1-11-85 సంవత్సరం తేదిన మధ్యాహ్నం 11.00 గంటలు లగాయుట పడుట పై ఆధ్రమలో వేలం చేయబడును.

5. కాకాయల సుబ్బారావు వన్న, హన్ ప్రోకట్టు, మెయిన్ రోడ్డు, గణపతకరం వారి వద్ద పున్న నేల క్యాషలాగులో పుడబారించిన ది. 4-5-81నుండి ది. 1-2-84 వరకుగల కాట్టు వస్తువులు ది. 5-11-85 సంవత్సరం తేదిన మధ్యాహ్నం 10.00 గంటలు లగాయుట పడుట పై ఆధ్రమలో వేలం చేయబడును.

ఫూర్ మల్ తారాచంద్

ప్రతినిధుల నిర్వహించిన వేలందారు

మెయిన్ బజారు, ఏలూరు-534 002

పాలడుగుపై దౌర్జన్యం: 11 మంది అరెస్ట్

నూజివీడు, అక్టోబరు 15 : ఈ నెల 6వ ఆగిరిపల్లిలో మాజీ మంత్రి పాలడుగు పై జరిగిన హత్యా ప్రయత్నంలో చేతులు పడిన నేరారోపణపై యిప్పటివరకు 11 మందిని అరెస్టుచేసి వెలుగులోకి విడుదల చేసినట్లు, యింకా ముగ్గురు దొరకవలసి వున్నారని నూజివీడు యస్. ఐ. శ్రీ యం. దాస్ తెలియ చేస్తున్నారు. (క)

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్

సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

Tender Notice No. CED/CNE/84/85-85 Dt. 24.9.85 :

క్రిందగుల తెలియజేసిన పనికి, పి.డబ్ల్యు.డి ఎం.ఇ ఎస్., రైల్వేస్ రాష్ట్రపి డబ్ల్యు.డి లలో తగిన తరగతులలో గుర్తింపుపొందిన కంట్రాక్టర్ల నుండి సీలుచేసిన టెండర్లను కోరడమైనది. లిక్విడ్ స్టోరేజ్ కాంక్రీట్ పి ఎస్ ఎల్ పి - షార్ - శ్రీహరికోటలో (1) ఎం ఎం హెచ్ స్టోరేజ్ పనికి (2) ఎం ఓ ఎస్ - 1. స్టోరేజ్ పనికి. నిర్మాణము, సుమారు విలువ రు. 3.76 లక్షలు. పని పూర్తిచేయవలసిన కాలము : 8 మాసములు.

పరకటన, టెండరు డాకుమెంట్లకు రు.61మరియు 4.00% పరకటన సేల్సుటాక్సు చెల్లించి తగినతరగతులలో తమ రిజిస్ట్రేషను కాలుకు రుజువులను దాఖలు చేసుకొని తేది 17-10-85 నుండి 29.10.85 వరకు అన్ని పనిదినములలోనూ ఉ. 10 గం. నుండి సా. 4 గంటల లోపు కన్స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట-524124 వారినుండి పొందవలెను. పోస్టు ద్వారా పొందు డాకుమెంట్లు సంపమని కోరే అభ్యర్థనలతో డాకుమెంట్ల ఖరీదును మనిఆర్డరుద్వారా లేదా డిమాండు డ్రాఫ్టుద్వారా చెల్లించవలెను. పోస్టుద్వారా చేరక పోయినా / ఆలస్యంగా చేరినా ఈ డిపార్టుమెంటు బాధ్యతవహించదు. టెండర్లను కన్స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట 524124 వారి నుంచి పొందవలెను. పోస్టుద్వారా పొందు డాకుమెంట్లు సంపమని కోరే అభ్యర్థనలతో డాకుమెంట్ల ఖరీదును మనిఆర్డరుద్వారా లేదా డిమాండు డ్రాఫ్టుద్వారా చెల్లించవలెను. పోస్టుద్వారా చేరకపోయినా / ఆలస్యంగా చేరినా ఈ డిపార్టుమెంటు బాధ్యత వహించదు టెండర్లను కన్స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్, శ్రీహరికోట వారిచే 31-10-85 సా. 3గంటలవరకు స్వీకరించబడి అదే రోజు సా. 3.00 గంటలకు హాజరైన టెండర్లు లేదా వారి గుర్తింపబడిన ప్రతినిధుల సమక్షంలో తెరవబడును. టెండరు డాకుమెంట్లలో తెలియజేసినవిధంగా ధరావతు మొత్తమును 9400 లను చెల్లించి, టెండర్లతోపాటు జతపర్చవలెను, లేని యెడల టెండర్లు నిరాకరింపబడును.

davp- 643 (255) 85

పాఠశాలలపై అవినీతి ఆరోపణలు

కావలి, అక్టోబరు 15 : ఈ ప్రాంతంలోని ఒక గ్రామంలోని రెండు పంచాయితీ పాఠశాలలు. మరో గ్రామంలోని మరో పాఠశాలలోను తరగతులు జరుగనపుడు, సెలవులో అవినీతి కార్యక్రమాలు జరుగుతున్నట్లు ప్రతిపక్షాలకి, పోలీస్ శాఖతో అధికారులకు అభియోగాలు అందినట్లు తెలుస్తోంది. పోలీస్ కూడా ఈ విషయమై దర్యాప్తు జరుపుతున్నదట.

ఇవి యిలావుండగా, కావలిలోని ప్రముఖ పాఠశాలలు ఇటీవలికాలంలో తీవ్ర విమర్శలకు గురిఅయాయి. అర్హులలాంటి విద్యార్థులకు అవసరమైన పదుపాయాలు లేని పాఠశాలలకు అధికారులు గుర్తింపు యివ్వడం అంత సమంజసంగా లేదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. (వి)

కావలి, ఉదయగిరిలలో కుటుంబనియంత్రణ శిబిరాలు

ఎల్లాయపాలెంలో అక్టోబరు 28 వ కుటుంబ నియంత్రణ శిబిరం ఏర్పాటు చేయబడనుంది. కావలి, ఉదయగిరిలలో కూడ మేజర్ క్యాంపులు నిర్వహింపబడు కాలు.

జిల్లా ఉపవైద్య ఆరోగ్య కాధికారి డాక్టర్ హుస్సేన్ నేతృత్వంలో కావలి డివిజన్‌లో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అందరి అభినందనలు పొందుతున్నాయి. (వి)

గూడూరు అర్బన్‌బ్యాంకు ఇం. కొం. హస్తగతం

గూడూరు, అక్టోబరు 15 : గత కొన్ని రోజులుగా అనక్తికరంగా ప్రదారాలు సాగి హోరాహోరీగా జరిగిన గూడూరు కో-ఆపరేటివ్ అర్బన్‌బ్యాంక్ ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ)వర్గం గెలుపొందింది. మొదటి 2వేల మంది ఓటర్లున్న ఈ బ్యాంకు ఎన్నికల్లో ఓట్లు లెక్కింపు 9వ తేదీ అర్ధరాత్రి దాకా జరిగింది.

గూడూరు మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ కోదూరు శ్రీనివాసులరెడ్డి వర్గానికి చెందిన వారంతా డైరెక్టర్లుగా ఎన్నికయినట్లు తెలిసింది. మునిసిపల్ ఎన్నికల్లో ఓటమి పొందిన వీరికి ఈ విజయం కాత్కాలికంగా ఊరట కలిగించవచ్చు. (వి)

ఉగ్రవాదులకు తావయివ్వరాదు
భారత్, బ్రిటన్‌ల కృతనిశ్చయం

లండన్ అక్టోబరు 15 : ఉగ్రవాదాన్ని భారత్, బ్రిటన్‌లు విన్న ఖండించాయి. ఇతర దేశాలకు వ్యతిరేకంగా ఉగ్రవాదుల కార్యకలాపాలకు తమ దేశాలకు స్థావరాలుగా అనుమతించరాదని ఉభయదేశాలు అంగీకరించాయి.

ఉగ్రవాదం విస్తృతంవల్ల ప్రపంచ సామ్య దేశాలకు ఏర్పడిన ప్రమాదం పట్ల భారత ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ బ్రిటిష్ ప్రధాని శ్రీమతి మార్గరెట్ థాచర్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ఉగ్రవాదుల దుర్బలతల రెండుదేశాలు తీవ్రంగా నష్టపడ్డాయని వారన్నారు

శ్రీ రాజీవ్‌గాంధీ, శ్రీమతి సోనియా గాంధీ గౌరవార్థం శ్రీమతి మార్గరెట్ థాచర్, శ్రీ డెనిస్ థాచర్ విన్న రాత్రి విందు యిచ్చారు విందుకు హాజరైన ప్రముఖులలో ప్రిన్సెస్ అన్నె కూడా వున్నారు.

ప్రజాస్వామ్యానికి పలువురి అభిప్రాయం పునాది అనీ, ఉగ్రవాదం ఈ ప్రజాస్వామ్య సూత్రాన్ని నిర్మూలిస్తుందనీ శ్రీ రాజీవ్ పేర్కొన్నారు.

భారతదేశ ప్రజలు తమ అభిప్రాయాలను ప్రకటించకుండా చేయడానికి ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను పన్ను చేయడం జరిగిందని ఆయన అన్నారు

కేవల రాజకీయ దృష్టితో వ్యవహరించడంతో ఉగ్రవాదులు ఎట్టు నడవలేకపోయింది. అయితే దేశాల మధ్యలు వుండటం వల్ల నే భారత్‌లో ఉగ్రవాదులు కొందరు ఇంకా భయంలో ప్రతుకుతున్నారని ఆయన పేర్కొన్నారు.

ఇతర దేశాల ప్రతుత్వాలను అస్థిర పరచడానికి భారతదేశ భూభాగాన్ని దుర్వినియోగం కావివ్వం. బ్రిటన్ కూడా ఉగ్రవాదం వల్ల భారత్ పలె తీవ్రంగా నష్టపోయింది. అందువల్ల భారత్ అభిప్రాయంతో బ్రిటన్ ఏకీభవిస్తుందని మాకు తెలుసు అని శ్రీ రాజీవ్ అన్నారు.

ఉభయ దేశాల మధ్య మైత్రిని పటిష్టం చేయడానికి, సహకార విస్తరణకు మాము ఇక్కడికి వచ్చామన్నారు.

"భారత్ ఆర్థికాభివృద్ధికి బ్రిటన్ ఎంతో సహాయపడింది. భారత్ ఇప్పుడు సాంఘిక, ఆర్థిక లక్ష్యాల సాధనకు తీవ్రకృషిజరుపుతోంది. భారత్ వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో నవీన సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా దారిద్ర్య నిర్మూలన చేయవలసి వుంది" అని ఆయన చెప్పారు.

భారత్, బ్రిటన్‌లు విన్న విదేశాంగ దృక్పథాలు కలిగివున్నప్పటికీ అనేక విషయాలలో పరస్పరం సహకరించుకోవచ్చునని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం పొందిన దేశాలకు కామన్‌వెల్త్ దేశాలు చేసిన సహాయాన్ని శ్రీ రాజీవ్ పేర్కొన్నారు.

ఈ సందర్భంలో దక్షిణాఫ్రికా ప్రజలకు స్వాతంత్ర్యాన్ని, మానవ హక్కులను నిరాకరించడాన్ని ప్రధాని ఖండిస్తూన్న, దక్షిణాఫ్రికా ప్రజల పట్లింన శత్రుభావం కారణం" అని సంస్థానం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ తెలిదేవర వెంకటనేణుగోపాల రామచంద్రరావు పాఠశాల సిబ్బంది యోగ్యులు చేసిన మనస్సాన్నవసరలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల మహోపాధ్యాయులు శ్రీ బొప్పిలి రాజారావు వెంకటకృష్ణ రంగారావు బహుద్దుడు పాఠశాల తరుపున బహుమతి గ్రహీతలను రజతపతక, నూతన కాలువలలో సత్కరించి ప్రసంగించారు.

ఈ సన్మాన సభకు పాఠశాల కరస్పాండెంట్ శ్రీ రావు, వెంకట జగన్నాథ ప్రాథమి అధ్యక్షత వహించారు. ఉలువుడు ఉపాధ్యాయులు సన్మానపత్రాలు చదివి వినిపించారు.

శ్రీ రామచంద్రరావుకి బొబ్బిలిలో సన్మానం

బొబ్బిలి, అక్టోబరు 15 : "ఉపాధ్యాయ వృత్తి గుడుతుమన భాగ్యత, భావిభారత పౌరులను తీర్చిదిద్దేవారు ఉపాధ్యాయులే. మా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులైన శ్రీ టి. వి. వి. జి. రామచంద్రరావుకి "జాతీయస్థాయిలో" ఉత్తమ ఉపాధ్యాయులుగా బహుమతి నందిడం మా పాఠశాలకే గర్వకారణం" అని సంస్థానం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ తెలిదేవర వెంకటనేణుగోపాల రామచంద్రరావు పాఠశాల సిబ్బంది యోగ్యులు చేసిన మనస్సాన్నవసరలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల మహోపాధ్యాయులు శ్రీ బొప్పిలి రాజారావు వెంకటకృష్ణ రంగారావు బహుద్దుడు పాఠశాల తరుపున బహుమతి గ్రహీతలను రజతపతక, నూతన కాలువలలో సత్కరించి ప్రసంగించారు.

ఈ సన్మాన సభకు పాఠశాల కరస్పాండెంట్ శ్రీ రావు, వెంకట జగన్నాథ ప్రాథమి అధ్యక్షత వహించారు. ఉలువుడు ఉపాధ్యాయులు సన్మానపత్రాలు చదివి వినిపించారు.

తొలుత పాఠశాల సిబ్బంది సెక్రటరీ శ్రీ పాలా అచ్యుతరామారావు ప్రాంగణం ఎలాగా ఉపప్రధానోపాధ్యాయులు శ్రీ కొల్లి శివుడుబాయుడుగారు పాఠశాల నివేదిక సమర్పించారు పిమ్మట శ్రీయుతులు చెలికాని చెల్లారావు ఎం.ఎల్.ఎ, శ్రీ ఎస్.వి చినఅప్పలనాయుడు ఉపవిద్యా శాఖాధికారి ఎం. వి. సత్యనారాయణ: గోనా అప్పారావు: మూళ్ళపూడి సన్యాసిరావు శ్రీ వి. వి. కె. శర్మగారు పాలా కొండలరావు: ఎన్. వి. జి. కృష్ణస్వామి: పలువురు పాతవిద్యార్థులు ప్రసంగించారు కులోదయ యువజనసంఘం తరపున శ్రీ వి హెచ్. నాగరాజు: రాజకీయాల తరపున ప్రిన్సిపాల్ శ్రీ చెలికాని చెలారావు పి వి టి. సి. పాఠశాల తరపున శ్రీ సత్యనారాయణ ఉలువుడు బహుమతి గ్రహీతలను వివిధ రీతుల ఉపన్యసించారు. బహుమతి గ్రహీత తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

పిమ్మట పలు సాంస్కృతిక కార్యక్రమాలు అనుసరించి శ్రీ వ్యాసావధాని వెంకటరామసత్యనారాయణమూర్తి వందన సమర్పణ చేశారు. (క)

ఉట్నూరులో గ్రంధి వ్యాధి

వరంగల్లు, అక్టోబరు 15 : ఆంధ్రప్రదేశ్ ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాలు ఇప్పుడు "గాయిటర్" వ్యాధి అంటే. (మెడపై కణితి) ఏర్పడే గ్రంధి వ్యాధికి ఆలవాలం అయే ఒక కొత్త ప్రాంతం అయిందని, కాకతీయ వైద్య కళాశాల (కె ఎమ్ సి) డాక్టరుల బృందం కనుగొన్నారు.

కరీంనగర్‌లో అయోడిన్ లోపం కలవ ఈ వ్యాధి కలుగుతుంది. దీనివలన, శారీరక మైన పెరుగుదలకు మేదస్సు పెరుగుదలకు అవరోధం ఏర్పడడమే గాక, చెవుడు మొదలయిన అవ లక్షణాలు కూడా ఏర్పడ కాయి.

మామూలుగా ఈ వ్యాధి హిమాలయ పాదములలోనూ మధ్య ప్రాంతంలోవున్న కొండప్రాంతాలలో నూనాస్థాన్, గుజరాత్ మహారాష్ట్రాలలోనూ, వ్యాపించి వుంటుంది. ఆదిలాబాద్ జిల్లా గిరిజన ప్రాంతాలలోను ఈ వ్యాధికి ఇప్పుడు కొత్తగా అలవాలం అయినవనీ, డాక్టర్ల బృందానికి నాయకత్వం వహించిన, ప్రొఫెసర్ ఎమ్. నాగరాజారావు పేర్కొన్నారు.

వీరు ఆదిలాబాద్ జిలాలో గోండులు ఎక్కువగా నివసించే ఉట్నూరు బ్లాక్‌లో సర్వే జరిపారు. ఆ ప్రాంతంలోని యువజనులు, బడిపిల్లలు, వయోజనులలో 60 శాతంమంది పైగా యీ వ్యాధికి వివిధ దశలలో, గురి అయినారని వెల్లడి అయింది.

"అయోడైడ్" చేయబడిన లవణం రూపంలో అయోడిన్ ఉన్నాడు ప్రజలకు లభ్యంచేయటం తక్షణ కర్తవ్యం అని, సర్వేక్షణ జరిపినవారు పేర్కొన్నారు.

ఈ బృందంలో శ్రీ జి. సురేష్‌కుమార్ డాక్టర్‌లు అనంతరెడ్డి, శ్రీ సుందరేశ పేరి వున్నారు.

విజయనగర జిల్లాలో అనావృష్టి మండలాలు

విజయనగరం, అక్టోబరు 15 : గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస కొమరాడ, పాలూరు, పాచిపెంట, రామభద్రపురం శృంగవరపుకోటమండలాలను అనావృష్టి బాధిత ప్రాంతంగా ప్రకటించి నట్లు, రాష్ట్ర రాజ్యసమ్మంత్రి శాఖ మంత్రి శ్రీ అశోక్‌గజపతిరాజు పత్రికల వారికి ఇక్కడ మొన్న తెలియచేశారు ఆ మండలాలను అన్నీ, శ్రీ అశోక్‌గజపతి రాజు సందర్శించి రైతులను, ప్రజాప్రతినిధులనూ కలుసుకొని వివిధ సందర్భాలకు జరిగిన పట్టాన్ని గురించి అడిగి తెలుసుకొన్నారు వివిధ సందర్భాలలో ప్రధానంగా పాచిపెంట సమితిలో, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో జరుగుతున్న జాప్యం గురించి మంత్రి తమ ఆసంతృప్తిని వ్యక్తపరిచారు, నిధులను సరిగా వినియోగించుటానికి అన్ని వర్గాల కృషిని క్రమబద్ధంగా మళ్ళించవలసిన ఆవశ్యకత వుంది అంటూ, జిల్లాలో ఆవాస విద్యాలయాలు లేదా రెసిడెన్షియల్ పాఠశాలలు పని చేస్తున్న తీరు గురించి, మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం జనుము ఎక్కువగా సాగు చేయబడిందనీ, కడచిన సంవత్సరం జనవరి నాటికి పాచా ప్రోత్సాహకంగా వుందనీ మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత ధర లాభదాయకంగా లేదు, నిల్వచేసిన పసుపు కొద్దుకొనటంలో జనవరి వ్యవహారాల సంస్థ (కార్పొరేషన్)కు సహాయం చేయటం జరుగలేదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు విస్తారంగా జనవరి కొనుగోలు చేయగల్గటానికి ఏర్పాటు చేయబడుతుంది. (క)

కవిటి విద్యార్థుల శ్రమదానంతో రోడ్డు

సోంపేట, అక్టోబరు 15 : ఇక్కడికి సమీపంలోని కవిటి గ్రామానికి చెందిన 250 మంది కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు శ్రమదానంతో కాలేజీనుండి కవిటివరకూ ఒక కిలోమీటరు రోడ్డు నిర్మించారని కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి గురుమూర్తి తెలియజేశారు. ఇదేకాక స్థానిక కంచదేవిపేటలో సరో అరకిలోమీటరు దూరం మరో రోడ్డు కూడా శ్రమదానంతో నిర్మించారని పేర్కొన్నారు. (క)

గిద్దలూరు సహకార కేంద్ర దుకాణంలో అక్రమ పామాయిల్

గిద్దలూరు అక్టోబరు 15 : ప్రకాశం జిల్లా కొనుగోట్ కలెక్టరు ఇటీవల ఇక్కడికి వచ్చినసందర్భంగా ఇక్కడి కోఆపరేటివ్ సెంట్రల్ స్టోరుపై దాడిచేసి పామాయిల్‌ను తనిఖీ చేయగా అందులో ఉంచి బలిసిన స్టాకునకు మించి వున్నదన్న అనుమానంతో స్టోర్‌ను సీలు చేయవలసిందిగా మార్కాపురం రెవిన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు.

జిలా సివిల్ సరఫరాల అధికారి శ్రీ వజ్రపాణి, వారి సిబ్బందితో వచ్చి సీలు చేయబడిన పామాయిలును తనిఖీ చేయగా ఉంచబడిన స్టాకునకుమించి పెయ్యి శీసాలపైగా వున్నట్లు తేలడంతో అధికంగా వున్న స్టాకును గిద్దలూరు రెవిన్యూ మండలాధికారి వారి స్వాధీనం చేశారు. ప్రస్తుతం యీ సంస్థ ప్రభుత్వ అధికార్ల స్వాధీనంలో నడిపబడుతున్నందున అందులో జరిగిన అవకతవకల గురించి పలువురు విచారిస్తున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. (క)

మంగళంపేటలో నేత్ర చికిత్సా శిబిరం

పీలేరు, అక్టోబరు 15 : లయన్స్‌క్లబ్ పుడిపాల మరియు మంగళంపేట గ్రామ ప్రజలచే మంగళంపేటలో నిర్వహించిన ఉచిత నేత్ర చికిత్స శిబిరంలో 1075 మందిని పరీక్షించి, 104మందికి ఆపరేషన్లు చేసి, ఉచిత భోజన సౌకర్యాలు, కంటి అద్దాలు పంచిపెట్టారు

ప్రాంతీయ పంకజ చంద్రగిరి విద్యాసంస్థ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. జయదేవనాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు

శిబిర ముగింపు సందర్భంగా చిత్తూరు జిల్లా వైద్యాధికారి శ్రీ టి. పి సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లయన్ బంగారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీపతి సురభనంగెట్టి కార్యకర్తలకు బహుమతులిచ్చారు. డా॥ దామోదరనాయుడు, శ్రీ అడ్డూరం పిళ్ళై, శ్రీ సులేమాన్, డా॥ బిరిజేశకుమార్ రెడ్డి, శ్రీ రాధాకృష్ణయ్యలు ప్రసంగించారు. లయన్ నటరాజ వందన సమర్పణచేశారు. (క)

విజయం సాధించేవరకు భూపోరాటం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 15 : ఎన్ని అడ్డంకులు వచ్చినా భయపడక విజయం సాధించే వరకు భూపోరాటం కొనసాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ దండ్ర రాజేశ్వరరావు వ్యవసాయ కార్మికులకు పిలుపు ఇచ్చారు.

నాలుగు రోజుల పాటు జరిగే భారతీయ కేడర్ మజ్దూర్ యూనియన్ 6వ మహాసభలను సోమవారం సాయంత్రం ఇక్కడ ప్రారంభిస్తూ, గత 17 సంవత్సరాలుగా ది. కె. ఎం. యు. తన పోరాటాలతో అనేక విజయాలను సాధించిందని భూసంస్కరణల అట్టడిలో పెద్ద ఎత్తున మార్పులు రావడానికి ఈ పోరాటాలు దోహద పడ్డాయని, ముఖ్యంగా వ్యవసాయ కార్మికులలో గణనీయమైన చైతన్యం వచ్చిందని ఆయన అన్నారు. దేశం మొత్తంమీద 10 కోట్ల ఎకరాల మిగులుభూమి, 10 కోట్ల ఎకరాల ప్రభుత్వ బంజరు 3 కోటి ఆబదీ బంజరు, పేదలకు పంచడానికి వీలున్నదని సంఘం వాదిస్తూ వచ్చింది, 2 కోట్ల ఎకరాల మిగులు భూమి వున్నదని, 60 లక్షల ఎకరాల భూమి స్వాధీనం చేసుకోగా, 21 లక్షల ఎకరాలు పంపిణీ చేసినట్లు ప్రభుత్వం ఇటీవల ప్రకటించిందని ఆయన అన్నారు. 16 లక్షల ఎకరాల భూమి కోర్టు తగాయిదాల్లో వున్నదని, 14 లక్షల కేసులు వుండగా, ఆంధ్రప్రదేశ్‌లో అఖిలరాష్ట్రాల కంటే హెచ్చుగా 5 లక్షల కేసులు వున్నాయని కేంద్రం అందించిన లెక్కలు వివరిస్తున్నాయని ఆయన చెప్పారు. పంపిణీ జరిగిన దానిలో అత్యధిక భాగం కమ్యూనిస్టు పార్టీ అధికారం సాగించిన కేరళలోనే పాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఎట్టిమ గోదావరి జిల్లా కలకర్రపూడి కాలూకాలోని 40 గ్రామాల్లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి భూస్వాములు పాగు చేసుకొంటున్నారని. రెండు గ్రామాల సమయిక్య లో కాయుక్త ఇటీవల కలెక్టర్లకు నోటీసులు కూడా జారీ చేసిందని ఆయన అన్నారు.

ఆటవీ బంజర్లలో వండ్లవృక్షాలు పెంచుకొనేందుకు అనుమతించాలని తమ ఇటీవల ప్రధానమంత్రికి లేఖ వ్రాసినవి ఆయన చెప్పారు.

దారిద్ర్య నిర్మూలనకు భూసంస్కరణలు మినహా మరొక ప్రత్యామ్నాయం లేదని ఆయన స్పష్టం చేశారు.

భూసంస్కరణల విషయంలో చట్టం వ్యవసాయ కార్మికులకు అనుకూలంగా వున్నదని అంటూ, పోరాటాలకు బంకవలదని ఆయన పిలుపు ఇచ్చారు.

బూర్జువా ప్రభుత్వం బిదిరింపులకో, భూస్వాముల గూండాగిరికో లొయివలచిన పనిలేదని శ్రీ రాజేశ్వరరావు స్పష్టం చేశారు అత్యంత కీలకమైన దశలో వ్యవసాయ కార్మికుల ఆరవ మహాసభ ఒక ప్రధానమైన మలుపును కలిగించాలని ఆయన ఆకాంక్షించారు. కలసి వచ్చేవారితో కలసి భూ పోరాటాలు కొనసాగించాలని- ప్రభుత్వాలను బ్రతిమిలాడుతూ కాలం వృధా చేయవద్దని ఆయన అన్నారు.

భూసంస్కరణల విషయంలో నేగాక దేశంలో సాగిన అనేక కీలకమైన ప్రజా ఉద్యమాలలో వ్యవసాయ కార్మికులు ప్రధాన పాత్ర వహించారని మనుగ్గందు కూడా ఆటువంటి వాటిల్లో ముందుండాలని శ్రీ రావు పేర్కొన్నారు.

అంతర్జాతీయ విధానంలో ప్రధాని శ్రీ రాజీవ్ సామ్రాజ్యవాదుల వత్తిడులకు లొంగకుండా గత విధానాన్నే కొనసాగించడం ప్రశంసనీయమని, అయితే ఆయన ఆర్థిక విధానాలమాత్రం పేదలకు తోడ్పడేలా లేవని శ్రీ దండ్ర పేర్కొంటూ బాటిపై పోరాటం సాగించాల్సిందేనని అన్నారు.

యూనియన్ అధ్యక్షుడు శ్రీ జి. యల్ నుంచారెడ్డి అధ్యక్షతన సమావేశమైన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటి అధ్యక్షులుగా శ్రీ పేదవల్లి సత్యనారాయణ. కార్యదర్శి శ్రీ పట్నాల సూర్యరామకృష్ణ, ఉపాధ్యక్ష, సహాయ కార్యదర్శులుగా శ్రీ ముదిపాక ప్రహ్లాదరావు. శ్రీ ఆరిపాక బ్రహ్మం. కోశాధికారిగా శ్రీ ముగుడ సత్యాన్ని దింబు ఎన్నికయ్యారు. (క)

డిసెంబరు 27న మహానాడు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 15 : తెలుగు దేశం పార్టీ మహానాడు సభలు డిసెంబరు 27 నుంచి 29వ తేదీ వరకు హైదరాబాదులో జరుగుతాయని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు నిన్న ప్రకటించారు.

తెలుగుదేశం పార్టీ మండల ఎన్నికల అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా గండిపేట పార్టీ కార్యాలయంలోజరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయం తెలిపారు.

మహానాడు జరిగే రోజున ఆంధ్రదేశం పొంగి పొరలుతుందని. హైదరాబాదు నత్యగా కళకళలాడుతుందని తమకు పరిపూర్ణ నమ్మకం వుందని ఆయన చెప్పారు.

తెలుగుదేశం పార్టీ సభ్యులకు చేపట్టిన శిక్షణా కార్యక్రమం అత్యంత ఆదర్శపూరితమైనదని, దేశంలో మరే పార్టీ యిటువంటి కార్యక్రమం తీసుకోలేదని ఆయన అన్నారు.

రాజ్యాంగబద్ధమైన ఎన్నికలలో కూడా లేనంత స్వచ్ఛమైనవద్ధతితో తెలుగుదేశం పార్టీఎన్నికలను నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఎక్కడకూడా సభ్యత్వాల్కాలు మీద మోజు, తెలుగుదేశం మీద అభిమానం పెల్లుబుకుతున్నదని, ప్రేరణగా తీసుకొని మరింత బాగా పని చేయాలని ఆయన అన్నారు.

ఏ పార్టీలోనైనా నాయకత్వం పాతుకొని పోకూడదని, నాయకత్వం మారని పార్టీలు ఏ విధంగా మూలకు పడిపోయాయో అందరికీ తెలిసిందేనని ఆయన చెప్పారు

స్వాతంత్ర్యం వచ్చి 35 సంవత్సరాలయిన తర్వాత కూడా దేశ భవిష్యత్తు రోజు రోజుకు దిగజారిపోతున్నదనీ, స్వార్థం యింకా దాపరికపోవడం, అధికారాన్ని తమ స్వంతానికి వాడుకోవడం ఇంకా మానుకోకపోవడం ఇందుకు కారణాలని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ఎంతో ఆవేశంతో ఉపన్యాసం ఇస్తున్నారు. ఆయన ఆవేశపూరిత ఉపన్యాసంలో ఉత్తేజితులైన కార్యకర్తలు ఎన్. టి. ఆర్. జిందాబాద్ అని ఎలుగె

కొత్తపేరు పుట్టినకు నివాళిగా హైదరాబాద్‌లో పరిశ్రమాలయం వద్ద 13వ శ్రీ టి. అమృతరావు అమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు.

అమలు ప్రాతిపదికపై పరిశోధన

హైదరాబాద్, అక్టోబరు 15: దేశంలో అమలు ప్రాతిపదికగల పరిశోధన జరగాల్సిన అవసరం కలదని పొంగాలులోని జాతీయ అటవీ పరిశోధన కేంద్రం (ఎన్.ఆర్.సి) డైరెక్టర్ డాక్టర్ పి కె అయ్యంగార్ చిన్న ఇక్కడ రాష్ట్ర అకాడమీ అవార్డు ప్రొఫెసర్ ఎస్. భగవంతం జ్ఞాపకార్థంగా నిర్వహించబడిన పరిశోధనల సదస్సులో ప్రసంగించారు.

మారిన శాస్త్రీయ పరిజ్ఞానంగా అమలు చేసే కేంద్రాలను చాలా విస్తృతంగా ఏర్పాటు చేయటం పాటించాలని ఆయన అన్నారు.

న్యూఢిల్లీలో దీనికి ఒక ఫ్యాకల్టీని విశ్వవిద్యాలయాల నిధులతో పరిశోధనా(యు.జి.సి) ఆధ్వర్యంతో ప్రారంభించింది. దీనిలో థియరీ ప్రయోగాలు, మారిన పాంచేతకంపై పరిశోధన జరుగుతాయి.

మారుతున్న పాంచేతిక పరిజ్ఞానం, భౌతికశాస్త్రంపై ఆధారపడిందనుటలో ఈ మౌలికశాస్త్ర సమగ్ర అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం.

భౌతికశాస్త్రంలో పరిశోధనకు భారత దేశంలో పౌరకర్యాలు పెరుగినప్పటికీ వాటిని పాశ్చాత్య దేశాలలో లభ్యమయ్యే పౌరకర్యాలతో పోల్చలేమని ఆయన అన్నారు.

డిల్లీ దూర్‌దర్శన్‌లో టెలీ - టెక్స్‌ట్ సర్వీస్

న్యూఢిల్లీ, అక్టోబరు 15 : పరిపాలన 19 అంశే ఆదివరకటి ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జన్మదినోత్సవం రోజుమరుటి ఢిల్లీ దూరదర్శన్ ప్రేక్షకులకు "టెలి-టెక్స్ట్ సర్వీసు" అంటే, టైల్స్ టైమ్‌టేబుల్, విమానాల రాక పోకల వేళలు, అత్యవసర వస్తువుల ధరలూ షేర్ మార్కెట్లు మొదలైన జాబితా గురించి ఉపయోగకర సమాచారాన్ని అందించటం ప్రారంభిస్తుందని ఇక్కడ అధికార వర్గాలవారు తెల్పుతున్నారు. కేవలం "టైప్ ఐటమ్" సిస్టమ్‌ద్వారా ఈ సమాచారంటి. వి. సెట్టు స్క్రీన్‌పై చూడవచ్చును.

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఇ. సి. ఐ. ఎల్.) వారు యీ పరికరాలను ఢిల్లీ దూరదర్శన్‌లో నెలకొల్పారు. త్వరలో రాజధానిలో యీ "టెలిటెక్స్ట్" ప్రసారాన్ని అందుకోగల ఏర్పాటుతో కూడిన ఒక 100 టి. వి. సెట్లను ఇ. సి. ఐ. ఎల్. త్వరలో రూపకల్పనచేసి అభివృద్ధిచేసి, నెలకొల్పనున్నది. టెలిటెక్స్ట్ సర్వీసును త్వరలో ఇతర దూరదర్శన్ కేంద్రాలకి కూడా విస్తరిస్తారు.

ఇది ఎట్లా చూపబడేదీ ఆ వర్గాలు వివరిస్తూ, ప్రేక్షకులు మామూలు టి. వి. ప్రసారాలు జరిగే స్థితిలోనుకు ఎట్టి విఘాతం కలగనీయకుండా, జాతీయ వార్తలు, క్రీడలు, ప్రయాణాలు, మొదలయిన వాటి జాతీ సమాచారాన్ని ఏది కావాలంటే దానిని ఎంచుకొని చూడవచ్చునని తెలియచేశారు. మామూలు ప్రసారాలు యే "ఛానెలు"పై చూడగల్గుతున్నారో అదే ఛానెలుపై చూడవీలు ఉన్నది.

అయితే వీటికి కలర్ సెట్లే పనికివస్తాయి గాని "బ్లాక్ అండ్ వైట్" సెట్లు పనికి రావని స్పష్టం చేయబడింది.

ఈ "ఎలక్ట్రానిక్ సమాచార" సిస్టమ్‌లో వుటలను ఒకే పదమటిటం చేయబడిన "పార్మాట్"ద్వారా ప్రసారం (టెలికాస్ట్) చేస్తారు. ఒక సమాచారంపేజీ

(మిగతా 8వ పేజీలో)

కందుకూరు రోడ్ల దుస్థితి

కందుకూరు, అక్టోబరు 15: ప్రకాశం జిల్లా కందుకూరు విద్యోజక వర్గం, కొండాపి విద్యోజక వర్గం ఇంతవరకూ అభివృద్ధికి నోచుకోలేదు.

ప్రతి ఏటా రోడ్లు మాత్రం వేస్తుంటారు. మరమ్మత్తులు చేస్తుంటారు. కాని ఆ రోడు మరలా అదే స్థితికి చేరుతుంటాయి. కందుకూరు రిటిఐన్ కేంద్రం. ఇక్కడి రోడ్లు సరిగ్గా లేకపోతే ఇక చుట్టుప్రక్కల పరిస్థితి ఏలా ఉండుందో అలోచించవచ్చు. ఈ రోడ్లపై వర్షం కురిసిన సమయంలో నడవాలంటే నరకం కన్పిస్తుంది.

ఒ.యు. రోడ్డు (పూళ్ళపాలెం నేమూపాడు) స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయం నుండి అంకమ్మ దేవాలయం వరకు పోస్టాఫీసు వెంబడి నుండి ప్రభుత్వ అతిథి గృహం వరకు చాలా అధ్వాన్న స్థితిలో ఉంటుంది. ఒ. యు. రోడ్డు హైస్కూలు వరకు కాదు రోడ్డు అంతా గతుకులతో నిండి వుంటుంది. హైస్కూలు నుండి అంకమ్మ దేవాలయము వరకు గల కాదు రోడ్డు పోయి మెటల్ రోడ్డు వేయడం జరిగి సంవత్సరాలు గడిచినా దానిపై కాలువేసిన పాపానపోలేదు. దీని కారణంగా ప్రతి వర్షాకాలం ఆ మెటల్ రోడ్డుపైన మట్టిలంతా కొట్టుకొనిపోయి గుంటలు ఏర్పడతాయి. పిడుగుపాటుగా నిలిచిపోవడంతో కనీసం నడవడానికి కూడా అవకాశం లేకుండా ఉంటుంది.

ఇక పోస్టాఫీసు నుండి, ప్రభుత్వ ఆస్పత్రి వరకు గల గురుదాస్ రోడ్డు అడుగడుగునా పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడి జలమయం అయిపోతాయి. కొంత వరకు ఎత్తులేసి గ్రావెల్ రోడ్డు వేశారు. కాని మరలా వర్షాలు ప్రారంభం అయ్యే సరికి అదేవిధంగా దీని నిలవడం జరుగుతుంది. రోడ్డు పూర్తిగా పనికిరాకుండా పోయేలా తగినదర్శాలు గైకొనాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ రోడ్డు ఇట్లుఉంటే కనీసం విద్యా సంస్థల సమీపంలోకాని, కార్యాలయాల సమీపంలో కాని స్పీడ్ బ్రేకర్లు లేవు. సెంటర్ లలోకూడా సూచికలు లేవు. ఈ గతుకుల రోడ్లలో వాహనాలు అతి వేగంగా వస్తుంటాయి ఎవరైనా అధికారులు వస్తున్నారంటే తప్ప మిగతా రోజులలో ప్రమాదాలు జరుగుతున్నాయి.

విద్యపాటి వర్షంపడినా వరే కందుకూరు నుండి కొన్ని ప్రదేశాలకు బస్సులు అసలుపోవు అడపాదడపా వచ్చే బస్సుల రాకపోకలుకూడా లేకపోయేసరికి రైతులకు ముఖ్యంగా పీసు కనుక నానా యాతన పడుతూ జరుపుతున్నారు.

ఇక్కడి నుండి అనేక ప్రాంతాలకు పోవాలంటే వాహనాలు ప్రయాణానికి రోడ్డుకనపడేలేక ఇబ్బందులకు గురిఅవుతున్నారు. అంతేకాకుండా కొన్నిచోట్ల (గోపాలపురం) సంవత్సరాల తరబడి రోడ్డుపక్కల పనులు పెండింగులో పడి ఉండడం వల్లకూడా ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. (క)

కాంగ్రెస్ పార్టీ అవశ్యకత

లండన్, అక్టోబరు 15 : మొన్న మరణించిన స్థానిక పరిస్థితులలో కూడిన భారతదేశం వంటి దేశానికి కాంగ్రెస్ వంటి పార్టీ అవసరమై వున్నదని భారత ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి చిన్న వాక్కు చెప్పారు.

సంకుచిత మూడ పిడ్డాంతాలతో కాకుండా పటిష్ట మార్గాలతో కాంగ్రెస్ పడుచపడుతున్నదని, భారత సంస్కృతిని తనలో జీర్ణంచేసుకునే శక్తి కాంగ్రెస్‌కు వున్నదని ఇక్కడి "ఇండియా టీగ్" సద్దేశంని ప్రసంగిస్తూ ప్రధాని పేర్కొన్నారు.

భారతదేశంలో ఆర్థిక ప్రగతిని, సాంఘిక మార్పును తెచ్చేందుకు భారత్‌కు సామర్థ్యాన్ని కాంగ్రెస్ ఇచ్చిందని ఆయన అన్నారు.

ప్రపంచంయొక్క పెద్ద ప్రజాస్వామ్య సంస్థ కాంగ్రెస్ అని ఆయన తెలియజేశారు.

నూ సంస్కృతికి గంగానది ఎటువంటిదో భారత రాజకీయాలకు కాంగ్రెస్ అటువంటిదని శ్రీ గాంధీ అన్నారు.

భారతదేశానికే కాకుండా ఇతర దేశాలకు కూడా స్వాతంత్ర్యం పాదించాలనే ఉద్దేశ్యంతో 1885 లో కాంగ్రెస్ ఏర్పడింది. దీని మొదటి ప్రధానకార్యదర్శిగా స్కాట్లండు దేశస్థుడు ఆలన్ ఆక్టావియన్ హ్యూమ్ పనిచేశారని. ఆ పార్టీ అధ్యక్షులుగా 6 గురు బ్రిటిష్ దేశస్థులు వున్నారని ఆయన గుర్తుచేశారు.

సంతృప్తికరంగా తొలివిడత చర్చలు

లండన్, అక్టోబరు 15 : బ్రిటన్ దేశంలో కొక్కు తీవ్రవాదుల కార్యకలాపాలవల్ల భారత ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి, నిన్నటి రోజు ద్వైపాక్షిక సమస్యలపై జరిగిన విస్తృత సంభాషణల సందర్భంగా బ్రిటిష్ ప్రధాని శ్రీ మార్గరెట్ థాచర్‌కు తీవ్ర ఆందోళన వ్యక్తపరచినట్లు తెలుస్తున్నది.

తీవ్రవాదుల పట్ల కఠినంగా వ్యవహరించాలని తమ ప్రభుత్వం నిశ్చయంతో వున్నదని శ్రీమతి థాచర్ ప్రధానికి హామీ యిచ్చినట్లు నిశ్చయించబడుతున్నది.

ద్వైపాక్షిక సమస్యలపై ఏర్పాటైన రెండు గంటల సమావేశంలో తీవ్రవాదుల కార్యకలాపాలపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

స్నేహపూర్వకంగాను, నిర్మాణాత్మకంగాను, సంతృప్తికరంగాను సంభాషణలు జరిగినట్లు ఇదు దేశాల ప్రధానులు సంభాషణలవల్ల సంతృప్తి వ్యక్తపరిచారు.

రెండు దేశాల విదేశాంగ మంత్రులు, అధికారులు తలవక ముందు వీరిరువురూ జరగంబపేపు ఒంటరిగా సమాలోచనలు జరిపారు.

ప్రధానగా పదవిని చేపట్టిన అనంతరం మొదటిసారిగా ఇక్కడకు రెండు రోజుల అధికార పర్యటనకై వచ్చిన శ్రీ గాంధి, 10, డౌనింగ్ వీధిలోని శ్రీమతి థాచర్ అధికార నివాసంలో మొదట రోజు సంభాషణలు జరిపారు. నివాసం వెలుపల నక్షత్రకల వారికి ఇరువురు వాయులు క్లుప్తముగా మాట్లాడారు. అంతర్జాతీయ సమస్యలపై ప్రధానంగా ఈరోజు జరిగే మరోవిడత సంభాషణలలో చర్చిస్తారు.

ద్వైపాక్షిక సమస్యలపై కేంద్రీకరించబడి, ఈ సంభాషణలు విస్తృత స్థాయిలో కొనసాగాయని ప్రధాని శ్రీ గాంధీ అన్నారు. సుహృద్భావ వాతావరణం రొమ్ము, సంతృప్తికరంగాను ఈ చర్చలు జరిగాయని. ఇవి ఈరోజు తిరిగి కొనసాగుతాయని అంతర్జాతీయ వివరాలు చర్చకు రాలేదని ఆయన వివరించారు.

తొలి విడత సంభాషణలకు వెళ్ళేముందు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి విదేశాంగ కార్యాలయానికి చెందిన మైదానంలో కోల్డ్‌స్ట్రీమ్ గార్డుల వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన బ్రిటిష్ ప్రధాని శ్రీమతి థాచర్ అధికార నివాసానికి విస్తృత వివరాలపై సంభాషణలు జరిపేందుకు వెళ్ళారు.

శ్రీమతి థాచర్ శ్రీ రాజీవ్‌గాంధీకి స్వాగతం పలికారు. గార్డుల వందనాన్ని స్వీకరించేముందు భారత జాతీయ గీతం ఆలపించబడింది.

బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి సర్ జియాఫ్రీహోవే. భారత, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ పి. ఆర్. రావ్. ఇతర సీనియర్ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

శ్రీ గాంధీ భద్రతా ఏర్పాట్లలో భాగంగా పోలీసు హెలికాప్టర్ ఒకటి ఆకాశంలో తిరిగింది. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

తజికిస్తాన్‌లో తీవ్రభూకంపం

మాస్కో, అక్టోబరు 15 : సోవియట్ మధ్య ఆసియా రిపబ్లిక్‌కి చెందిన తజికిస్థాన్‌లో మొన్న తీవ్ర భూకంపం సంభవించి లెక్కలేనంతమంది మరణించినట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ చిన్న తెలియచేసింది.

ఈ తీవ్ర భూకంపం మూలంగా కొండచరియలు విరిగిపడటం అనేక భవనాలు కూలిపోవటం, రోడ్లు ధ్వంసంకావటం సంభవించిందని మాస్కోలోని సీస్మాలజీ కల్ సంస్థ ప్రతినిధి ఒకరు రాయిటర్ వార్తాసంస్థకు తెలియజేశారు. నగరానికి తూర్పున 40 కిలోమీటర్ల దూరంలోవున్న కైరక్కంలో ఈ భూకంపం సంభవించినట్లు ఆ ప్రతినిధి వివరించారు.

తజికిస్థాన్ నుంచి అందిన అధికార వర్తమానంలో ఎంతమంది మరణించిందీ తెలియలేదని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

అనేకమంది మృతి చెందారని, చాలా మంది గాయపడ్డారని అవసరమైన సహాయం బాధితులకు అందిస్తున్నారని, అత్యవసర చర్యలు తీసుకోబడుతున్నాయని టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

విద్యుత్ తీగ తగిలి యువతీ యువకులమృతి

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 15: ఇక్కడకు దగ్గరలోని జీలుగుమిల్లి కిందు జాతీయ గూడెంకు చెందిన దొంతాలంకాలియ్య(88) అను కలుగిత కార్మికుడు సైకిలుపై కల్లు గీరకు వెడుతుండగా, అతను కాపురంవున్న చోటులోనే విద్యుత్ తీగ లైను అతని సైకిలుకు తిక్కుకొనగా, నేలమీదపడి గట్టిగా కేక వేశాడు. ఆ కేకవిన్న గద్దల అప్పి(85) అ స్థలానికి పరుగున వచ్చి అతనిని ప్రక్కకు లాగబోయి అతనితో పాటు విద్యుద్ఘాతానికి బలైంది. ఈ కేకలు ఈ పరుగులు చూచి దగ్గరలోవున్న గిత్త ఒకటి పరుగున వచ్చి అదే తీగకు తిక్కుకొని మరణించింది. ఈ రెండు తెగిపోయి గుర్తించి పంపబడిన అధికారులకు తెలిపామని, కేసు నమోదు చేస్తున్నట్లు జంగారెడ్డి గూడెం ఎస్. ఐ. శ్రీ పి. కృష్ణమూర్తి తెలిపారు. (క)

కృష్ణాజలాల వినియోగానికి మహారాష్ట్ర దృఢసంకల్పం

పూనె, అక్టోబరు 15 : కేటాయించిన కృష్ణాజలాలను వినియోగించుకోవాలన్న దృఢ సంకల్పంతో మహారాష్ట్ర ప్రభుత్వం ఉంది. అందువల్ల అది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి తెలుగు గంగ పథకాన్ని వ్యతిరేకిస్తున్నది. తెలుగు గంగ పథకం నదీ జలాల పంపిణీ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు కాగలదని రాష్ట్ర ఇరిగేషను మంత్రి శ్రీ శివాజీరావు దేశముఖ్ చిన్న ఇక్కడ విలేకరుల గోష్ఠిలో చెప్పాడు.

ప్రాధాన్యత ప్రాతిపదికపై ప్రాజెక్టుల పూర్తికి ప్రభుత్వం డబ్బు కేటాయిస్తుందన్నాడు. 2000 సంవత్సరం నాటికి 688 కి. మీ మేరకు కృష్ణా జలాల నీటిని వినియోగించుకోవాలన్నారు.

కృష్ణాలోయ ప్రాజెక్టుల పూర్తికి ప్రపంచ బ్యాంకు సంస్థల నుంచి ఎక్కువ నిధులు సమకూర్చుకోవడానికి ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు.

ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రం తూర్పుకి 477 కి. మీ. మేరకు ఉన్నట్లు వీడియో గిస్తున్నారన్నారు. (క)

వెంకటగిరి తాలూకాలో పట్టాల ప్రహసనం

వెంకటగిరి, అక్టోబరు 15 : వెంకటగిరి, బాలాయపల్లి, దిక్కిలి మండలాలకు సంబంధించి ఐదారు భూముల పట్టాల మంజూరు వ్యవహారం ప్రహసనంగా తయారయింది.

మండలాలు అమలులోకి వచ్చే ముందు త్వరితగతిన హడావుడిగా అధిక సంఖ్యలో పట్టాలు మంజూరు చేయడంలో పరిశీలకులలోనేకాక అధికారులలో కొంత అనుమానాన్నికలుగచేయటకు అవకాశం ఏర్పడింది.

వెంకటగిరి తహశీలుదారుగా వున్న శ్రీ యస్. సత్యనారాయణరావు నిబంధనలు సక్రమంగా పాటించకుండా. మామూలు రూపంలో డబ్బు పుచ్చుకొని పట్టాలు మంజూరు చేశారనే వివరాలు వెల్లువెత్తడంతోను, మండలాలు అమలులోకి వచ్చిన తరువాత పాం శేదిలు వేసి తహశీలుదారు హోదాలో తహశీలుదారు శీలు (మండలాధికారి పీలు కాక) ఉపయోగించి పట్టాలు బట్వాడా చేశారనే అనుమానంతో గూడూరు సబ్ కలెక్టరు హడావుడిగా వెంకటగిరి మండలాధికారి కార్యాలయాన్ని సందర్శించి రికార్డును తనిఖీచేసి, సుమారు 200 పైళ్ళను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు చేపట్టారు.

లోగడ తహశీలుదారుగావున్న శ్రీ సత్యనారాయణరావు. వెంకటగిరి మండలానికి మండలాధికారిగా ఉండేవారు.

గూడూరు సబ్ కలెక్టరు ఏర్పాటు మేరకు శ్రీ సత్యనారాయణరావు వెల్లూరుకి అప్పటికప్పుడే బదిలీ అయ్యారు. గూడూరు సబ్ కలెక్టరు అయా సంబంధిత గ్రామాలను సందర్శించి దర్యాప్తు ప్రారంభించారు.

శ్రీ సత్యనారాయణరావు వాస్తవంగా అనిపితి పర్యాలకు పొల్పడి అర్హతలేని భూములున్న సంపన్నులకు గూడా బంజరు భూముల పట్టాలు మంజూరుచేసి మండలిక వ్యవస్థ అమలులోకి వచ్చిన తరువాత అతని పర్యాలోని వెంకటగిరి మండలానికి పరిమితి కాకుండా మూడు మండలాలకు సర్వాధికారిగా వ్యవహరిస్తూ పాం రికార్డులను, పాం పీళ్ళను తన వద్దనే వుంచుకొని, పాం శేదిలో పట్టాలు మంజూరు చేసిన వివరాలు శేదిలెల్లమయింది. దాంతో బట్వాడా చేసిన పట్టా ఉత్తర్వులు నిలువచేల చేయుచు "స్టే" ఉత్తర్వులు పెట్టుకు అభ్యర్థులను తారిచేయటంలో జరిగింది. అభ్యర్థుల సంతకాలుసీ కూడా కోరబడింది. వారి సంతకాలుసీ పరిశీలనానంతరం తుది నిర్ణయం తీసికోవలసివుంటుందని తెలియచేశారు.

ప్రభుత్వం వెంకటగిరి తాలూకాలో భూపట్టాల విషయమై సమగ్రమయిన విచారణ జరిపించి. వ్యాయం జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. (వి)

ఇండ్లుకూలి 9మంది మృతి

ఆగ్రా, అక్టోబరు 15 : షాజహాన్ పూర్ పట్టణంలో మొన్నసాయంత్రం ఇండ్లు కూలిన ప్రమాదాలలో 9 మంది మృతి చెందారు.

వారి గుడిసెల ప్రక్కన గల పాతగోడ కూలి వీరు మృతిచెందారు మృతిచెందిన వారిలో ఆడుగుడు బాలలు, ఇద్దరు స్త్రీలు ఉన్నారు.

భారీవర్షాలవల్ల ఆ గోడకూలి శిథిలాలలో చిక్కుకుని వారు మృతి చెందారు.

ఇద్దరు తమిళ తీవ్రవాదుల కాల్చివేత

కొలంబో, అక్టోబరు 15 : తమిళ వేర్పాటువాద వర్గాలు ప్రభుత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం గతవారం కుదుర్చుకున్న దరిమిలా జరిగిన హింసాకాండలో ఇద్దరు తమిళ తీవ్రవాదులు మృతిచెందినట్లు, ముగ్గురు సైనికులు గాయపడినట్లుభద్రతావర్గాలుసన్నతెలియచేశాయి.

ఉత్తర రాష్ట్రంలోని వావునియా మండలంమధ్య గస్తీ సైనిక దళాలు తీవ్రవాదులపై జరిపినకాల్పులలో ఇద్దరు తమిళ వేర్పాటువాదులు మరణించినట్లు. మిగిలిన వారు అడవుల్లోకి పారిపోయినట్లు ఆ వర్గాలు వివరించాయి.

రాజోలు సమితిలో సస్య రక్షణ మందుల పంపిణీ

రాజోలు, అక్టోబరు 15: ఈ రాష్ట్ర వంటకాలలో పిండ్రపరిణతికై తెగుళ్ళ నివారణ పురుగు మందులు 50 శాతం రాయితీపై వ్యవసాయ శాఖ ద్వారా రూ 37,929 భరించిన మందులు రాజోలు సమితి ప్రాంతంలో పంపిణీ చేయబడిన పని డి డి ఎ, శ్రీ యమ్. నాగేశ్వరరావు వందయతీ సమితి సర్వసభ్యసమావేశంలో తెలియచేశారు. ఈ సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ ఓగూరి వసంతరావు అధ్యక్షత వహించారు. వ్యవసాయం గిట్టుబాటు కాక కృంగిపోతున్నరైతాంగంపై పన్నుల భారం మోపి రైతాంగాన్ని క్రుంగదీయవద్దని ఇప్పటికే పంపబడిన పిటి తీర్మానం రైతులకు భారం కాగా దైవ్రవేశ పెన్నును పెంచుట రైతును మరింత క్రుంగదీయుటే అగునని ఈ ప్రతిపాదన ఉపసంహరించుట ఉత్తమమని ప్రభుత్వానికి రాజోలు సర్పంచ్ శ్రీ పొన్నాడ హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. 3300 మంది హరిజనులకు 6 వేల కొబ్బరి మొక్కలు ఉచితంగా పంపబడినవని. అయితే పార్కింగ్ సౌకర్యానికి పిటి పాయదల సౌకర్యం కలిగించుటకు రూ 75 లక్షలు మంజూరు అయినట్లు బి. డి. వో. తెలియచేశారు. (క)

పూర్తిపన్ను వసూళ్ళు

రాజోలు, అక్టోబరు 15 : కడలి మేజరు పంచాయతీ 1985-86కి పన్నులను నూటికి నూరుపాళ్ళు వసూలుచేసి, జిల్లాలోని మేజరు పంచాయతీలలో ప్రథమస్థానం సంపాదించినందుకు సర్పంచ్ శ్రీ కె. శేషగిరిరావు వారిని పంచాయతీ విస్తరణాధికారి శ్రీ వి. వి. రామరాజు ప్రశంసించారు. చింతలమోరి గ్రామపంచాయతీకూడా పన్నుల వసూళ్ళలో జిల్లాలో ద్వితీయస్థానం పొందినందుకు సర్పంచ్ శ్రీ రాపాక వెంకట్రావుని అభినందించారు. (క)

శ్రీ బాలఎరికలరెడ్డి భూగర్భశాస్త్రంలో పి. హెచ్. డి.

తిరుపతి, అక్టోబరు 15 : భూగర్భశాస్త్రంలో పరిశోధన జరిపిన శ్రీ ఎస్ బాలఎరికలరెడ్డికి ఆ శాస్త్రంలో పి హెచ్. డి డిగ్రీ ఇవ్వాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్ణయించింది.

తెప్పమునిగి మత్స్యకారుని మృతి

కాకినాడ, అక్టోబరు 15 : ఇక్కడ సమీపంలో గల "అక్కచెల్లి" తీర ప్రాంతానికి చెందిన శ్రీ పంగవల్లి కొండయ్య (40) అనే మత్స్యకారుడు సముద్రంలో చేపల వేటకు వెళ్ళాడు, ఈ నెల 7న ఆ "తెప్ప" ఒక మడికి గురి అయి, అతడు మృతి చెందాడు. "తెప్ప"పై ఉన్న మరో వ్యక్తి ఈదుకుంటూ - ఒడ్డుకు చేరిన విదన - జరిగిన ప్రమాదం వివరించాడని - అక్కచెల్లి సర్పంచ్ శ్రీ కాంతమూర్తి తెలిపారు.

మృతుని కళేబరం - 9వ తేదీన ఒడ్డుకు చేరింది. (క)

కందుకూరు కళాశాల విద్యార్థుల నిరాహారదీక్ష

కందుకూరు, అక్టోబరు 15: స్థానిక కళాశాలలో ఎంతో కాలంగా ఆవరిస్కృతంగా నెలకొని ఉన్న సమస్యల పరిష్కారాన్ని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థుల మండల రెవెన్యూ అధికార కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేస్తున్నారు.

రెండేళ్ళుగా నీటివేసేతున్న లైబ్రరీని వెంటనే తెరిపించాలని, సైన్సు తరగతులు వెంటనే కొత్త భవనాలకి మార్చాలని మూడవదశ భవనాన్ని ప్రారంభించాలని ఇక్కడ సైన్స్ లేక్చరర్ కేంద్రాన్ని నెలకొల్పాలని స్త్రీల కళాశాల నెలకొల్పాలని మొదలగు కోర్కెలు వారు కోరుతున్నారు. (క)

కాకినాడ చేపలరేవుకు అదనపు నిధులు

కాకినాడ, అక్టోబరు 15 : రాష్ట్ర కాపు సభ ఉపసభాపతి శ్రీ అల్లూరి సూర్యనారాయణరాజు ఇటీవల ఇక్కడి చేపలరేవును సందర్శించారు. ఈపథకం రు. 460 లక్షలతో నిర్మాణదశలో వున్నది, ఇది త్వరగా పూర్తికావడానికి అవసరమైన నిధులు మంజూరు అయ్యేటట్లు చూడగలవని శ్రీ రాజు హామీ ఇచ్చారు.

కాకినాడలో సాంస్కృతిక భవన నిర్మాణానికి నిధులు అందజేసినందుకు ఎస్. ఆర్. ఎమ్. టి. మేనేజింగ్ డైరక్టరు శ్రీ కె. వి. ఆర్. చౌదరికి ఉపసభాపతి అభినందనలు తెలిపారు. రేవు అధికారి శ్రీ పి. సుబ్రహ్మణ్యం చేపలరేవు పథకం త్వరగా పూర్తికావడానికి అదనపు నిధులు అవసరమని కోరారు. (క)

ఆస్తివున్నా మూతపడిన కేశవాలయం

వెంకటగిరి, అక్టోబరు 15 : మూర్లూరు పేట జాలూకా ఉన్నూరు గ్రామంలో శ్రీ వెంకటగిరి రాజా హయాంలో నిర్మించబడిన పురాతనమైన కేశవస్వామి దేవాలయం ఉంది. ఈ దేవాలయానికి సంబంధించి రు. 1 85 000 విలువగలిగిన 40 ఎకరాల భూమి రు 2 లక్షల విలువగల "రథం" రు, 26 వేల విలువ గలిగిన వెండిపాత్రలు ఉన్నాయి. ఈ ఆలయంలో కేశవస్వామి ఆళ్వార్ల నందలి హనుమంతుల విగ్రహాలు ఉన్నాయి.

శ్రీ కిడంబి అనంతశయనం ఆధ్యక్షులు యీ దేవాలయానికి ధర్మకర్తగా ఉండేవారు.

శ్రీ అనంతశయన ఆధ్యక్షులు అనంతరం వారి పోదిడుడు శ్రీ కిడంబి వరదాచార్యులు దేవాలయపు కార్యక్రమాలు నిర్వహిస్తూ దానిపట్టుకు అలయ ఆస్తి దుర్వినియోగం చేశారట.

ఇతని తదుపరి శ్రీ కొమండూరు వరదరాజన్ తనకు కాబోయే దేవాలయపు ధర్మకర్తగా వ్యవహరిస్తూ. ఆలయ ఆస్తి పూర్తిగా దుర్వినియోగం చేశారు. అలయం మూతపడింది.

అసలు దేవాలయంలో విగ్రహాలు వున్నదా లేదా అని అనుమానంగా వున్నదని ప్రజలంటున్నారు.

యిందుకు బాధ్యులైన వారిపైతగు చర్య తీసికొని దేవాలయాన్ని స్వాధీనం చేసుకొని యథాతథంగా పూజలు, ఉత్సవాలు జరిపించునట్లు చూడాలని ఉన్నూరు గ్రామస్థులు దేవాదాయశాఖ కమీషనరుకి విన్నవించారు. యింతవరకు ఏలాంటిచర్య తీసికొనలేదని వారు అరోపించారు, దీనిపై ప్రభుత్వం తీర్పం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు (వి)

రోడ్డుపై అపస్మారక స్థితిలోపడి వ్యక్తిమృతి

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 15: బట్టాయిగూడెం రోడ్డుపై అక్కంపేటకు చెందిన సారెపల్లి వీరభద్రరావు (25)అను నతను టి.వి.ఎస్.పై వస్తూ రోడ్డుప్రక్కన పడి ఉండగా, ఎస్. ఐ. శ్రీ పి. కృష్ణమూర్తి తమ సిబ్బందితో వచ్చి అతనిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా మరి పోయాడని, అతని అన్నదమ్ముల కథనం ప్రకారం గత నెలరోజుల నుండి అస్వస్థతతో ఉన్నాడని, మొదట్లో వారే అతనిని రోజూ ఆసుపత్రికి తీసుకువచ్చేవారమని, ఇటీవల తానే వస్తున్నాడని తెలిపాడు. కృష్ణమూర్తి దర్యాప్తు చేస్తున్నారు.

నేరస్తులకు నాయకుల అండ!

ఒంగోలు, అక్టోబరు 15 : ఏవయినా నేరాల క్రింద ఎవరినయినా పోలీసులు అరెస్టు చేస్తే, వారిని లాకప్‌లో పెట్టకముందే వారిని విడుదల చేయమని ఫోనుల ద్వారా నాయకులు పోలీసులపై వత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది.

ఇటువంటి పరిస్థితులలో ఇక్కడి పని చెయ్యడానికి చాలా మంది పోలీస్ అధికారులు అయిష్టంగా ఉన్నట్లు తెలియవస్తోంది.

నేరాలను అదుపు చేయడానికి పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేసి, నేరస్తులెవరో తెలియకముందే అరెస్టు చేసిన వారిని విడుదల చేయమని నాయకులు ఫోన్ చేయడాన్ని గురించి ప్రజలు అనేక విధాలుగా వ్యాఖ్యానిస్తున్నారు. (క)

గమనిక

అక్టోబరు 16వతేదీ మంచిక 4వ పేజీలో "ధా. జ. పా. లో తర్జన భర్జన" అన్న శీర్షికతో వెలువడిన సంపాదకీయంలో పోలీసిస్టు దేశాలలో అధికారంలో ఉండేవారు తమకి వ్యతిరేకంగా విమర్శకు అవకాశం "ఇవ్వరని" మాత్రం అందరికీ తెలుసు అని ఉండవలసిన వాక్యంలో "ఇచ్చారని" పొరపాటు దొర్లినందుకు చింతిస్తున్నాం. -సం.

చెరువులోపడి బాలుని మృతి

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 15 ఇక్కడకు దగ్గరలోని గణపవరం గ్రామం చెరువులో గురజాల గవరయ్య (11) అనే బాలుని శవం కనుగొన్నారు మంచినీరు త్రాగడానికి చెరువులోకి దిగి జారిపోయి ఉండవచ్చని, శవాన్ని పోస్టుమార్టంకు తరలించారని జంగారెడ్డిగూడెం ఎస్.ఐ. శ్రీ పి. కృష్ణమూర్తి తెలిపారు. (క)

కళ్ళకూరు రోడ్డు వేయాలి

కళ్ళకూరు, అక్టోబరు 15: ప్రకాశం జిల్లా కందుకూరు నియోజక వర్గం, కొండాపి నియోజక వర్గం ఇంతవరకూ అభివృద్ధికి నోచుకోలేదు.

ప్రతి ఏటా రోడ్లు మాత్రం వేస్తుంటారు. మరమ్మత్తులు చేస్తుంటారు. కాని ఆ రోడు మరలా అదే స్థితికి చేరుతుంటాయి. కందుకూరు రిటిఐన్ కేంద్రం. ఇక్కడి రోడ్లు సరిగ్గా లేకపోతే ఇక చుట్టుప్రక్కల పరిస్థితి ఏలా ఉండుందో అలోచించవచ్చు. ఈ రోడ్లపై వర్షం కురిసిన సమయంలో నడవాలంటే నరకం కన్పిస్తుంది.

ఒ.యు. రోడ్డు (పూళ్ళపాలెం నేమూపాడు) స్థానిక సబ్ కల

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1968 - 1972.

గంటల పంచాంగం

శ్రీ క్రోధనామ సం. భాద్రపద శు. తదియ: బుధవారం

1985వ సం. అక్టోబరు 16: బుధవారం శు. తదియ: రా. 11.29 విశాఖ: సా. 7.44. వర్జ్యం: రా. 11.20 మొదలు 12.46 వరకు.

1985వ సం. అక్టోబరు 17: గురువారం శు.: తదియ రా: 8.24. అనూరాధ: సా. 5.22 వర్జ్యం: రా. 10.31 మొదలు 11.59 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మ హా భా ర త ము]

శ్రీ క్రోధనామ సం. భాద్రపద శు. తదియ: బుధవారం

దళితుల ఆవేదన

హైదరాబాదులో జరిగిన దళిత మహాసభలో కారంచేడు సంఘటన విషయమయి రాష్ట్రప్రభుత్వంవారు ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణ వెలువడింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన ఇతరుల మీద కూడా కొన్ని ఆరోపణలు వెలువడ్డాయి. కారంచేడు సంఘటన జరిగి ఇప్పటికి కొంతకాలం అయింది. భారతదేశంలో హరిజనులుగా వర్ణించబడే వారిమీద అత్యాచారాలు జరిగినప్పుడు వివిధ వర్గాలలో ఆందోళన కలుగుతూ ఉండటం సహజం. నేటి హరిజనులు ఈ దేశంలో భయంకర మయిన వివక్షతకి గురి అయినవారు కాబట్టి వారు ఇంకా హింసకి కూడా గురికావటం కలవరాన్ని పుట్టించటం సహజం. ఇటువంటి ఆందోళన కాకుండా రాజకీయవాదులు కొందరు దళితులకి జరిగిన అన్యాయాలని తమ ప్రయోజనాలకోసం వాడుకునేందుకు వ్యక్తం చేసే బాధ ఉంటుంది. ఈ రకం ఆందోళన ఇతరులకి కొందరికి అంత సంతోషం కలిగించకపోవచ్చు. కాని అన్యాయం జరిగి నప్పుడు బాధ వ్యక్తం చెయ్యటంలో తప్పు ఏమిటి? ద్వేషాలు పెంచటం పరికాదన్న వాదం ఉంది. ఇది గౌరవించతగిన వాదమే. అయితే, రాజకీయ ప్రచారం చేసేవారిలో ద్వేషాలు చెలరేగేట్లు మాటలాడేవారికి కొదువ ఉండదు. ఇటువంటివారి ప్రసంగాలకి వాటికి తగిన విలువనే ఇవ్వాలి. హైదరాబాదు దళిత సభలో మాటలాడినవారు దళితులే. వారు ఆవేదన ప్రకటించడంలో వింత ఏమీ లేదు. కారంచేడు వ్యవహారం దేశం అంతటా తక్కినచోట్ల జరిగినవి ఆకర్షించినంతగా ప్రచార సాధనాల దృష్టిని ఆకర్షించ లేదనే అనిపిస్తుంది. వివిధ రాజకీయ పక్షాలవారు యితం సాధారణంగా ప్రదర్శించే విషాదాన్ని ప్రదర్శించలేదని కూడా అనాలి. దీనంతటికి తోడు విజయవాడలో ఇటీవలే దళిత నాయకులు కొందరు సభ చేసుకుంటూ ఉంటే పోలీసువారు ఆ సభని చిందర వందర చేసినట్లు వార్తలు తెలిపాయి. ఈ సంఘటనని ఎక్కువ మంది రాజకీయ నాయకులు ఖండించలేదని అంగీకరించాలి, అందుచేత కూడా దళిత నాయకులకి బాధగా ఉంటుంది, ఆ బాధని వారు హైదరాబాదు సమావేశంలో వ్యక్తం చెయ్యటంలో ఆశ్చర్యం లేదు.

భారతీయ దళిత్ పాంథర్ సంస్థ కార్యదర్శి శ్రీ అరుణ్ కాంబ్లే తమ వర్గం వారికి ఒక్క డాక్టర్ అంబేద్కర్ సహాయం తప్ప ఇంకెవరిదీ లభించలేదని హైదరాబాద్‌లో అన్నారు. హరిజనుడుగా జన్మించిన కీ.శే. అంబేద్కర్ కేవలం తమ స్వంత మేధాశక్తి ద్వారా ఒక గొప్ప భారతీయుడని అనిపించుకోగలిగారు. ఆయన దేశానికి చేసిన సేవ ఇంతా అంతా కాదు. హరిజనులుగా వర్ణించబడేవారికి వారు చేసిన సేవ కూడా వర్ణనాతీతం. ఈ యదార్థాన్ని గుర్తిస్తూనే ఒకనాటి అస్పృశ్యులు భారతదేశంలో బాగా బలహీనంగా ఉన్నప్పుడు వారికి జరుగుతున్న అన్యాయాల విషయంలో దేశం అంతటా కొత్తచైతన్యం తీసుకు వచ్చినవారు గాంధీగారే అంటే ఎవరూ కాదనలేరు. హరిజనులకి అన్యాయాలు జరిగాయి, ఇంకా జరుగుతున్నాయి. కాని వారు ఎల్లప్పుడూ సమాజంలోని ఇతరులతో ఘర్షణ పడవలసినదేనా? వారికీ, ఇతరులకీ మధ్య సమయిక్య భావం ఎందుకు అభివృద్ధి చెందరాదు? అభివృద్ధి చెందటానికే అందరూ కృషి చెయ్యాలి. ఇటువంటి కృషి చేసే బాధ్యత హరిజనులమీద కన్నా తక్కినవారి మీదనే ఎక్కువగా ఉంటుంది. పండిత జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రులుగా ఉన్నప్పుడు దామోదరం సంజీవయ్యకి, బాబూ జగ్‌జీవన్‌రామ్‌కి ప్రోత్సాహం కల్పించి ఉండవచ్చు కాని హరిజనులుగా గుర్తించబడేవారు భారతదేశంలో అత్యున్నత పదవులలోకి రాగలుగుతున్నారా? పరిశ్రమలలో, వృత్తులలో వీరు ఇంకా వెనుకబడే ఉన్నారంటే ఎవరూ కాదనలేరు. హైదరాబాదు దళితుల సభలో వెలువడిన అభిప్రాయాల వెనుక ఎంత ఆవేదన దాగి ఉందో అర్థం చేసుకోవాలి. శ్రీయుతులు కాంబ్లే, భారకం, వెంకటస్వామి వంటివారి విశ్వాసాన్ని చూరగొనేందుకు వివిధ రాజకీయ పక్షాల నాయకులు గట్టిగా కృషిచెయ్యాలి. తాము దళితులమని అనుకునే భారతీయులకీ. ఇతర భారతీయులకీ మధ్య ఘర్షణ తీవ్రం కావటం ఎవరికీ మంచిది కాదు.

మనం వేసే ఓటు రహస్యమైనదా?

మన ఎన్నికల కమిషన్ ఎన్నికల సమయంలో పత్రికల ద్వారా, రేడియో ద్వారా ఇతర ప్రచార సాధనాల ద్వారా ప్రకటనలను జారీ చేస్తూ "మీరు వేసే ఓటు రహస్యమైనది. కనుక నిర్భయంగా ఓటు వెయ్యాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ వుంటుంది. కాని ఎన్నికలు జరిగి ఫలితాలు వెలువడిన తరువాత మన పత్రికలలో, రేడియోలలో, టి.వి.లలో, ఓటింగ్ సరళిపై జరిపిన సమీక్షలను, అనగా పలానా ఓటర్లు పలానా పార్టీలకే ఓటు వేసారన్న విషయాన్ని వెల్లడి చేస్తున్నాయి. ఇలా ఓటర్ల ఓటు రహస్యాన్ని బహిర్గతం చేస్తున్న సమీక్షలు రాజకీయ పార్టీలకు లాభాలు చేకూరుస్తాయి నీటివల్ల ఓటర్లలో శాంతి సామరస్యాన్ని నెలకొల్పడం దుర్లభం అవుతుందని చెప్పాలి.

పలానా ఓటర్లు పలానా పార్టీలకే ఓటు వేసినట్టు గుర్తిస్తే ఓటర్లలో రాజకీయపరమైన విద్వేషాలు చెలరేగుతుంటాయి. మతకులవర్గ కలహాలు ప్రారంభమవుతుంటాయి. అందుకే ఇటువంటి కలహాలు జరగడానికి అవకాశం వుందని ముందుగానే మనవాళ్ళు ఆలోచించి మన ఎన్నికల వ్యవస్థలో రహస్య ఓటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అటువంటప్పుడు ఓటింగ్ సరళికోసం జరిపిన సమీక్షలతో ఓటర్ల రహస్య ఓటింగ్‌ను బయటపెట్టడం ఎంతవరకు సబబు కాగలదో మన రాజకీయ మేధావులు ఆలోచించాలి. అలాగే మన రహస్య ఓటింగ్ విధానంయొక్క విలువను కాపాడుకోవటానికి ఎన్నికల సమయంలో మన పార్టీలు తమ ఎన్నికల ప్రచారం కోసం అనుసరిస్తున్న విధానాలలో మార్పులు తీసుకురావలసిన అవసరం వుంది.

ప్రస్తుతం రహస్య ఓటింగ్ యొక్క విధానాలను కేవలం పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రంలో మాత్రమే పాటించడం జరుగుతుంది. మిగతా సమయంలో అనేక సందర్భాలలో ఓటర్లు తమ రహస్య ఓటింగ్ విషయాన్ని వెల్లడి చేస్తూ వుంటారు. ఎవరు ఏ పార్టీకి ఓటు వేస్తారో ముందుగానే తెలిసిపోయే విధంగా కొన్ని అమరికలు జరుగుతునే వుంటాయి. అయా వాడలలో పార్టీలు తమ తమ ఎన్నికల కార్యాలయాలను తెరుస్తూ అక్కడున్న ఓటర్లను తమ పార్టీ వైపు మళ్ళించడానికి ప్రయత్నాలు చేస్తూనే వుంటాయి. ఎన్నికలు రాకముందు అందరి కలసి మెలసి వుంటూ వచ్చిన ఓటర్లు, రాజకీయపార్టీలకు గొడవలకుదూరంగా వుంటూ వచ్చిన ఓటరు తదుపరి తమ మధ్య చీలికలను సృష్టించుకుని వివిధ పార్టీల తరపున పనిచేస్తూ వుంటారు. డబ్బుకు ఆశపడో, లేదా ఇతర కారణాలవల్ల కావచ్చు ఒక పార్టీ తరపున ప్రత్యక్షంగా, పరోక్షంగా పని చేస్తూ వుంటారు. ఎన్నికల ప్రచార సమయంలో తాము పలానా పార్టీకే ఓటు వేస్తామని తమ రహస్య ఓటింగ్‌ను ప్రకటిస్తూ వుంటారు. ఇలా పార్టీ ముద్ర వేయించుకున్న ఓటర్లు పోలింగ్‌రోజు బ్యాలెట్ బాక్స్‌లో ఏ పార్టీకి ఓటు వేసినా పలానా పార్టీకే ఓటు వేసి వుంటారన్న గుర్తింపుకు లోనవుతూ వుంటారు. ఇవన్నీ రాజకీయ విభేదాలు ఏర్పడడానికి, కక్షలు పెరగడానికి కారణమవుతుంటాయి.

ఓటర్ల రహస్య ఓటింగ్ విషయాన్ని బయటకు పొక్కనిస్తూ రాజకీయ వైషమ్యాలను ఓటర్లలో పెంచకపోతున్న మనరాజకీయ పార్టీల ఎన్నికల ప్రచార విధానంలో మార్పులు తీసుకురావాలి మన ఎన్నికల వ్యవస్థలో కూడా కొత్త విధానాలను ప్రవేశపెట్టాలి. అయితే వరకు ఓటర్ల రహస్య ఓటింగ్ విషయాన్ని బయటకు పొక్కనీయకుండా ఎన్నికలు ముగిసేవరకు ఓటర్లను రాజకీయ పార్టీల నుండి దూరంగా వుంచడానికి ప్రయత్నించాలి అందుకు ఈ క్రింద అంశాలను అమల్లోకి తీసుకురావడానికి పరిశీలించడం ఎంతైనా మంచిది.

* ఓటర్ల ప్రవేశ పత్రాలను, అనగా ఓటర్ చీటీలను అధికారికంగా ప్రభుత్వమే ఓటర్లకు పంపిణీ చేసే వ్యవస్థను రూపొందించాలి.

* ఎన్నికల సమయంలో పార్టీ పనిచేయడానికి, పార్టీ ప్రచారం చేయడానికి ఎన్నికల అధికారిచేత అనుమతి పొందిన పార్టీ కార్యకర్తలకు మాత్రం అవకాశం కల్పించాలి.

* పోలింగ్ జరగకముందు రాజకీయ పార్టీలు తమ తమ కార్యకర్తల చేత్తో పోస్టరింగులు వివరాలు తెలిపి. అయా నియోజకవర్గాల ఎన్నికల అధికారి కార్యాలయంలో నమోదు చేయించుకుని అధికారిచేత అనుమతి పొందాలి.

(ఇంతకుముందు పోలీసు రికార్డులో పేరున్న వారిని, హత్య, దౌర్జన్యాలకు పాల్పడినవారిని పార్టీ ప్రచారానికి అనుమతి నివ్వకూడదు)

* వాడవాడలలో పార్టీ ఎన్నికల కార్యాలయాలను తెరవడానికి అనుమతి ఇవ్వకూడదు.

* ఎన్నికల ప్రచార సమిత్తం పార్టీ ఎన్నికల బహిరంగ సభలకు లారీలో, జీపులో, కాల్లతో, ఇలా వాహనాల ద్వారా ఓటర్లను తీసుకురావటాన్ని నిషేధించాలి.

* పోలింగ్‌రోజు అయా పార్టీల తరపున వృద్ధులను, అంగవికలాలను తప్ప ఇతర ఓటర్లను రిక్షాలో, కార్లలో, ఇతర వాహనాలలో తీసుకురావడానికి అనుమతి నివ్వకూడదు.

— కె నాగప్ప

చలపతి-గణపతి — కళాధర



దసరా దండుగ

దసరావండుగ వస్తున్నదంటె చాలా మందికి గుండెదడదడ. పూర్వం ఈ పండుగ వస్తున్నదంటె ఎంతో సరదాగ ఆనందంగా గడిపేవారు. ఈ మధ్యమధ్య కొంతకాలంనుండి ఈ పండుగ అంటె చాలామంది అసహ్యించుకుంటున్నారు. ఈ పండుగ పేరుతో అయిపట్టిన ప్రతి వాడు దసరా మామూళ్ళడిగడం పరిపాటయింది. ఎంతమందికని ఇచ్చేట్లు. ఎంతమందికి ఇచ్చేట్లు అని చాలా మంది అంటుంటారు. తీర్థానికి తీర్థమే, ప్రసాదానికి ప్రసాదమేఅన్నట్లు ఏ ప్రభుత్వ ఆఫీసుకు వెళ్ళినా, డబ్బు ఇవ్వకుండి పని గావడం లేదు గదా మరి ఈ దసరా మామూళ్ళు ఎందుకయ్యా అని ఒక ప్రముఖ వ్యాపారి ప్రశ్నిస్తే దానికి జవాబుచెప్పలేక సర్దిచెబుతున్నారట. పూర్వపు రోజులో ఆఫీసుల్లకు, కరివేపాకు, కందిపప్పు, పండు మిరపకాయలు, దంపుడుబియ్యం లాంటివి పేరుతో ఇచ్చేవారు, ఆఫీసులలో పని చేసే ఆరోజుల్లో జవాన్లకు, దసరా పండుగకు ఏదో ఇంత సంతోషంగా ఇచ్చేవారు, కాని ఈ రోజుల్లో దేనికదీ అన్నట్లు తయారయింది.

ఈ పండుగకు నెలరోజుల ముందు నుండె ఒకటే నమస్కారాలు పెట్టడం ఎంతో వినయంగా పలకరించడం, అతి మర్యాద చూపడం, ఇవన్నీ దసరా పండుగ వస్తున్నదని పరోక్షంగా గుర్తు చేయడం అన్నమాట. బజారులో ఏదో పనిమీద వెళ్తుంటే ఎంతో సాదరంగా నమస్కారం పెట్టడం, ఎంతో వినయం మరీ అభినయం చేసి చూపిస్తారు. ఈ రకంగా ఈ నమస్కారాలు తెలుగులో, ఇంగ్లీషులో, ఉర్దూలో, బ్రిటిషువాడు వదిలివెళ్ళిన దానిన భాషతప్పం, అయ్యా అని, సార్ అని, సాబ్ అని సంబోధిస్తుంటారు. ఇలా కొన్ని రోజులు గడిచేసరికి. ఇంటివద్దనో ఆఫీసు వద్దనో, ఒకచేతిలో పండు కాంబూరాం మరోచేతిలో సంచి అందులో ఒకపుస్తకంతో ప్రత్యక్షమవుతాడు. పండు కాంబూరాం అందించిన తరువాత పుస్తకంలోని గతసంవత్సరం పద్దు చూపించి ఈ సంవత్సరం పాటుపక్కుపబోయింది. మీద కూడా కాస్త పెంచాలి సార్ అని చెప్పి చూస్తూ నిలబడతాడు.

పూర్వపురోజులో ఉద్యోగపరంగా విద్యాలయాలకు లేక రోజుల్లో ప్రయివేటు పాఠశాలలు, వీధిబడి లాంటివి పెట్టి పిల్లలకు విద్యాబోధన చేసేరోజులో. విజయదశమి పండుగకు ప్రతి పిల్లవాని తల్లి దండ్రుల ఇంటికి తాము వారి బిడ్డకు నేర్పిన విద్యను ప్రదర్శించవలసి అయ్యవారికి చాలా అయిదు వరహాలు పిల్లలాండ్లకు చాలా అప్పుబెల్లాలు అని పాడేవారు ఆ పద్ధతి సంప్రదాయమే నేడు ఈ రకంగా పెరిగిపోతుంది.

దసరామామూలు అనేది ఇచ్చేవారి సంతోషమే అనాలి. డబ్బుకు విలువలేని ఈ రోజుల్లో మరలా దన సంపాదనకు అలవాటు పడినవారు. ఈ దసరా మామూళ్ళకు ప్రోత్సాహం బాగా ఇస్తున్నారు కాని. అంతటం మాత్రం చాలదు కాదు. ప్రభుత్వ పాఠ పాటలు లాగ దసరా మామూళ్ళను కూడ పాట పాడడం హెచ్చుపాట పోయింది చెప్పడం, అధికంగా డబ్బు అడిగడం మామూలయింది. ఈ దసరా బాధపడలేక కొందరు లోలోపల కుమిలి కుమిలి అల్లాడుతుంటారు. బయటికి అనలేరు. ఒక సామాన్య చిల్లర దుకాణ దారుని తీసుకుంటే ఎంతమందికి యివ్వాలో ఊహించవచ్చు. ఇదంతా ఏవరినుండి రాబట్టాలి. సంవత్సరం పొడుగూతా ఏమీ అడగకుండ 360 రోజులు మన ఇంటికి వచ్చి ఉత్తరాలు ఇచ్చే పోస్టుమాన్ అడిగాడంటే ఒక అర్థముంది. అలాంటి వారికి ఇవ్వడం ధర్మం. ఇచ్చినా సంతోష పడుతాడు. అందుకే ఇది దసరాపండుగగాదు దసరా దండుగ అనక తప్పదు.

వి. హనుమయ్య



దినఫలం

16-10-1985 బుధవారం శకః సం: 1907 — ఆశ్వయుజం.24

* మేషం : దూరప్రాంతాల నుండి శుభవార్త అందుతుంది. వ్యవహారం అనుకూలంగా పరిష్కరించబడుతుంది. వ్యాపారరీత్యా బాగా ఉత్తమ పరదాయకదినం.
* వృషభం : మాటకు విలువ పెరగటం, అనుకూల వార్తలు వినటం, ప్రయాణం వలన లాభం గడించటం. ఉద్యోగరీత్యా మేలు పొందటకు అవకాశం గలదు
* మిథునం : వస్తు నేకరణకు అనుకూలం. ప్రయాణం సాగితే మేలే, రాజకీయంగా పదవకాశాలు లభ్యం కాగలవు కొందరకు పత్రికా గౌరవం. పదోన్నతం.
* కర్కాటకం : సూక్ష్మంగాలు గ్రహిస్తాడు. సూక్ష్మ మిత్రులు చేడుతాడు. వ్యాపారాన్ అంతో యింతో లాభం గడించుటకు అవకాశముంటుంది.
* సింహం : స్థిరచరాస్తుల విషయంలో ఎదో చక్కుబాట కనిపిస్తుంది. కొంతకాలంగా చికాకుపడిన ద్రవ్యం అందుతుంది. మాటకు విలువ పెరుగుతుంది. గ్రహింపండి.
* కన్య : అనుకోకుండా, ఇంటిలో మిత్రులో యింటికి రాగలరు ఆకస్మిక ధనం అందుకొంటాడు. రాజకీయంగా ఎలాంటి మేలు చేకూరలేదని గ్రహిస్తాడు.
* తుల : విద్యావిధానాన మీకు పెంపు చేకూడుతుంది. అనుకూల వార్తాశ్రవణం ఆదాయమున్నది. ఆశించిన వాహనం లభ్యంకాగలదు, యత్నించండి
* వృశ్చికం : సుఖాలంతులు కుటుంబానందం, ఉద్యోగరీత్యా మేలు. అనుకూలవార్తా శ్రవణం. బంధుప్రీతి. స్వల్పాదాయం ఇత్యాది అనుకూలములు గ్రహించగలరు
* ధనుస్సు : సులభంగా ఒకానొక వ్యవహారం పరిష్కారం కాగలదు. దీర్ఘరోగులకు యిక మంచి దాగుండగలదని గ్రహిస్తాడు. నూతన మిత్రుల మూలమున లాభిస్తుంది.
* మకరం : దూర మందికి చుట్టాల్ల ప్రయాణం చెప్పదగిన దినం. మీ మాటకు విలువ పెరుగుతుంది. అనుకూల వార్తాశ్రవణం. బంధువులు యింటికి రాగలరు.
* కుంభం : మీ యింట శుభం జరిగే అవకాశమున్నది, పరిచితులు యింటికి రానున్నారు. ఆశించిన వాహనం సమకూర్చుకుంటారు.
* మీనం : వ్యవహారం ఎంతో కాలంగా సాగియులేదుగదా! అది ఈ దినం పొసుగుకాలం కాగలదు. వ్యాపారరీత్యా మెలైన దినమే ధనలబ్ధికి అవకాశం గ్రహించాలి.

—విద్వాన్ కోట సత్యరింగయ్యశాస్త్రి

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

128 వ సర్గ

-:ముత్తెపు దండి:-

అవేక్షమాణా వైదేహీ ప్రదదౌ వాయుసూనవే
అనముద్యాత్మనః కణ్ఠాత్ హారం అనకసంనిభం 79

వైదేహి అ ముత్తెపుదండను తన మెడలోంచి తీసి రామునికి మోసుకు వచ్చిన హనుమంతునికి కంఠాన వేసింది.

అవిక్షతం హారమ్ వ్యాప్య భర్తారంతు మహాద్యుతిః
తామింగితజ్ఞః సంప్రేక్ష్య బభాషే అనకాత్మజామ్ 80

ఆ హారం హనుమంతునికి ఇచ్చే ముందు జానకి చూసుకుంది. భర్తనూ మాటి మాటికి చూసింది. ఆ చూపు గ్రహించి రాముడామెతో అన్నాడు.

ప్రదేహి సుభగే హారం యస్మాత్తుష్టాసితాయనః
దదౌహి వాయుపుత్రాయ తం హారమవిచేతనా 81

భామినీ! నీ జ్ఞాపకసారం ఎవరికి ఇచ్చినా సరే... ఆ మాట విని జానకి వాయుపుత్రునకిచ్చింది హారం.

శౌర్యో ధృత్యాశోదాక్ష్యం పాండిత్యం వినయోనయః
పౌరుషం విక్రమో బుద్ధి యస్యైతాని కపిర్జయా 82

శౌర్యం, ధైర్యం యశస్సు, దక్షత, పాండిత్యం వినయం నయం (నీతి) పౌరుషం, పరాక్రమం, వివేకం—అనే గుణాలు కలిగినవారు ఉన్నవారికి ఈయంచు—అని రామునన్నాడు

(ఇవన్నీ సర్వజ్ఞా ఉన్నవాడు హనుమ ఒక్కడే—అని గ్రహించి సీత ఆ ముత్తెపు దండి అతని కంఠాన వేసింది.)

[స శే షం]

లేఖలు

బాలమురళీకృష్ణకు విజ్ఞప్తి

కర్ణాకర్ణిక వింటినో మురళి నీ గానామృతం విందు మా
కర్ణాంబుల్ కిక వింధువేయదని. ఈ కర్ణేంద్ర : నర్దేం నీ
వర్ణాంబుల్ కృతకుల్ తిలానలు వినే భాగ్యంబు లేదింక ఆ
వర్ణంబైన యుగంబు అంతమగునే సంగీత లోకంబుకున్
గొంతుకు తీరబోవు వరకున్ తుది ప్రాణముపోవునంత నీ
వంతు విధిన్ కుచిన్ మధురితాక్కుల గానము సేయుటొప్పునన్
అంతము చేసికొందువని అరిడి చేవెడి హక్కు నీకు రా
నింతయు లేదు లేదని వదించవె అందు వంతనింపగన్.

మం. రా. నరసింహమూర్తి, హెడ్ మాస్టరు, జ. వ. ఉ పా., నారాయణపేట అనులాపురం.

పనికిమాలినవారా?

అయ్యా మాజీముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఉణుకులో పర్యటించినపుడు దళితులు, కారంచేడు విషయం ఏం చేశారని అడుగగా పనికిమాలిన వారి చేతిలో ఉద్యమం పెడితే కాంగ్రెసు వారి చుట్టూ తిరుగుతారని అన్నాడు

అంటే కత్తి పద్మారావును ఒక మాజీ ముఖ్యమంత్రి పనికిమాలినవాడుగా వర్ణించటం అయిన రాజకీయ పరిజ్ఞానానికి నిదర్శనం.

చైతన్య శృంగవృక్షం, (వ.గో)

కాపలెను

అయ్యా, మన ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో లెక్చరర్ల కొరత ఎక్కువగా వున్నది, కాని లెక్చరర్లను ఇంతవరకు అపాయింట్ చేయలేదు. ముఖ్యంగా హిందీ, స్టాటిస్టిక్స్ డిపార్టుమెంటులో లెక్చరర్లు తక్కువగా వున్నారు. కేవలం ఇద్దరు హిందీ లెక్చరరు మొత్తం ఇంటర్మీడియట్ డిగ్రీ తరగతులకు బోధిస్తున్నారు. ఈ ఇద్దరు లెక్చరర్లు ఎలా పాఠాలు చెప్తున్నారో, ఎలా సమస్యలు ఎదుర్కొంటున్నారో వారికే తెలుసు. అదే విధంగా స్టాటిస్టిక్స్ డిపార్టుమెంటులో కేవలం ముగ్గురు లెక్చరర్లు వున్నారు మొత్తం డిగ్రీ విద్యార్థులకు ఈ ముగ్గురు లెక్చరర్లే పాఠాలు చెబుతున్నారు. మరియు ప్రాక్టికల్స్ కూడ చేయిస్తున్నారు. దీనివల్ల వారికి ఎంత వినుకువస్తుందో మనమే వూహించవచ్చు కాని వారు అలాగే పాఠాలు చెబుతున్నారు.

మన కాలేజీలో పి.జి. కోర్సులు ప్రారంభిస్తున్నారు. కాని ఇంతవరకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు

—ఆర్. అబ్దుల్ వాహిద్, ఇతర విద్యార్థులు ఫైనల్ బి.ఎ. (యం ఇ. ఎస్.) ది ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల. ఆదోని- 518302.

దళితులకు రక్షణలేదా?

అయ్యా. 6-10-85 నేడిన విజయవాడలో జరుపదలచిన దళితుల బహిరంగ సభను జరగనివ్వకుండా భగ్నం చేయుట గర్హనీయము, ప్రశాంతముగా జరుపుకొనుచున్న సభను అర్ధాంతరముగా ముగింపచేయుటకే పోలీసులు చిత్రకారణ రహితముగా లాఠీచార్జీ జేసినట్లు కనబడుచున్నది.

నేడు నడుస్తున్నది ప్రజా ప్రభుత్వం కాదు. పోలీసు రాజ్యమేనని తేట తెల్లమగుచున్నది. దళితులపై జరిగిన మారణ కాండను గూర్చి లోటి ప్రజలకు తెలియ చేయుటకు దళితులకు స్వాతంత్ర్యంలేదా? దళితు లెప్పుడును బానిసత్వ కోరలలో నలుగ వలసినేనా? వాక్స్వాతంత్ర్యము ప్రాథమిక, హక్కు. అట్టి ప్రాథమిక హక్కు తెలుగుదేశ ప్రభుత్వంలో హరింపబడుచున్నది. 6-10-85 తేదీనాటి పోలీసు లాఠీచార్జీ అలరాయి ఇలియస్ వాలా బాగ్‌లో జరిగిన అనరలీ దయ్యపు దురంతమును తలపింప చేయుచున్నది. శ్రీ పద్మారావును అరెస్టు చేయుట అన్యాయం. అందున ఎస్. ఎస్. ఐ పై అరెస్టు చేయుట అతి దారుణం. అతడు దోషులను శిక్షింపకుండి నిరోషులను అరెస్టు చేస్తూ అనేక తప్పిదములు చేయుచున్నది ముఖ్యమంత్రి గారు. ఆ రీతి పక్షపాతమును విడి స్వయముగా కలుగ చేసుకొని శ్రీ పద్మారావును విడుదల చేయవలసిందిగా పత్రికా ముఖముగా విజ్ఞప్తి చేయుచున్నాను.

వి. జె విల్సన్, కైకలూరు 521333.

సింహావలోకనం

అయ్యా. ఇంత కాలము గడిచిందనగా కారంచేడు దాడితులకు ఒక్కింత సహాయము చేయటలోగా జాతీయముగా నిర్వహించుకొనుచున్న విజయవాడ బహిరంగ సభను ముందు ఎలాంటి హెచ్చరిక లేకుండగానే సభను భగ్నం చేయుట. దళితులపై లాఠిచార్జీ చేయుట, అనాగరిక చర్యలను సూచించింది. అందుచేతనే స్వర్గీయ డి. ఆర్. అంబేద్కర్ ప్రబోధం "పట్టం పేదల పాలిటి పెన్నిధిగా వుండాలి గాని, పంచన్నుల పరదాలను తీర్చేవిగా వుండకూడదన్న" విషయం మననము చేసుకోవాలి.

ఎస్. వి. రాజా కవ్వినర్, పెద్యాల్లకొలాపు సంపేమ సదనం, ఏలూరు-534004.

కృతజ్ఞతలు

అయ్యా, నేను ఎప్పుడా, ఇంకెప్పుడా అని ఎదురుచూస్తూ ఉన్నందుకు కోబన్ బాబుగారి ఆటోగ్రాఫ్ ఉన్న కలర్ ఫొటో నిన్నటి అనగా 7-10-85 (సోమవారం) నాడు నాచేతి కందినది. మా యింట్లో వాళ్ళు మా వీధిలో వాడు కోబన్‌బాబుఫొటో చూసి చాలా బాగుందన్నారు. అందులో అంటే ఆ వారంలో (6-9-85) పేపర్‌లో నా ప్రశ్నను ఉత్తమ ప్రశ్నగా ఎన్నిక చేసిన మా "నట భూషణ" కోబన్‌బాబు గారికి, అంతేగాక నా ప్రశ్నను ఉత్తమ ప్రశ్నగా ప్రచురించిన ఆంధ్రపత్రికకి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

జె. రామ గోపాల్, పెడన (కృష్ణా).

కళాకారులు ఓటర్లుకారా?

అయ్యా. ప్రముఖ కళాకారుడిగా ప్రఖ్యాతి గాంచి, సినీఅభిమాన సంఘాల ద్వారా ప్రజాభిమానాన్ని పొంది, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికైన రామారావుగారు తన బిడ్డలాంటి కళాకారులను మరచిపోయారు. 1981 సంలో శ్రీ అంజయ్య ముఖ్యమంత్రి హయాంలో పాంస్కృతికశాఖ మంత్రిగా శ్రీ కాట్రం శ్రీరామమూర్తి గారు కళాకారులను బలహీన వర్గముగా గుర్తించి స్వయంఉపాధి పథకాల ద్వారా సహాయము చేయుటకు కృషిచేయుచుండగా శ్రీ ఎన్. టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా బాధ్యతస్వీకారం చేయగానే ప్రత్యేకముగా కళాకారులకే దెబ్బకొట్టారు ఎంత కళాభిమానం శ్రీ యన్. టి. యార్. గారు రాజకీయాల్లో కృషి చేయుచుండగా రాష్ట్రకళాకారులెంత సంబరపడ్డారో ఎంత సహాయంచేశారో గుర్తించకుండా పరిపాలిస్తున్నారంటే కాంగ్రెసపై కక్ష కళాకారులపై కక్ష కళాకారుడు రాజకీయం చేస్తుకోగానే స్వార్థబుద్ధితో కళాకారులపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరించిం రాజకీయలబ్ధమా? కళాకారులు ఓటర్లుకారా? మన సమాజ నిర్మాణంలోమ ప్రగతిపథంలోమ కళాకారులకు వోటు లేదా? పేదప్రజల సమస్యలపైనే వారి ధ్యేయమైతే వెంటనే రాష్ట్రములోనున్న పేదకళాకారులను బలహీన వర్గముగా గుర్తించి స్వయం ఉపాధి పథకాల ద్వారా కళాకారులకు సహాయం చేసి స్వగృహములులేని పేదకళాకారులకు కాళ్ళతగృహనిర్మాణ పథకాల ద్వారా గృహములుకట్టించి కళాకారులకు తన బిడ్డలాంటివారని గ్రహించి రక్షించాలని నవినయముగా ప్రార్థిస్తూ మనవి చేయుచున్నాను.

జి. రామకృష్ణ హాల్టోనిస్టు, రాంజీ హైస్కూలువద్ద, మచిలీపట్నం.

దళితులపై లాఠీచార్జీ

అయ్యా దళిత నాయకుడయిన కత్తి పద్మారావును అరెస్టు చేయటం, సభను చిన్నాభిన్నం చేయటం. ఇది ప్రభుత్వ మ్యాకి నిగ్గుచేటు, కారంచేడులో కత్తి పద్మారావు పేటాడి పరికాడు. గాంధీజీ మున్సిపల్ హైస్కూలులో పోలీసులు ప్రజలపై నడి చిత్రమెచ్చినట్లు బాదాడు, ఎందరికి గాయాలయ్యాయో, ఎన్ని పాదరక్షలు జారిపోయాయో శ్రీం, పిల్లల ఆర్తనాదాలతో కొద్దిపేపు భయాందోళనతో ఆ ప్రదేశం బలియన్‌వాలాబాగ్‌ను మరిపించింది. అంటే దళితులకు సమాన హక్కే కాక, బాల్ స్వాతంత్ర్యం కూడ లేదని తెలుగుదేశ ప్రభుత్వము చాటి చెప్పింది. ఇదే పరిస్థితి కొనసాగితే భారతదేశం నుండి జీవనప్రవంతి నుండి దళితులు విడిపోయే పరిస్థితి అసన్నమౌతుందనే సత్యాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గమనించాలి. దళితులకు న్యాయం చేయని ఈ ప్రభుత్వానికి పద్మారావును అరెస్టు చేసే హక్కు ఎక్కడుందో మేజారిటీ ప్రజలకు అంటే దళితులకు చెప్పాలి, పద్మారావుకు ఎలాంటి హాని జరిగినా తీవ్ర పరిణామాలు దాపురిస్తాయి దానికి ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది ముఖ్యమంత్రి. హోం మంత్రి దళితులపై జరిగిన అక్రమ దౌర్జన్య పోలీసుదుర్యోధనపై వివరణ ఇవ్వాలి, రాజీనామా కోరాలి

కె.వ

జీవనసమరంలో... కమల

జెయిలీ సీరియల్

కె. నిర్మల

(గత సంచిక తరువాయి)

24 కడుపు రోపంతో తలెత్తింది. "మన పెళ్ళికి ముందు నాకో కొడుకు ఉన్నాడనీ, వాడు తండ్రి ప్రేమకై తపించిపోతున్నాడనీ తెలిసే మీద నన్ను పెళ్ళాడటానికి ముందుకొచ్చారు. ఆ పసివాడి దౌర్భాగ్యం నెత్తికెత్తుకున్నారు. వాడి భవిష్యత్తు వాడిపోవడం, వాడి పెంపకం అన్నీ మీదేనన్నారు. ఆనాడు నిస్వార్థమేనయ్యా! గాలికి కొట్టుకుపోయ్యాయా! నీటిమీద రాతలయ్యాయా! అవన్నీ కలలబొట్టి కరగిపోనా! అవన్నీ మీ నిర్ణయం ఈనాడు పసివాడికి పలుపనీకూడా లేకుండా ఎందుకు చేస్తోంది?"

రోహిత్ భుజాలెగరేశాడు, సమాధానమేమీ ఇవ్వకుండా.

రోహిత్ నిర్లక్ష్యం, ఆ మౌనం, ఆ వర్క్ అగ్నిలో అజ్యంలోనిపిల్లుగా, ఆమె క్రోధాగ్నిని మరింత పెంచింది.

"ఏం, మాట్లాడరు! ఛీఛీ....ఎలువంటి మనిషి మీరు, మేకవన్నె పులివంటి వాడు. మీరు ఎంతో అపురూపమైన వ్యక్తిగా భావించాను. మీ సంస్కారపు మాసుగును గుర్తించలేకపోయ్యాను. నా ఒడ్డుమీద నాకున్న మమకారాన్ని, అరాటాన్ని గ్రహించి, ఆ మార్గంలోనే ముందుకు పోగాడు మీరు. నన్ను మాటలతో వంచించి, మోసంతో జయించాడు, అందమైన అబద్ధాలతో, నా కొడుకుమీద కపటపు ప్రేమతో నా మనస్సును కరిగించాడు, నా స్థిరమైన నిర్ణయాన్ని కదలించేసాడు. వాడు నా కన్నబిడ్డ. నేను నవ మాసాలూ మోసి, కని, వాడిమీద ఎన్నెన్నో ఆశలు పెట్టుకుని పెంచుకున్నాను, తండ్రి లేని ఆ బిడ్డమీదే నా సంతప్రాణాలు నలుపుకున్నాను, కానీ మీరేంచేసారు! బలవంతంగా మా జీవితాల్లోకి ప్రవేశించాడు, మీ సౌకర్యంలో వాడిని ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలన్న ధ్యేయంతోనే. మిమ్మల్ని నా జీవితంలోకి రానిచ్చాను. కానీ, ఇప్పుడేమయిందీ! లోకులేదో అంటున్నారనీ, అనుకుంటున్నారనీ ఆ పసివాడికి కాదంటారా! మీకిది న్యాయమేనా! అదం కురం తెలియని ఆ పసివాడు మీ జీవితానికి ఏ అన్యాయం చెయ్యలేదే...వాడి పసిమనస్సును మీ చర్యలతో తీవ్రంగా గాయపరుస్తూ వాడి హృదయాన్ని కల్లోలంచేసారు. బాల్యంలోనే వాడికి తనవుట్టుకమీద, తనకన్న తల్లిమీద ఏహ్యభావం కలిగిందాడు. ఎవడు! మీద, మీతోటివాడు, మీ వెనుకనున్న లోకం నేను ఏకాకినన్న భావన, నన్నెవ్వరూ ఆదరించరు, అన్న ఆక్రోదన నేనెవ్వరికీ అక్కరలేదన్న అభిప్రాయం నిన్నూ మనస్సులో గాఢంగా నాటుకుపోయింది. ఎవరో మనుకున్నా నేను రెక్కలెత్తుకునా నిన్నూ, మన్నూ బతికిద్దామే, నేనసలు తండ్రివేరా... అని కోరారా మీరు ఒక్కమాట అనివుంటే ఆ పసివాడు, ఈ ఇల్లొంచి వెళ్ళిపోతా అన్న ఆలోచనను పెంచుకునేవాడా! ఆ పసివాడి మనస్సుకు తగిలిన గాయం వాడికి మనసట్ల విరక్తినీ, ద్వేషాన్నీ పెంచింది. మీకు నన్ను పెళ్ళాడాలనీ, వాడిన్న భార్యతను స్వీకరించినట్లు నటించారేకానీ...వాడిమీద మీకు ఆప్యాయతలేదు. డబ్బు పంచింది వాడిని దూరంగానే ఉంచేసారు. వాడు మాటాళ్ళదగ్గర పెరగటంతో, మీరు వాడి ఉనికినే విస్మరించేసారు. తన్నపసరి పరిస్థితుల్లో వాడిని మీ ఇంటికి తీసుకురావలసి వచ్చింది పాపం! అసహజమయిన మీ ప్రవర్తన, దానికోసం వాడి రూపంవల్ల లోకులదృష్టిలో వాడు కేలికయ్యాడు. మీ మనస్సు, మీ నడవడే మీకు చూసుకున్నాడు కానీ ఆ పసివాడి మనస్సెంత క్రుంగిపోతోందో, వాడి గుండె కిక్కిరిసిపోతోందో, తన బ్రతుకును వాడింత అసహ్యించుకుంటున్నాడో ఒక్కసారి...కేవలం ఒక్కసారయినా మీరు ఆలోచించగలిగారా! తల్లి మనస్సును అణచలేమ, భార్యస్థానాన్ని అతిక్రమించలేమ. ఇప్పుడు నేనేం చెయ్యాలి? ఎవరికి న్యాయంచెయ్యాలి భగవాన్! ఈ ఇద్దరిమధ్య నుడుజరతికుతున్న నుడిగుండముంది ఆకాశాన్నంటేపెద్దగోడ ఏర్పడిపోయింది. రోజుకి పెద్ద అగాధమౌతోంది. వీరిద్దరూ ఇక ఒకరికొకరు చేరువ కాలేరు. ఆ పసిమనస్సు విరక్తితో, ఈ పెద్ద మనస్సు విముఖతతో దూరమయ్యారు. ఈ ఇద్దరిలో నేనెవరిని దూరంచేసుకోగలను? ఇద్దరినీ ఎలా కలపగలను? రెండుచేతులతో తల రాసుకుంటూ, నిద్రిదానిలా విలపించసాగింది కరుణ. కుమ్రదికొంటాల్లా, భార్యకోసంఒప్పొంగిపోతూంటే, ఉపశమనానికి ఊరటవాక్యాలు పలుకగలిగోగా, విముఖంగా విక్రమించాడు రోహిత్.

* * *

"ఏయ్ నీకెంత తలదిరుగు! బూట్లు పాలిష్ చెయ్యకుండా, చెయ్యకుండా దౌర్భాగ్యం మనం వేసుకని కలకలకాలేం!" దర్పంగా అన్నది అపర్ణ.

అర్చిత ముద్దుముద్దుగా అన్నది. "అన్నయ్యా! అక్కయ్య చేసుకోగలదు మరి పీకెందుకు చెప్పటం! దానికి పొగడుతదూ!"

చెల్లెలిని అప్యాయంగా దగ్గరకు తీసుకున్నాడు శంకర్.

"అర్చితా! అక్కమీద కోపంవద్దు. మనకవసలు కోపమే వుండదు కదమ్మా! అక్కా గయ్యాళి, అంతే పోన్లేమ్మా అక్క కాస్తెంటుకు వెళ్ళే టయిమయిందిగా. నేను పాలిష్ చేసి ఇచ్చేస్తాను," అన్నాడు.

శంకర్ అపర్ణ షూ చేతులోకి తీసుకున్నాడు.

బూటుకు పాలిష్ పట్టింది, బ్రష్‌తో దుద్దుపొగాడు.

అపర్ణ చిందులు తొక్కుతుంటూ, అక్కడకువచ్చి, విముఖంగా శంకర్ చేతిలోని బూటు బ్రష్ లాగేసింది.

ఆ రెండింటినీ నేలకేసి కొట్టింది.

"నేను గయ్యాళినా? నన్నేమన్నా అన్నావంటే మా డాడీతో చెప్తాను, తెలిసిందా! కొంత అన్నయ్యలాగా నామీద అధికారం చేసావంటే ఊరుకోను.

నువ్వసలు మా అబ్బాయివి కావంట తెలుసా! మీ నాన్న వచ్చిపోతే మా డాడీ పోన్లేపాపం అని జాలిపడి మా ఇంటికి తెచ్చాడుట. నువ్వంటే మా డాడీకి అసలు ఇష్టమేలేదు. అసలు...నిన్ను ఇంట్లోనే ఉంచుకోరట. నీ మూలంగానే మా డాడీని చూసి అందరూ నవ్వుతున్నారట. అంతేకాదు, మమ్మీ, డాడీకూడా నీ మూలంగానే పోట్లాడుకుంటున్నారట. మా డాడీ మూర్తి అంకుల్‌తో చెప్పాంటే నేను చిన్నమగా!" ఉగ్రోపంగా అన్నది అపర్ణ. "ఇదుగో, ఇంక నన్నేమన్నా అన్నావంటే, డాడీతో చెప్పి ఇప్పుడే బయటకు నెట్టేస్తాను."

అప్పుడే అటుగా వచ్చిన కరుణ చెవుల్లో కూరురిమాటలు పడ్డాయి.

"అర్చనా! నోర్మూయ్. మరోసారి మాట్లాడావంటే పళ్ళు రాలకొడ్తాను. అసభ్యపు మాటలు మాట్లాడి, అన్నయ్యను ఎదిరించావంటే, నీ ప్రాణం తీస్తాను, జాగ్రత్త" ఆవేశంగా అరిచింది కరుణ.

తల్లి ఆగ్రహానికి జంకిన అపర్ణ, ఇక మాట పలకలేదు.

కరుణ తిరిగి చూసేలప్పటికి, చిన్నా అక్కడలేడు.

ఆమె అంతరంగం బాధతో, వేదనతో అస్తవ్యస్తమయిపోయింది.

* * *

రోహిత్‌కూ, శంకర్‌కూ మధ్య దూరం ఏర్పడిపోయింది.

భర్తకూ, కొడుకుకూ మధ్యగల విముఖతను దూరంచేసి, కారిద్దరిమధ్యా సౌమ్య హృదయం పెంపొందించాలని ఆశపడుతున్నది కరుణ.

కాలక్రమేణా పరిస్థితులు దక్కబడుతాయనీ, వారి మానసిక అశాంతి, ఈ కల్లోలం దూరమవుతుందనీ తలచింది.

తండ్రీ కొడుకులు మానసికంగా చేరువ కావటానికి తాను కారణ్రయ పడుతూ, ఎన్నెన్నో ప్రయత్నాలు చేయసాగిందామె.

రోహిత్ ఆఫీసులో క్రొత్తగా చేరిన అతని కొలీగ్ ఒకరోజు వారింటికివచ్చారు.

ఆ సమయంలో శంకర్ అక్కడే వున్నారు.

(ఇంకా వుంది)

జైళ్లలో కుటీర పరిశ్రమల స్థాపనకు సూచన

అనంతపురం, అక్టోబరు 15: ప్రభుత్వం జైళ్ళ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా, జైళ్ళలో కుటీర పరిశ్రమల వంటివి స్థాపించి, తద్వారా విడుదలైన ఖైదీలు తమకాళ్ళపై తాము నిలబడేట్లు చేయవలసిన అవసరం వుందని అనంతపురం జిల్లా న్యాయమూర్తి శ్రీ జయరామిరెడ్డి అన్నారు.

ఖైదీల సంక్షేమ దినం నాడు అనంతపురం జైలులో ఆయనప్రసంగిస్తూ వ్యక్తిగత పరిస్థితులను నేరం చేస్తాయని, సమాజం మారినప్పుడే ఖైదీల అభిప్రాయం మారుతుందని అన్నారు.

నేర ప్రవృత్తికి మాదకద్రవ్యాలు, మద్యపానీయపుకూడా కారణాలవుతాయని శ్రీ రెడ్డి చెప్పారు. వాగనుపడిన, జరిగినదానికి పశ్చాత్తాప పడవలసిన అవసరంవుందని ఖైదీలకు ఆయన ఉద్బోధించారు.

పొరపాటుచేసిన వ్యక్తిని అంతంచేయరాదని, వారిని పరిదిద్ది సమాజ ధాస్యాములుగా మలచాలని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్. పి. శ్రీ హరి అన్నారు. పెరోల్‌లో వుండగానే తమ దృక్పథాన్ని సవరించుకుని పర్యవసానం బయట ప్రవర్తనలోకి అడుగు పెట్టాలని ఆయన ఖైదీలకుహితవు చెప్పారు.

ఖైదీలలో ఒకరైన కరుణాకరన్ మాట్లాడుతూ చేసిన నేరానికి పశ్చాత్తాపపడి తిరిగి నేరం చేయకుండా ప్రతిజ్ఞ చేయాలని లోటి వారికి చెప్పారు. అనేక మంది తప్పుడు సాక్ష్యాల కారణంగా జీవితాలు బలవుతున్నారని, మాడుతున్న పరిస్థితులను దృష్టిలో వుంచుకొని ఖైదీల ప్రయోజనార్థం 14 సంవత్సరాల శిక్షను 5 లేక 10 సంవత్సరాలకు లగ్గించాలని కరుణాకరన్ కోరారు.

వివిధ పోటీలలో విజేతలకు శ్రీమతి దయాకర రావు బహుమతులందించారు. సమాచార, పౌర సంబంధాల శాఖ వారు సంగీత, నాటక కార్యక్రమాలు, దేశభక్తిగీతాలపై చిత్రప్రదర్శన ఏర్పాటు చేశారు.

కలెక్టరు ఉత్తర్వు ఏమైంది?

తన్నే కొత్తపల్లి సమితి భానుకోట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీ పి. జి. వి. రమణను వెంకటంపల్లి ప్రాథమికోన్నతపాఠశాలకు బదిలీచేస్తూ కలెక్టరు జారీ చేసిన ఉత్తర్వులను సమితి బి. డి. ఓ. 15 రోజులైనా అమలుపరచక పోవడం ఆశ్చర్యకరంగా వుందని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ జిల్లా కార్యదర్శి శ్రీ జలీల్ అన్నారు.

ఈ బదిలీ నెపుక తరచు అయినయిలా వివరించారు. శ్రీ రమణను వెంకటంపల్లె నుండి విస్కారణంగా కక్ష పాదింపు దుర్యోగా భానుకోటకు గతంలో బదిలీ చేశారు. ఆయన దాఖలు చేసుకున్న రివ్యూ పిటిషను పరిశీలించిన కమిటీ అక్రమ బదిలీని సవరించి పూర్వస్థానమైన వెంకటంపల్లెకు పంపాలని ఆదేశించింది. ఆ ఆదేశాను కలెక్టరు జారీచేశారు.

ఆ మేరకు సమితి బి. డి. ఓ. శ్రీ రమణను రిలీవు చేస్తూ, మరొకరిని నియమించేవరకు భానుకోటలోనే కొనసాగాలని ఆదేశించారు. ఈ ఆదేశాలిచ్చి 15 రోజులైనా ఎవరినీ ఆ స్థానంలో నియమించక పోవటంవల్ల శ్రీ రమణ భానుకోటలోనే పుండవలసి వచ్చింది.

జిల్లా కలెక్టరు జోక్యంచేసుకుని శ్రీ రమణను వెంటనే వెంకటంపల్లెసంపాలని శ్రీ జలీల్ కోరారు.

ఎస్. కె. యూనివర్సిటీ సెనేట్ సభ్యులు

శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయ సెనేటుకు పెద్దాపురం సభ్యులుగా కింగనమల శాసనసభ్యుడు శ్రీ కె. అయ్యారాం, వెనుకటిలో తుగుమల సభ్యులుగా కడప శాసనసభ్యుడు శ్రీ సి. రామచంద్రయ్య, ఇతర సభ్యులుగా శాసన సభ్యులు శ్రీ సి. అబ్దుల్ రసూల్, శ్రీ ఆర్. నారాయణరెడ్డి, శ్రీ ఎస్. రామకృష్ణ ఎన్నికయ్యారని రిటర్నింగ్ అధికారి శ్రీ వి. హనుమంతప్ప ప్రకటించారు. (క)

కె.బాబూరావు, బాలయ్య, కె.ఆర్. విజయ, వాకా పాండురంగారావు, ధనకోటేశ్వరరావు

"జగన్మాత" షూటింగ్ ప్రారంభం

సత్యా స్టూడియోస్‌లోని సెంటిమెంట్‌లో "జగన్మాత" చిత్రంకోసం వైభవంగా కైలాసం సెట్టును కళా దర్శకుడు మదర వల్లి నాగేశ్వరరావు రూపొందించారు. యీ సెట్ నిర్మాణానికి దాదాపు 2లక్షలు వ్యయం అయివుండొచ్చునని అంచనా.

విజయమాదురీ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న భక్తి రసాత్మక చిత్రం "జగన్మాత" అక్టోబర్ 31 ఉదయం 10 గంటలకు సత్యా స్టూడియోలో షూటింగ్ ప్రారంభమైంది. స్టూడియోలో పనిచేస్తున్న కార్మికుడు ముదగేశన్ తొలి కాపును కె. ఆర్. విజయ బాలయ్యంపై యివ్వగా చిత్రం పి.నాన్నయ్యర్ కాకా పాండురంగారావు కెమెరా స్విచాన్ చేసారు.

సినిమా వార్తలు

"మహేశ్వరీ అనంతానికి కారణం ఏమిటో" అని శివుడిగా నటిస్తున్న బాలయ్య అడగడంతో— "నా తరువాతి తీర్థయాత్రలో రెండో భాగం జయ, పరంగా పరిసమాప్తమయింది" అని కె.ఆర్. విజయ అనడాన్ని తొలి షాట్‌గా దర్శకులు దనకోటేశ్వరరావు చిత్రీకరించారు. ఈ భక్తి రసాత్మక చిత్రంలో కె. ఆర్. విజయ, రాజ్యలక్ష్మి, రావు, దూళిపాళ, సత్యేంద్రకుమార్, పాకిరంగారావు, పారది, బాలయ్య, జి. వి. జి. ముఖ్య పాత్రధారులు

సముద్రాల జూనియర్, విద్వాన్ కణ్ణన్ శ్రీ పంథాలను రివర్తరంగా సమకూర్చిన యీ చిత్రానికి పి.నారాయణరెడ్డి, వేటూరి జి.కె.వెంకటేష్, ఆర్.నాగేశ్వరరావు, కుదువల్లి, అంకిరెడ్డి ముఖ్య పాంకేతికవర్గం. నిర్మాతలు-యం.గంగులు కామన బాబూరావు. కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం-దనకోటేశ్వరరావు.

జగన్

నా సమస్య...

రవాణా సమస్య

నేను సామాన్య కుటుంబీకుడను. నా గ్రామము కొల్లూరు. తెనాలికి 20 కి.మీ. రేపల్లెకు 26 కి.మీ. దూరమున ఉన్నది. మా గ్రామమునకు రైల్వేలైను 7 కి.మీ. దూరమున వేమూరు గ్రామముగుండా నడుచును.

మా కొల్లూరు గ్రామము మధ్యగా రోడ్డు తెనాలినుండి రేపల్లె పోవుటకు మరియు కొల్లూరు పెద్ద పట్టణ పోవుటకు పక్కా రోడ్డులు వున్నవి. రాష్ట్రములోని ఇతర కేంద్రము నుండి గాని, జిల్లానుండి గాని, చివరకు తెనాలినుండిగాని కొల్లూరు గ్రామము వస్తువులు తెచ్చుకొనుటకు "రవాణా సౌకర్యము" లేదు.

నిత్యావసర వస్తువులు, కాల్‌గ్యాస్ సిలిండర్లు, గృహ నిర్మాణమునకు సంబంధించిన కలప, సిమెంటు, ఇనుము, మొదలుగా గల వస్తువులు తెనాలిలో కరీదు చేసి కొల్లూరు తెచ్చుకొనుటకు "రవాణా సౌకర్యము" లేదు.

మా గ్రామమునుండి ఇతర కేంద్రములలో నివసించుచున్న కుటుంబ సభ్యులకు బియ్యము, పంచ్లు, అనరాలు మొదలగునవి పంపవలెనన్న పై "రవాణా సౌకర్యము" లేక ఎంతో ఇబ్బంది పడుచున్నది

—చెరుకూరి కృష్ణమూర్తి
కొల్లూరు

విద్యతో వ్యాపారం

"విద్య వినయేన శోభతే"

విద్య మానవునకు వినయాన్ని, శోభను చేకూర్చుతుంది. అంతేకాక విద్యవల్ల విజ్ఞానం పెరుగుతుంది. అయితే కేవలం విద్యవలనే విజ్ఞానం పెరుగుతుందని చెప్పలేము. మానవుడు విద్యద్వారా కొంత, సమాజంద్వారా కొంత విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారు.

పూర్వం విద్యావిధానం చాలా చక్కగా ఉండేది. అనాడు గురుకులాలు ఉండేవి. నాడు విద్యార్థులే గురువుల వద్దకు వెళ్ళి తమకు కావలసిన విద్యా, విజ్ఞానాల నభ్యసించి గురువులకు సేవ చేసేవారు.

కాని నేడు విద్య మార్కెట్‌లో బహిరంగంగా అమ్మబడుతుంది. దీని వలన ఆర్థికంగా వెనుకబడినవారు అనేక కష్టనష్టాలకు గురి అవుతున్నారు. అంతేకాక నేడు విద్యను అభ్యసించు అనేక మంది విద్యార్థులు ఉద్యోగముకోసమో, రేపు భవిష్యత్తులో రాబోయే కష్టనష్టాలకోసమో విద్యను అభ్యసించుచున్నారు. అనేకమంది విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ఇదే అభిప్రాయమున్నది. ఈ అభిప్రాయం తప్పు.

విద్య విజ్ఞానం కోసం, మానవుడు సమాజ స్థితిగతులు తెలుసుకొనుటకోసం నిర్దేశించబడినది. కాబట్టి నేటి విద్యార్థులలో, తల్లిదండ్రులలో ఉన్న ఈ అభిప్రాయాన్ని పోగొట్టాలి. వారిలో ఆ అభిప్రాయం పోగొట్టటమనేది "మనందరి సమస్య".

—కె. యస్. మూర్తి
మంగళగిరి

ఆంధ్రపత్రిక

కాబోయే నటీ నటులకి కొత్త శీర్షిక!

నాకూ సినిమాల్లో నటించాలని వుంది!

మందాకిని పేరు యిప్పుడు దేశమంతా మారుమ్రోగిపోతోంది! ప్రఖ్యాత నటుడు, నిర్మాత, దర్శకుడు రాజ్ పూర్ ఆ మాజిక్కాన్ని తెలుగులోకి తెచ్చారు. ఇలాగే ఎంతోమంది ప్రతిభ, అందచందాలు వున్నవారు మీలో చాలామంది వుండివుంటారు. వరిఅయిన అవకాశంలేక మీ ప్రతిభ మరుగునపడి వుండవచ్చు. మిమ్మల్ని తెలుగులోకి తేవడానికి "ఆంధ్రపత్రిక" ఓ చక్కని అవకాశం కల్పిస్తోంది. మీ ఫొటో, మీ అనుభవం వివరాలు క్లుప్తంగా పది మాటలలో పంపిస్తే ప్రతి శుక్రవారం "ఆంధ్రపత్రిక"లో ప్రచురిస్తాము దీనివల్ల మీరు తెలుగు సినిమా నిర్మాతల, దర్శకుల దృష్టిలో పడేవీలు ఏర్పడుతుంది. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాము. మీరు పాటించవలసిన నిబంధనలు :-

1. మీ పేరు, చిరునామా స్పష్టంగా తెలుగులో వ్రాయాలి.
2. నటనలో మీ అనుభవాన్ని వీలయినంత క్లుప్తంగా తెలుగులోనే వ్రాయాలి.
3. జతపరచవలసిన ఫొటో [బస్ట్] స్పష్టంగా వుండాలి. తెలుపు నలుపు ఫొటోలు మా తమే పంపాలి.
4. ఫొటో పంపే ప్రతికక్కరూ ఈ క్రింది కూపన్‌ను తప్పనిసరిగా జతపరచాలి. కూపన్ లేనివి పరిశీలి చబడవు
5. ప్రచురణ గురించి ఇతర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు ఫొటోలు తిప్పి పంపడానికి సొంత చిరునామాగల కవరును, సాంపులను జతపరచవలసివుంది లేనిపక్షంలో తిప్పి పంపడం సాధ్యపడదు.
6. ఫొటో, మీ వివరాలు మామూలు పోస్టులోనే పంపాలి ఎట్టి పరిస్థితులలోనూ రిజిస్టర్డ్ పోస్టులో పంపరాదు ఫొటోలు తిప్పి పంపడానికి వీలైన జాగ్రత్తలన్నీ తీసుకొనటం జరుగుతుంది. అయితే ఈ విషయంలో బాధ్యతమాత్రం ఆంధ్రపత్రిక స్వీకరించదు

ఫొటోలను ఈ క్రింది చిరునామాకు పంపాలి.

సంపాదకుడు,
ఆంధ్రపత్రిక,
14.14-21, మ. భార్గవరావు వీధి,
గాంధినగరం,
విజయవాడ-520 003

లేదా

సంపాదకుడు,
ఆంధ్రపత్రిక,
3-9-49,
బషీర్ బాగ్,
హైదరాబాద్ 500029

నాకూ సినిమాల్లో నటించాలని వుంది "ఆంధ్రపత్రిక" కూపన్

పేరు _____

చిరునామా _____

_____

పిన్‌కోడ్ _____

ఆంధ్రపత్రిక పాఠకులకి చక్కటి అవకాశం!

కళాభివేదిక

ఉచిత సమాచారం

తంతి తపాలాశాఖలో హైదరాబాద్‌లో పనిచేస్తున్న 24 సంవత్సరాల గుణవంతుడైన శెట్టిబలిజ యువకుడికి 19-22యేండ్ల మధ్య వయస్సు గల సద్గుణ సంపన్నురాలైన, పట్టభద్రురాలైన లేదా ప్రభుత్వోద్యోగం చేస్తున్నవధువు కావాలి. సంప్రదించండి. బాక్సు నెం. 2143. కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ-3

* * *

కర్నూలు ప్రయివేటు కాలేజీలో లెక్చరర్‌గా పనిచేయుచు నెలకు రూ 1100లు సంపాదిస్తూ 28 సం॥రు వయస్సుగల ఆదుపేల బ్రాహ్మణ భారద్వాజస గోత్ర వధువుకు అదే కులమునకు చెందిన సాంప్రదాయ కుటుంబమునకు చెందిన కవీనం గ్రాడ్యుయేటుఅయి ఉద్యోగి. వ్యాపారము చేయుచున్న 30 సం॥రు పైబడ్డ వయస్సుగల వధువు కావలెను. (కాళ పట్టింపులేదు) బాక్సునెం. 2144 కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ-3

* * *

హైదరాబాదులో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగివిదై రూ. 1100లు జీతం, ఎడుపు బి.కాం. 5-3 ఎత్తు 22సం॥ వయసు. వ్యగోత్రం శ్రీరిటల. నేనమామలగోత్రం పాపాశ. మంచి అందంగల వధువుకు అదే కులమునకు చెంది కేంద్ర లేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఎడువుంగు లేక దాదాపు రంగుగల వధువు కావలెను. బాక్సు నెం. 2145 కేరాఫ్ ఆంధ్రపత్రిక విజయవాడ-3

* * *

36 సంవత్సరములు వయసు. 5' 6" పొడవు ఆంధ్రవైదిక వెలనాడు హరితస గోత్ర బ్రాహ్మణ వధువుకు బ్రాహ్మణ వధువు కావలయును. కట్నం అక్కర లేదు ఉద్యోగము చేయుటకగలిగిన బాడు కావి వ్యాపారము చేయుటకగలిగినవారు కావి అయివుండవలెను. బాక్సునెం-2146 కేరాఫ్ ఆంధ్రపత్రిక. విజయవాడ-3.

* * *

ఎస్. ఎస్. సి. వరకు చదివి స్టేట్ బ్యాంకులో సెక్యూరిటీ సూపర్‌వైజరుగా పనిచేయుచున్న వైదీకి, కొండివ్యవగోత్ర వడుపకు 23 సం॥రోపు వైదీకి అందమైన వధువు కావలెను ఇల్లరికానికి సిద్ధము. బాక్సునెం-2147 కేరాఫ్ ఆంధ్రపత్రిక. విజయవాడ-3

* * *

ఏలూరు జిల్లా నరసాపురమునకు చెందిన 6అ. 2 అం. పొడవైన. గ్రాడ్యుయేట్ అందమైన ఎత్తరి ధాయ గలిగిన భారద్వాజస గోత్రము అదుపేల యోగికాకాకు చెందిన. ఉన్నత బ్రాహ్మణ కుటుంబానికి చెందిన యువకునకు అదేకులానికి, కులానికి చెందిన 10వ తరగతి. ఇంటర్ వరకు చదివిన అందమయిన బ్రాహ్మణ వధువు కావలయును. యువకుని స్థిరరాస్తులు సుమారు ఐదు లక్షలు వరకు ఉండును అవకాశగలవారు సంప్రదించగలరు బాక్సు నెం. 2148 కేరాఫ్ ఆంధ్రపత్రిక. విజయవాడ-3

* * *

స్టేట్‌బ్యాంక్ ఆఫ్‌ఇండియాలో క్లర్కుగా పనిచేస్తున్న ఎం.కామ్ 27 సం॥ల ఆర్వేద యోగి నరాశర గోత్ర వధువుకి అందమైన, పట్టభద్రురాలైన, 22-24 సం. వయసు 5'-2" ఎత్తుగల ఇంటి పనులలో దక్షతగల వధువు కావలెను. బాక్సు నెం. 2149 కేరాఫ్ ఆంధ్రపత్రిక. విజయవాడ.

* * *

ఎం.ఏ., బి.యిడి అయి టీచరుగా సంధ్యాలో పనిచేస్తున్న 34 సం॥ల విశ్వామిత్రగోత్రం. బ్రాహ్మణులు, 5'-2" ఎత్తుగల వధువుకు మంచి ఉద్యోగంలో స్థిరపడిన వధువు కావలెను. జాతకం పట్టింపు లేదు. బాక్సు నెం 2150, కేరాఫ్ ఆంధ్రపత్రిక. విజయవాడ-3.

* * *

వధువు:- విద్య బి.యస్.సి., వయస్సు 26 సం॥లు పొడవు 5'-6" గౌరవ కుటుంబమునకు చెందిన శిష్టకరణములు జాతీయ బ్యాంకులో క్యాషియరు సద్గుణ విశాలవక్షంగల్లా, అదే కులమునకు చెందిన వధువు 22సం॥లులోపు ఇంటికు తక్కువగాని విద్యావంతురాలైన. రూపు రేఖలు కలిగిన వధువు కావలెను బాక్సు నెం. 2151. కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ-3

* * *

వధువు: వయస్సు 19 సం॥లు. విద్య బి.ఏ. విద్యార్థిని భాయ: తెలుపు, రూపవతి, విశాఖపట్నం బాస్తవ్యులు. గౌరవ కుటుంబము. డాక్టర్, ఇంజనీరు, బాంకు ఆఫీసరు. లెక్చరర్ లేక మంచి ఉద్యోగ హోదాలో వుండిన అదే కులమునకు చెందిన వరుడు కావలెను. బాక్సు నెం. కేరాఫ్ 2152 ఆంధ్రపత్రిక, విజయవాడ-3

* * *

పోస్ట్‌గ్రాడ్యుయేట్ అయివుండి 5అ. 8 అం. ఎత్తు ఉండి, దాదాపు ధాయరంగు 24 సం॥ల వయస్సు కలిగిన అందమైన వైదిక బ్రాహ్మణ యువతికి అదే కులానికి చెంది ఉద్యోగము చేయుచున్న అందమైన వరుడు కావలెను. కాళ పట్టింపులేదు ఫోటో, వివరాలతో సంప్రదించండి. బాక్సు నెం. 2153. ఆంధ్రపత్రిక విజయవాడ-3

* * *

28 సం. ఎత్తు 5అ 8అం., బి కాం., పెద్ద హయ్యర్ తెలుపురంగు. గోత్రం ప్రతిక్షబ్రహ్మ. తూర్పుదేశీయ విశ్వ బ్రాహ్మణులు సరిపడు విద్యుత్రూపాయలు అదాయంగల వరునికి ఇంటర్. గ్రాడ్యుయేట్ అయి. 5అ-2అం., ఎత్తు గల తెలుపు పనిమీద రంగు వున్నతి కుటుంబమునకు చెందిన వధువు కావలెను. బాక్సు నెం. 2154. కేరాఫ్ ఆంధ్రపత్రిక. విజయవాడ-3

* * *

19 సం. 5అ. 2అం. ఎత్తు. పదవ తరగతి చదివిన తూర్పుదేశీయ విశ్వ బ్రాహ్మణులు. ప్రతిక్ష బ్రాహ్మణ గోత్ర వధువుకు గ్రాడ్యుయేట్. బ్యాంకు (ఎకౌంట్స్ ఉద్యోగి). 26 సం వయసు గల 5అ. 5అం. ఎత్తు సత్రవస్త్రవాగల వరుడు కావలెను. బాక్సు నెం. 2155 కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ-3.

* * *

17 సం. ఎత్తు 5'-2" ఇంటర్ వరకు చదివిన, తెలుపు రాయగల తూర్పుదేశీయ విశ్వ బ్రాహ్మణ ప్రతిక్ష బ్రాహ్మణ గోత్ర వధువుకు గ్రాడ్యుయేట్, బ్యాంకు, ఎకౌంట్స్ ఉద్యోగియై 24 సం॥ల వయసు గల 5'5" ఎత్తుగల వరునికావలెను. బాక్సు నెం. 2156. కేరాఫ్ ఆంధ్రపత్రిక విజయవాడ 3

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

No. MAS/136 of 1985

ఈ దిగువ తెలియపర్చిన పనికి సీలు వేసిన టెండర్లను డివిజనల్ రైల్వే మేనేజరు, పర్చేస్, దక్షిణరైల్వే, మద్రాస్ డివిజన్, మద్రాస్—600003 వారిచే తేది 4-11-85 సా. 3.00 గంటలవరకు స్వీకరించి, అదేరోజు సా. 3-30 గంటలకు తెరవబడును.

క్ర. నెం.	పని పేరు	కాంట్రాక్టుయొక్క సుమారు విలువ నగదుగా	ధరావతు సొమ్ము డిపాజిట్
1.	వార్ట్ ఈస్ట్‌లైను-మద్రాసు-గూడూరు సెక్షన్: ఎమ్రతమవున్న పాత గర్డర్లను తొలగించి, అర్ ఎస్ ఎస్ జాబ్‌తో కొత్తవి వేయుట. i) 60 ఎం ఎం సైజు రాతి కంకరను పేకరించి దొంతరసత్రం స్టేషను యార్డులో సరిపరాచేసి లాడ్లు పేర్చి, ఎంతెన అప్రోచ్‌లలో కంకరను పద్దురాటు చేయుట. మరియు ii) రోడ్ మూరమ్ సేకరించి, వరదరాచేసి, లాడ్లు పేర్చి. బ్రిడ్జి అప్రోచులలో పద్దురాటు చేయుట మరియు ట్రాకు పైకి డంప్ చేయుట.	రూ. 578500	రూ. 14.00

2 పర్మిట్ కొండరు పారములను డివిజనల్ రైల్వే మేనేజరు, పర్చేస్, దక్షిణరైల్వే, మద్రాస్ డివిజన్, మద్రాస్—600003 వారి కార్యాలయము నుండి పొందవలెను. ఇందువిమిత్తం ఒక్కొక్క కొండరు పారం ఖరీదు రూ. 5.25 (ఐదురూపాయల ఇరవై అయిదు పైసలు మాత్రం) సీనియర్ డివిజనల్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాస్ వారికి లేదా దక్షిణరైల్వేలోని ఏ స్టేషను మాస్టరు పైనూ చెల్లింపు (నెట్సుబాత్సాత్ చెల్లు) నదరు రశీదును పై తెలిపిన కార్యాలయములో దాఖలు చేసుకొని పారములు పొందవచ్చును. కొండరుపారంకోసం చెల్లించిన పైకం ఎట్టి పరిస్థితులలోనూ తిరిగి యివ్వబడదు

గమనిక :— పోస్టుద్వారా కొండరు పారములు పొందదలచిన కొండరర్లు పై తెలిపిన కొండరుపారం ఖరీదుతోపాటు) అదనంగా రూ. 6/-లను రిజిస్ట్రేషను మరియు ఇతరఖర్చుల నిమిత్తం చెల్లించినయెడల, రిజిస్టర్డు పోస్టుద్వారా కొండరు దాఖలుచేట్లు సరవరా చేయబడును.

3 కొండరు పారములు బదలీలకు మార్చుకొనరాదు.

4. కొండరు పారములు తేది 1-11-85 పాయంత్రం 3.00 గంటల తర్వాత వారిచేయబడవు.

డివిజనల్ రైల్వే మేనేజరు,

పర్చేస్ / మద్రాస్.

Pub 4/I/M/347/dt. 8.10.85

భూ సేకరణ ప్రకటన

ప్రభుత్వ మెమో నెం.1071/టి.జి పి. II/85-1, తేది: 30-9-85

5-ఎ పారము

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన సుమారు 18.01 ఎకరాల విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బ్రహ్మపాగర్ ఎడమ కాల్వ త్రవ్వు నిమిత్తం అవసరమై ఉంది. భూ సేకరణ చట్టంలో 3, 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక ఉపకలెక్టరు, భూసేకరణ, తెలుగుగంగ ప్రాజెక్టు, బద్వేలుమను నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వులను జారీ చేయవలసిందిగా ఆదేశించడమయిందని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుగారు ఆ చట్టంలోని 6 వ విభాగం క్రింద ఇందు మూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు (1),(2)వ ఉపవిభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుగారు, ఆ చట్టంలోని 9వ విభాగపు (1)వ ఉపవిభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట/ కలకణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును ప్రత్యేక ఉపకలెక్టరు, భూసేకరణ, తెలుగుగంగ ప్రాజెక్టు, బద్వేలువారి కార్యాలయములో ఉంచడమయింది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కడప — మండలము : బ్రహ్మంగారి మఠం

గ్రామము : పోమిరెడ్డిపల్లె — రీస్ నెం. : I

పట్టాలేక మాగాణి	సర్వే నెంబరు	పట్టాదారు పేరు / అనుభవదారు పేరు	విస్తీర్ణము ఎ. సెం.
1	2	3	4
మెట్ట	1-1	పోలు అంకయ్య, పోలిరెడ్డి / పోలిరెడ్డి	4.90
మెట్ట	26-2ఎ	పోలు చెంతయ్య, సుబ్బమ్మ, రామిరెడ్డి లక్ష్మిరెడ్డి, రమురామిరెడ్డి, సుబ్బిరెడ్డి / పోలు ఎరికల రెడ్డి, పోలు లక్ష్మిరెడ్డి పోలు పాపిరెడ్డి, పోలు పుల్లయ్య పోలు ఓబులమ్మ, పోలు అబ్బిరెడ్డి పోలు పంచెయ్య, పోలు సుబ్బమ్మ	0.69
మెట్ట	28.1	పోలు చెన్నయ్య, అంకిరెడ్డి, రామిరెడ్డి / పోలు చంటి సుబ్బమ్మ, పోలు అబ్బిరెడ్డి పోలు లక్ష్మిరెడ్డి, పోలు ఎరికలరెడ్డి	2-35
మెట్ట	29.2	పోలు అబ్బిరెడ్డి / పోలు అబ్బిరెడ్డి	2 84
మెట్ట	31.2	అంకిరెడ్డివల్లె రామిరెడ్డి / అంకిరెడ్డివల్లె పెద్ద ఓబుళరెడ్డి ఓబుళరెడ్డి, లక్ష్మిరెడ్డి	1.83
మెట్ట	32-2	అంకిరెడ్డివల్లె మల్లారెడ్డి ఎరికలరెడ్డి " పుల్కిరెడ్డి / అంకిరెడ్డివల్లె పెద్ద ఓబుళరెడ్డి ఓబుళరెడ్డి, లక్ష్మిరెడ్డి	2-70
మెట్ట	33.1	అంకిరెడ్డివల్లె మల్లారెడ్డి ఎరికలరెడ్డి " పుల్కిరెడ్డి / అంకిరెడ్డివల్లె పెద్ద ఓబుళరెడ్డి ఓబుళరెడ్డి, లక్ష్మిరెడ్డి	2-80
		మొత్తం,	18-01

(సం.) కె. కృష్ణయ్య,

ప్రభుత్వ సహాయ కార్యదర్శి

వార్తా కదంబం

18న చీరాలలో శ్రీ కళాకి సన్మానం: పికెటింగ్?

చీరాల, అక్టోబర్ 15 : ఈనెల 18న పురపాలక శాఖ మంత్రి శ్రీ కళా వెంకట్రావుకి పౌరసన్మానం జరిపే సందర్భంలో పట్టణ రోడ్లు అధ్వాన్న పరిస్థితిని, ఆపరిస్థితిని మంత్రిదృష్టికి తెచ్చేందుకు పట్టణ పౌరులలో పికెటింగు, రోడ్డు రోకో వంటి కార్యక్రమాలను చేపడతామని మునిసిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష సభ్యుడు శ్రీ పిట్టల సుబ్బారావు అన్నారు. మునిసిపల్ చైర్మన్ శ్రీ తుర్లపాటి వెంకటప్పయ్య అధ్యక్షతనజరిగిన అత్యవసరం సమావేశంలో మంత్రికి పౌరసన్మానం జరపదలిచితే తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు సభ్యుడు పై విధంగా తెలియజేశాడు. వైస్‌చైర్మన్ తాన్‌స్టాట్యుటరీ కమిటీలను చైర్మన్ ఎంపిక చేయని విషయం కూడా మంత్రి దృష్టికి తెస్తామని శ్రీ రోశయ్య అన్నారు.

చీరాల పీడులు వస్త్ర పరిశ్రమకి తోడు హోజరీ పరిశ్రమ పోస్తున్న మురికినీరు తాగి ప్రజారోగ్యానికి భంగం వాటిల్లే విధంగా దుర్వాసన, దోమలు, వందలతో అత్యంత అసహ్యకరంగా తయారయ్యాయని, రోడ్లపై గుంటలేర్పడి నడవడానికి వీలు లేకపోతున్నదని, పుట్‌పాత్‌లు ఆక్రమణంతో నిండి బురదలోనే నడవవలసి వస్తున్నదని సభ్యులు ఆరోపించారు. రైల్వే స్టేషనులోను, ఆర్. అండ్ బి. వారి రోడ్లూ మురికినీటి గుంటలతో నిండివున్నాయనీ, ఎడతి పార్టు మెంట్సు వారు వాటి విషయంలో పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నందున ప్రజారోగ్యదృష్ట్యా మునిసిపాలిటీవారు శాశ్వతమైన మరమత్తులను చేపట్టవలసిందులకు తీర్మానించారు. ఒకప్పుడు ప్రతిపక్ష సభ్యుడుగా ఉండి అన్నటి ప్రాధాన్యత చీరాలను ఏమీ అభివృద్ధిపరచలేదని దుయ్యబట్టిన శ్రీ చంద్రమౌళి ప్రస్తుతం అధికారపార్టీలో ఉండికూడ మరింత దిగజారిన పట్టణ పరిస్థితికి ఏమీ చేయలేకపోతున్నారని శ్రీ రోశయ్య విమర్శించారు. చీరాల మునిసిపల్ కౌంసిలర్ల సంఘం ఎం.ఎల్.ఏ. గారు సమావేశం దృష్టికి తేగా గాంధీ కాంప్లెక్సు మార్కెట్టు షాపులకు ప్రక్కనఉన్న షాపులలో సమానంగా టాక్సేషన్ సమాలు చేయాలనిగోరే తమకు విధులకొరత ఉందిలోదని శ్రీ రోశయ్య నూచించారు. ఒకకోటియాభైలక్షల ఖర్చుతోగల డ్రైనేజి నిర్మాణానికి ప్లానుకోసం 49వేల రూపాయలు ఖర్చుచేయుటకు కౌన్సిల్ తీర్మానించింది. (క)

కపిలేశ్వర పురంలో పాఠశాల భవనం

మంటాడ, అక్టోబరు15: తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పలు పథకాలు దేశ ఆర్థిక పరిస్థితి పురోభివృద్ధికి కారణమవుతున్నాయని కేంద్రంలోని మంత్రులు సహితం అంగీకరిస్తున్నారని పెడిమక్కల మండలంలోని కపిలేశ్వరపురంలో రూ. తొంభై వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన సమితి ప్రాథమిక పాఠశాల భవనంకు ప్రారంభోత్సవం జరిపిన విజయవాడ పార్లమెంటు సభ్యులు శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు తెలిపారు. కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థచే అవ రూపాయల ఖర్చుతో నిర్మించిన గ్రంథాలయ భవనంకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సుందర సత్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు. రు 60 వేల ఖర్చుతో నిర్మించిన ప్రాథమిక ఉర్దూ పాఠశాల భవనానికి స్థానిక కాసనసభ్యులు శ్రీ అన్నే బాబూరావు ప్రారంభోత్సవం చేశారు.

హరిజనవాడలో లక్షరూపాయలఖర్చుతో నిర్మించతలపెట్టిన కమ్యూనిటీ హాలుకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ సుందర సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. పుయ్యూరు సమితి బి.డి.వో శ్రీ కె. బ్రహ్మయ్య, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శ్రీ పెలగా వెంకటప్పయ్య మొదలగు అధికార అనధికార సభ్యులు అనేకమంది ఎంతో వ్యయప్రయాసలతో ఒకరోజుఇచ్చి కార్యక్రమములను చక్కగా నిర్వహించి చేసిన కపిలేశ్వరపురం గ్రామ సర్పంచ్ శ్రీ కొర్లిపర సత్యనారాయణ కృషిని అభినందించాడు. (క)

గుడివాడ పట్టణ కాంగ్రెస్ కమిటి

గుడివాడ, అక్టోబరు 15 : పట్టణ కాంగ్రెసు (ఐ) కమిటికి అధ్యక్షులు శ్రీ బోగాది సుబ్బారావు. గౌరవ అధ్యక్షులు శ్రీ పెద్దిబోయిన గాంధీ, ఉపాధ్యక్షులు పదర్ల అర్జునుడు, మారపనేని విద్యాసాగర్. ప్రధానకార్యదర్శి మహ్మద్ ఇబ్రహిం, ఉప కార్యదర్శులు వి. పిద్దిరాజులు, గామగుల వీరసేనాజీ లోయబోయ్, బోయిన వేణుగోపాలరావు, కోశాధికారి గౌరవర్తి గోపిరాజు నియమితులైనట్లు పట్టణ కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు శ్రీ బోగాది సుబ్బారావు తెలియజేశారు. (క)

పెదనందిపాడు మండల తె.దే. గ్రామకమిటీలు

పెదనందిపాడు, అక్టోబరు 15: పొన్నూరు ఉపాధ్యాయవర్గం, పెదనందిపాడు మండలంలో సుమారు 700 మంది క్రియాశీల సభ్యులుగానూ, 6000 మంది సాధారణ సభ్యులుగానూ తెలుగుదేశం పార్టీలో చేరారని మండలం ఎన్నికల నిర్వహణాధికారి శ్రీ వత్తిపాటి రాధాకృష్ణమూర్తి తెలియజేశారు.

మండలంలో 15 గ్రామాలలో ఎన్నికలు జరిపినట్లు ఎన్నికల నిర్వహణాధికారులు శ్రీ రాధాకృష్ణమూర్తి, కాజూరి కృష్ణారావులు తెలియజేశారు.

సందిగాము మండల కాంగ్రెసు కమిటి

సందిగాము, అక్టోబరు 15 : సందిగాము అగ్గయ్యపేట నియోజక వర్గాలకు మండల కాంగ్రెసు(ఐ) కమిటీలకు ఎన్నికలు జరిగాయని మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ ముత్కపాటి వెంకటేశ్వరరావు తెలిపారు.

సందిగాము మండల కాంగ్రెసు కమిటికి అధ్యక్షులుగా శ్రీ అవులహనుమంతరావు, కార్యదర్శిగా శ్రీ కామరాజుగడ్డ సాంబశివరావు. పట్టణ కమిటీకి శ్రీ యడవల్లి నారాయణరావు శ్రీ గాదెల నరసింహారావు ఎన్నికయ్యారు.

కంచికచర్ల మండలానికి అధ్యక్షులుగా శ్రీ కొటారి వీరయ్య, కార్యదర్శిగా శ్రీ షేక్ అబ్దుల్లా, పట్టణ కమిటికి శ్రీ దేవిరెడ్డి సత్యనారాయణ, శ్రీ అకుల చిన్న నరసింహారావు ఎన్నికయ్యారు.

వీరులపాడు మండలానికి అధ్యక్షులుగా శ్రీ వానిరెడ్డి అమరలింగేశ్వరరావు కార్యదర్శిగా శ్రీ బొమ్మిశెట్టి భాస్కరరావు. చందర్లపాడు మండలానికి శ్రీ మందడపు దశరథరామయ్య, శ్రీ కటారి సత్యనారాయణలు ఎన్నికయారు.

జగ్గయ్యపేట మండలానికి అధ్యక్షులుగా శ్రీ రాము బదిరి నారాయణ, కార్యదర్శిగా శ్రీ నూకల రంగాలు, పట్టణ కమిటికి శ్రీ పి. ప్రసాదరావు, శ్రీ పి. జగన్నాథరావు, ఏమంగలిప్రోలు మండలానికి శ్రీ కంచేటి గోపయ్య, శ్రీ కాకుమాను పిచ్చయ్య, వత్సవాయి మండల కమిటికి శ్రీ మల్లెల గాంధి, శ్రీ ఎం. రామచంద్రారెడ్డిలను ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. (క)

పొన్నూరులో యానాది సంఘ సమావేశం

పొన్నూరు అక్టోబరు 15: ఆంధ్రప్రదేశ్ యానాది సేవాసంఘ కార్యకర్తల సమావేశం ఇందిరానగర్ గిరిజనకాలనీ రాష్ట్రసంఘ అధ్యక్షులు శ్రీ నందూరి శ్రీరాములు అధ్యక్షతన జరిగింది.

సభలో గుంటూరు, నెల్లూరు, కృష్ణా, ప్రకాశం, చిత్తూరు, కడప అనంతపురం, విజయనగరం ఉభయ గోదావరి జిల్లాల నుండి 300మంది పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

గుంటూరుజిల్లాలో 1986 మార్చిలో రాజకీయ శిక్షణ ఏర్పాటుచేయుట, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను తమ సమస్యలకు పరిష్కారం కోరడమా సభలో తీర్మానించారు.

సంఘాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుటకు అధ్యక్షులు శ్రీ నందూరి శ్రీరాములు, ఉపాధ్యక్షులు శ్రీ దొంతి సుబ్బారావు, కార్యదర్శి శ్రీ గ్రంధిశాలు, శ్రీయుతులు ఏకొల్లు సుబ్బరాయయ్య, తుపాకులకొరి పూనూరు సుబ్బారావు, బొడ్డు రాజారావు, వలపల వెంకట నారాయణ, యూకపరి వనమాలు, కొమ్మి బోయయ్య, బూటగిరి కృష్ణమూర్తి వీరిని సభాసంఘంగా ఎన్నుకున్నట్లు శ్రీరాములు తెలిపారు. (క)

చర్మకారులకు దుకాణాలు

తెనాలి, అక్టోబరు 15 : స్థానిక ఆర్. టి. సి. బస్టాండువద్ద గల 130 అడుగుల స్థలంలోపాటు 61 వేలు ఖరీదు చేసే బంకులను 16 మంది చర్మకారులకు డిప్యూటీ కలెక్టర్ శ్రీ రాధా అందచేశారు. ఈ పద్దును జిల్లా సంక్షేమశాఖ తరలించగా, స్థలాన్ని స్థానిక మునిసిపాలిటీవారు ఉదారంగా ఇచ్చారు.

చర్మకారుల సంఘ అధినేత కార్యదర్శులు కోట రాజభూషణం, కొండేల ఆదాం ఎంతో కాలంనుండి కృషి చేయగా, మున్సిపల్ చైర్మన్ శ్రీ రాచి రవీంద్రనాథ్ అగ్రిమెంటుపై సంతకాలు చేయాలని కోరారు. సంఘానికి దుకాణాలు అందచేశారు. (క)

బందలాయిచెర్వు హత్యాప్రయత్నం కేసు కొట్టివేత

బందరు, అక్టోబరు 15: 'దివి తాలూకా బందలాయిచెర్వు గ్రామానికి చెందిన మాదివాడ లాజాతి తూనవరెడ్డి సత్యనారాయణలమీద అవమిగిడ్డ పోలీసు పెట్టిన హత్యాప్రయత్న నేరం దిలవు కాలేదని సాక్ష్యాధారాలు సరిగా లేవని' అసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ వి. వెంకట్రాయుడు నేరస్థులను కొట్టివేసి ముద్దాయిలు నిర్దోషులని 12న తీర్పు చెప్పారు.

84 జనవరి 16 మధ్యాహ్నం అవమిగిడ్డ బజాలలో మాదివాడి నాందారయ్యను, ముద్దాయిలు మారణాయుధాలతో కోటూరని ప్రాణక్యూపను ఆరోపించింది ప్రాసిక్యూషను పక్షాన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ టి. వి. సుబ్బారావు ముద్దాయిలు తరపున శ్రీ మక్కాల కృష్ణమూర్తి వాదించారు.

సర్కార్ ఆయిల్స్ నూతన కార్యాలయం

విజయవాడ, అక్టోబరు 15 : వీడర్ బ్యాటరీ కంటే అయిల్స్ డిస్ట్రిబ్యూటర్ అయిన సర్కార్ ఆయిల్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేసుకొన్న నూతన కార్యాలయ భవనానికి వీడర్ ఉత్పత్తిదారుల్లో వైస్‌చైర్మన్ ఆయిల్ కంపెనీ రీజనల్ మేనేజరు శ్రీ ఎం. సుందరేష్ ఆదివారం ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

సర్కార్ ఆయిల్స్ వ్యవస్థాపకుడు శ్రీ ఎం. రామచంద్రయ్యలు సమావేశానికి అధ్యక్షత వహించారు నగరంలోని పలువురు ప్రముఖులు ఈ కార్యాలయానికి హాజరై అభినందనలు తెలిపారు.

తుర్లపాటికి సన్మానం

పొన్నూరు, అక్టోబరు 15 : ప్రసిద్ధ నటుడు, సూపర్‌స్టార్ "కృష్ణదేవ" పొన్నూరు, విజయవాడలో తాలూకాలంతం వారి "ఉపన్యాస కేసరి" "వ్యాసవిద్యా విశారద" ప్రముఖ జర్నలిస్టు శ్రీ తుర్లపాటి కుటుంబరావు గౌరవార్థం ఏర్పాటుచేసిన సన్మానసభకు పండిత శ్రీ తాళ్ళూరి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

తొలుత శ్రీ వెదురుపర్తి శ్రీనివాస్ సభికులకు స్వాగతం తెలిపారు. అనంతరం శ్రీ తుర్లపాటివారికి సన్మానపత్రం సమర్పించారు.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చిట్టినేని వెంకటరావు శ్రీ తుర్లపాటివి తాలువతో సన్మానించారు.

ప్రజానటుడు కృష్ణ సూపర్‌స్టార్ మాత్రమేగాక సూపర్ డైరెక్టరుగా కృష్ణగారు రావాలని తాను ఆకాంక్షిస్తున్నానని అన్నారు. స్థానిక కృష్ణసేన సభ్యులు తనకు చేసిన సన్మానానికి శ్రీ తుర్లపాటి కృతజ్ఞతలు తెలిపారు.

సభలో శ్రీయుతులు చెడుకూరి సత్యనారాయణ, సన్నపనేని అన్నారావు అంపాటి చలపతిరావు, జానాల్ షేక్ అలీ అన్వారీ, తాలాది రవి, పి వి. రమణమూర్తి, యరసాని రామకృష్ణ ప్రభృతులు ప్రసంగించారు.

మంటాడ ఆలయంలో దసరా ఉత్సవాలు

మంటాడ, అక్టోబరు 15: స్థానిక వెంకటేశ్వర ఆలయంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర భక్తిమండలి వారి పొత్సహకారంతో దసరా సందర్భంగా శరన్నవ రాత్రోత్సవాలు పైభావోపేతంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజూ ఉ. 6 నుండి రాత్రి 8వరకు విశేష కార్యక్రమాలు నిర్వహించబడుతాయి.

భక్తిపంథా పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా ఆలయ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఆచార్యులు రామమోహనరావు, భక్తమండలి అధ్యక్షులు శ్రీ పొట్టి సత్యనారాయణ మండలి సభ్యులు శ్రీ పెనుగొండ బసవయ్య కోరుతున్నారు. (క)

దసరా ఉత్సవాలు

పొన్నూరు, అక్టోబరు 15 : స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ఈనెల 15 నుండి 23 వరకు జరుగుతాయని, యీ సందర్భంగా ప్రముఖులచే హరికథా కాలక్షేపాలు, భరతనాట్య కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ అలపాటి కోటేశ్వరరావు తెలియజేశారు.

నర్సరావుపేటలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిని 1899 ప్రాంతాలలో ప్రతిష్టించారు. ఈ దేవాలయం క్రింద పత్రం, ఇంకా కోదండరామ, వెంకటేశ్వర, గణపతి, సుందర హృదేశ్వర దేవాలయాలు, కళ్యాణ మండపాలు కలవు. ప్రస్తుతం అమ్మవారి దేవస్థానంలో చలువరాళ్ళు వేయిస్తున్నారని యీ కార్యక్రమానికి అందరూ సహకరించాలని దేవస్థానంవారు కోరుతున్నారు. (క)

గుంటూరులో దియేటర్‌కు అనుమతి నిరాకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు అక్టోబరు 15: శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో గల శ్రీ రాధాకృష్ణ సినిమాహాలుకు కొలబొడిగింపునకు నిరాకరిస్తూ ఇక్కడి సమవేశమైన దేవాలయపాలకవర్గ సభ్యులు తీర్మానించింది. సమావేశానికి ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పల్లపల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు

కొలత కాలపరిమితి పొడిగింపుతో సినిమాహాలును తక్షణం స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు దేవాలయ ప్రకారం తరలకు, పవిత్రతకు భంగం కలిగిస్తున్నందున సినిమాహాలుకు కొలకు ఇవ్వరాదని తీర్మానించారు.

కులంతర వివాహాలను ప్రోత్సహించేందుకు దేవాలయంలో కులాంతర వివాహం జరుపుకొనే దంపతులకు మూడు వస్త్రాలను బహూకరించాలని నిశ్చయించారు. శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి తగువర్యాదా తీసుకోవాలని నిర్ణయించారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 15 : ఇటీవల లక్నోను వెళ్ళినప్పుడు కారంచేడు సంఘటనను తిక్కుపచేసి చిత్రీకరించడానికి తాను ప్రయత్నం చేశానని అఖిల భారత దళిత పాంథర్స్ సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ ఆదుణ్ కాంబ్లే చేసిన ఆరోపణలు నిజం లేనివి తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ పి. ఉపేంద్ర పేర్కొన్నారు.

తాను, శ్రీ రామనరేష్‌యాదవ్, మరి కొందరు మాజీ ముఖ్యమంత్రులు పాల్గొన్న సమావేశంలో శ్రీ కాంబ్లే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేశారని. ఆప్పుడు తాను ఆధారాలున్నాయా అని అడిగితే లేవని చెప్పారనియనుతెలిపారు.

ఆరోపణలు చేసే ముందు కారంచేడు వచ్చి నిజనిర్ధారణ జరిపి వాస్తవాలు తెలుసుకోవాలని తాను కాంబ్లేను ఆహ్వానించానని ఆయన చెప్పారు. కారంచేడు సంఘటనను తెలుగుదేశ పార్టీతో సహా అన్ని పార్టీలు ఖండించడంలేదనీ తాను చెప్పానని, సంఘటన పెనుక ముఖ్యమంత్రి వియ్యాలబడి హస్తం వుందని చెప్పడం సరికాదని తాను అన్నానని ఆయనతెలిపారు.

డాక్టర్ వెంకటేశ్వరరావు తండ్రి ప్రమేయం సంఘటనవెనుక వుందని శ్రీ కాంబ్లే మళ్ళీ చెప్పగా ఆ విషయం దుష్ప్రచారం చేస్తే తాను రాజీనామా చేస్తానని సవాల్ చేసినట్లు శ్రీ ఉపేంద్ర తెలిపారు.

ఆ విషయం దుష్ప్రచారం చేయడానికి ఆయనదగ్గర ఆధారాలు వున్నాయా, అనలు ఆయన కారంచేడు వెళ్ళినప్పుడు ఈ విషయాలు మాట్లాడుతున్నారాలని శ్రీ ఉపేంద్ర ప్రశ్నించారు.

తప్పుడోవ నట్టించేవారి మాటలను శ్రీ కాంబ్లే నమ్ముతున్నారని. కారంచేడులో శ్రీ ఎన్. టి. ఆర్. ఇందులు లేరనే విషయం తాను ప్రస్తావించలేనే లేదని ఆయన తెలిపారు.

'కాంబ్లే ఆరోపణలో నిజంలేదు': ఉపేంద్ర

ప్రెస్ బిలు ప్రజాస్వామ్య వ్యతిరేకం

విజయవాడ, అక్టోబరు 15: పత్రికల నోరు నొక్కడానికి ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ నిబంధనలను సవరిస్తూ ప్రెస్ బిలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడం అవివేకపూర్వక ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని జయప్రకాష్ జనతాపార్టీ వ్యక్తం చేసింది.

ఉపాధ్యక్షులు శ్రీ పై. పి. హనుమంతరావు అధ్యక్షతన జె. పి. జన్మదినోత్సవ సభ జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కె. దివిన్ చంద్రప్రసాద్ స్వాగతం పలికారు.

రాష్ట్రంలో దాలాకాలం పాలించిన, ప్రస్తుతం పాలిస్తున్న పార్టీల వర్గ స్వభావం ఒకటేనని వాటి పాలనలో పేదలకు రక్షణలేదని పేర్కొంటూ, పై వర్గాలు సంపుటితమై అధికారాన్ని హస్తగతం చేసుకొన్నప్పుడే పాలక, శ్రమ, సామాజిక వ్యవస్థలు చేతూర్పుగలవని సమావేశంలో తీర్మానంలో పేర్కొన్నది.

ఇటీవల కేంద్రం ప్రకటించిన వ్యవసాయ ఉత్పత్తుల ధరలు ఏ విధంగాను రైతుకు గిట్టుబాటుగా లేవని సమావేశం వ్యక్తం చేసింది

డా దారపు లక్ష్మణరావు జె.పి. చిత్రానికి పూలమాల వేశారు.

కృష్ణాజిల్లా జె.పి. జనతాపార్టీ కన్వీనరుగా శ్రీ చింతా మల్లారావు, విజయవాడ నగరపార్టీ కన్వీనరుగా డా. లక్ష్మణరావు, జాయింట్ కన్వీనరుగా శ్రీ దేవినేని కోటేశ్వరరావు లను నియమిస్తూ, అధ్యక్షులు శ్రీ పి. చిదంబరరెడ్డి సందేశం పంపారు.

పొన్నూరు పట్టణ కాంగ్రెస్ కమిటి

పొన్నూరు, అక్టోబరు 15 : ఇక్కడి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. పొన్నూరు, కాకుమాను మండలాలనుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు 300 మంది సమావేశాల్లో పాల్గొన్నారు. గుంటూరుజిల్లా కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ చేత్రోలుహనుమయ్య సభకు అధ్యక్షత వహించారు.

సభలో డి. సి సి (ఐ) కార్యదర్శి శ్రీ పడమూరి బాబూరావు, శ్రీ సింగం బసవపున్నయ్య, మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు, పొమంపాటి అంకిబాబు ప్రసాదరావు, పొన్నూరు సమితి అధ్యక్షులు డా. టి. వెంకయ్య, శ్రీ పై. రాజారావు, శ్రీ పై. ఇ. పంగామేశ్వరరావు శ్రీ అక్కరాజు సూర్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

పట్టణ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులుగా శ్రీ బిట్టినేని వెంకటరావు. కార్యదర్శిగా మహ్మద్ జలాల్, పొన్నూరు మండల కాంగ్రెస్ (ఐ)అధ్యక్షులుగా శ్రీ వి. సుబ్బారెడ్డి, కార్యదర్శిగా ఎ. అంకిబాబు, కాకుమాను మండల కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులుగా శ్రీ డి. అప్పయ్య, కార్యదర్శిగా శ్రీ కె. కృష్ణప్రసాద్ ఎన్నికయ్యారు. శ్రీ పై. ఇ. పంగామేశ్వరరావు వందన సమర్పణ చేశారు. (క)

ట్రాక్టరు క్రిందపడి ఒకని మృతి

అత్కూరపాడు పేట, అక్టోబరు 15 : కూలి పనికిపోయి ప్రాణాలు వదిలిన యువకుని ఉదంతం తెలిసింది.

అమ్మంజేలా మాకారం గ్రామానికి చెందిన రామకృష్ణ (18) అనే యువకుడు ట్రాక్టరులో మట్టి తోలేందుకు కూలీగా వెళ్ళాడు.

విన్న మాకారంలో మట్టి లోడ్‌తో వస్తున్న ట్రాక్టరుకు పశువుల మంద అడ్డం రావటంతో డ్రైవరు పడిన బ్రేకు వేయడంలో కిందపుకు ట్రాక్టరుపై పని పడి ఉన్న రామకృష్ణ అక్కడు క్రిందపడి అక్కడికక్కడే మరణించాడు.

డ్రైవరును అరెస్టుచేసి, ఎస్ ఐ శ్రీ బండారి దర్యాప్తు చేస్తున్నారు. (క)

ఇల్లందులో ఇల్లాలి ఆత్మహత్య

అత్కూరపాడు పేట, అక్టోబరు 15: కమ్మంజిల్లా ఇల్లందులో మత్తు పానీయాలకు బానిసై అనుక్షణ పెట్టే బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకున్న ఒక ఇల్లాలి ఉదంతం తెలియవచ్చింది.

పోలీసుల కథనం ప్రకారం చంద్రయ్య అనేవ్యక్తి బొగ్గుగనిలో ఉద్యోగి. అతను నిత్యంతాగివచ్చి భార్యాలక్ష్మిని బాధపెట్టేవాడు. నలుగురు పిల్లలు కలిగిన తర్వాత అలవాట్లలో మార్పు రానందున తన భార్య

ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా బయల్పడిన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 15. కొండరాళ్ళపై గుహాలయాలపై ఆదిమ మానవులు గీచిన రేఖలను చిత్రాలను పురావస్తుశాఖ ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా కనుగొన్నది. అతిప్రాచీనమైన ప్రాక్చరిత్రకు సంబంధించిన అనేక చిత్రాలుగల గుహాలయాలు కర్నూలు, కరీంనగర్, కడప, రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలలో వున్నాయి.

శాస్త్రి పురావస్తుశాఖ డైరెక్టర్ వి. వి. కృష్ణశాస్త్రి "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ పైవివరాలన్ని తెలిపాడు. కరీంనగర్ జిల్లాలో నిజామాబాద్ సమీపంలో వున్న "బుడిగివల్లి" గ్రామంలో, హైదరాబాద్‌కు 105 కి.మీ. దూరంలో వున్న "కోకపేట" (రంగారెడ్డిజిల్లా) గ్రామంలో మెదక్ జిల్లాలోని "వర్గల్" గ్రామంలో మహబూబ్‌నగర్ జిల్లాలో, కర్నూలు జిల్లాలోని "కేతవరం" గ్రామంలో కడపజిల్లాలోని రాజంపేట సమీపంలోగల కొండలలో గుహాంతర్భాగాలలో ఆదిమ మానవులు గీచిన పలుచిత్రాలు రంగవల్లులున్నాయని శ్రీ కృష్ణశాస్త్రి పేర్కొన్నాడు.

కరీంనగర్ జిల్లాలోని బుడిగివల్లి గ్రామంలోగల "పీర్లగుండు" అనేకొండ మీద కొన్ని చిత్రాలు కనిపించాయి. "వృషభం యొక్క చిత్రాలు ఇక్కడ ఎక్కువగా వున్నాయి. మొహంజొదారో, హరప్పా త్రవ్వకాలలో ఈ వృషభం తరచుగా కనిపిస్తుంటుంది. ఇంత అందమైన "వృషభం" బుడిగివల్లి గుహాలయ చిత్రాల్లో తప్ప మరెక్కడ కనిపించదని పురాతత్వశాస్త్రవేత్తల అభిప్రాయం.

రేగొండ గ్రామంలోని మరోగుహలో శూలం ధరించిన ఒక భటుడు గుర్రంపై స్వారీ చేస్తున్న చిత్రం వుంది. బహుశ ఇది బృహత్ శిలాయుగానాటి చిత్రమై వుంటుందని శ్రీ శాస్త్రి చెప్పాడు.

నాటి మానవులు ఇక్కడిచిత్రాలను గీయటానికి తెల్లమద్దను రంగుగా ఉపయోగించినట్లు కనిపిస్తోంది.

హైదరాబాద్ సమీపంలోని కోకపేట గ్రామానికి సమీపంలో ఇక్కడనవుండే కొండలపై అనేక గుహాలయాలు వున్నాయి. ఇవన్నీ గ్రైనేటుతో కూడిన గుట్టలు అవటం మూలాన కొన్ని బండలు శివలింగాలుగా మరి కొన్ని బండలు పానపట్టంలాగా రకరకాల ఆకారాలతో కనిపిస్తాయి. నీటి నడుమవున్న పది అడుగుల ఎత్తయిన గుహలో అందమైన చిత్రాలు ఎర్ర సిందూరంతో వేసి వున్నాయి, వేల కొద్ది సంవత్సరాలు గతించిన కారణంగా చిత్రాల రంగులుబోయి వెలిసిపోయినట్లు కనిపిస్తున్నాయి కాని చిత్రాలన్నిటినీ స్పష్టంగా గుర్తించవచ్చని పురావస్తుశాఖ డైరెక్టర్ అన్నాడు. జట్లు జట్లుగా తిరుగుతున్న జింకల రూపాలు ఈ గుహలపై కనపడుతాయి.

దీనికి దగ్గరలోవున్న మరొకొండపై శంఖాకారపువస్త్రాలు, ధనిష్ఠక్కిగా అనూహ్యమైన ఎర్రటిదారలు చిత్రించబడివున్నాయి.

మహబూబ్‌నగర్ జిల్లాలోని సోమశిల వద్దకిలో మీటర్ల దూరంలో కృష్ణానదికి దిగువభాగాన పడవ గుండా ప్రయాణిస్తే "చిత్రాలగుండు" (చిత్రాల బండ), కిన్నెరబండ, దుర్గం అనే ప్రాంతాలు కనిపిస్తాయి. ఈ ప్రాంతాలన్నీ దట్టమైన అడవుల్లో వున్నాయి.

"కిన్నెరబండ"లో గీచిన "వృషభం."



ప్రమాదకర పాత వంతెన

అన్నవరప్పాడు, అక్టోబరు 15: తణుకు తాలూకా పెరవలి మండలంలోగల గూడెం - యర్రవంతెన రోడ్డులో గిలముక్కామల వంటకాల్వపై గల వంతెన ప్రాణాంతకంగా తయారయింది. దీనికి సంబంధించి రహదార్ల భవనాల శాఖవారి నిర్లక్ష్యంవల్లే ప్రయాణీకులను, స్థానికులను భయభ్రాంతులను చేస్తున్నారని ముక్కామల గ్రామ పంచాయతీ సభ్యులు శ్రీ లోళ్ళ మంగారావు విమర్శిస్తున్నాడు.

అప్పటి కాలంలో ఈ వంతెన కేవలం బస్సులకు, బండకు రిక్షాలకు తిరిగేందుకు వీలుగా నిర్మించినట్లు కొందరు చెబుతున్నారు.

ఇప్పుడు రకరకాల భారీవాహనాలు ఈ వంతెన పై ప్రయాణిస్తుండటంతో వంతెన పైదుగోడలు పడిపోయాయి. అంటే గాకుండా వంతెన మధ్యగా పీటలు తీసి ప్రమాదకరంగా తయారయింది. యిటీవల అన్నవరప్పాడు మండి బండవల్లివరకూ, మూడు కిలోమీటర్లు జాతీయ రహదారి రోడ్డు మరమ్మతులు నిర్వహిస్తున్నందున అప్పుడప్పుడు ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నప్పుడు, వివిధ పెద్ద పెద్ద వాహనాలు ఈ వంతెనపై ప్రయాణం చేయటమే మరింత రిస్కీ ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు.

ఈ విషయమై ఆర్. అండ్ బి. ఎస్.ఇ. క్యూటిప్ యింజనీరు (ఏలూరు) కి అసిస్టంటు ఎగ్జిక్యూటివ్ యింజనీరు (తణుకు)కి రెండు సంవత్సరాల క్రితం పంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానించి తెలియజేసామని, అయినా యింతవరకూ అధికారులు మా మొరలకించుటలేదని. వెంటనే అధికారులు ఈ వంతెనను పరిశీలించి కొత్త వంతెన నిర్మించవలసిన దాన్యతి ఉన్నదని శ్రీ బి. మంగారావు కోరుతున్నాడు. (ఆ)

కాంగ్రెసు (ఐ) పై మార్క్సిస్టు పార్టీ విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 16: పంజాబ్ అస్సాంలలో పిచ్చిన్నతర శక్తులతో కాంగ్రెసు (ఐ) రాజీపడిందని అక్కడి సమస్యలను రాజకీయంగా పరిష్కరించడంలో విఫలమైందని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నేడు విమర్శ ప్రారంభించింది.

కలకత్తా మహానగరి ముందుంచే పార్టీ ముసాయిదా రాజకీయ తీర్మానాన్ని పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ బి. టి. రణదివే పత్రికలకు విడుదల చేస్తూ అభివృద్ధి నిరోధక శక్తులు కేంద్రంలో అధికారానికి అంటిపెట్టుకుంటున్నాయన్నారు.

కాంగ్రెసు (ఐ) పంజాబ్‌లో అకాలీలను విచ్ఛిన్నకర శక్తులని పేర్కొనేది అస్సాం ఆందోళనకారుల పట్ల కూడా అదే వైఖరిని ప్రదర్శించింది.

ఈ శక్తులను రాజకీయంగా ఎదుర్కొనలేక జాతీయ కాంగ్రెసు (ఐ) అవగాహనకు వచ్చినదని విమర్శించింది.

రైల్వేలకు రు. 12 కోట్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 16: రైల్వేలకు పేదల ప్రజాధన కేటాయింపులుగా రు. 12,334 కోట్లను నిర్ణయించినట్లు రైల్వే మంత్రి శ్రీ బన్సీలాల్ తెలియజేశాడు.

రైల్వే మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటు సంప్రదింపుల సమ సభ్యుల సమావేశంలో ఆయన ప్రసంగించాడు. రైల్వే శాఖకు ఈ సంవత్సరం కేటాయింపును రు. 1650 కోట్ల నుంచి రు. 2050 కోట్లకు పెంచినట్లు ఆయన తెలిపాడు.

సురక్షితంగా, భద్రతగా, సౌకర్యంగా ప్రయాణీకుల ప్రయాణం సాగించేందుకు వీలుగా మంచి బోగీలు, రిజర్వేషన్‌లో కంప్యూటర్ పద్ధతిని ప్రవేశపెట్టాలని, కాటరింగ్. ఇతరి ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచాలని రైల్వేశాఖ తలపెట్టినట్లు శ్రీ బన్సీలాల్ సభ్యులకు హామీ యిచ్చారు

రేషనుకార్డులపై కిలో పామోలిన్

విజయవాడ, అక్టోబరు 14: విజయవాడ నగరంలో అన్ని రేషనుకార్డులపైన అక్టోబరు నెలకు ఒక కిలో పామోలిన్ నూనె పరపా చేయబడుతోందని జాయింట్ కలెక్టర్ శ్రీ ఎం. కోటయ్య తెలిపాడు.

ఎస్.జి.పి.సి. అధ్యక్ష పదవికి త్రోహా విముఖత

హోషియార్‌పూర్, అక్టోబరు 16: కరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్.జి.పి.సి) లేదా అకాలీదళ్ అధ్యక్షపదవిని తాను తిరిగి ఆశించటంలేదని ఎస్.జి.పి.సి అధ్యక్షుడు శ్రీ గుర్దేవ్‌సింగ్ త్రోహా తెలియజేశారు.



కోకపేటలో గీచిన జింకల సమూహం.

ఆదిమానవులు గీచిన చిత్రాలు

మెత్తని పుల్లలనే "బ్రష్టు" లుగా వాడి వుంటారని డా॥ కృష్ణశాస్త్రి అభిప్రాయం.

శ్రీ నరసింహమూర్తి అనే చిత్రకారుడ్ని పురావస్తు శాఖ కోకపేటకు పంపించి 19 చిత్రాలను నకలు చేయించింది. త్వరలోనే ప్రదర్శన చేసే ప్రదర్శనలో వీటిని ప్రదర్శిస్తాడు.

మెదక్ జిల్లాలోని "వర్గల్"లో క్రీ.శ 2 3 శతాబ్దాల నాటిచిత్రాలను కనుగొన్నారు. ఇక్కడ చిత్రాలే కాకుండా బ్రహ్మీలిపిలో అక్షరాలు కూడా కనిపిస్తున్నాయి, మరో విశేషమేమిటంటే బృహత్ శిలాయుగం నాటి సమాధులు వేల సంఖ్యలో ఇక్కడ ఉన్నాయి.

ఆదిమ మానవులు గీచిన చిత్రాలు రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో వున్నాయని, వాటి అన్వేషణ కొనసాగుతున్నాయని,శ్రీ శాస్త్రి తెలిపాడు.

పారిశ్రామిక సంక్షోభం సృష్టిస్తున్న సింగరేణి కాలరీస్ యాజమాన్యం

అశ్వారావుపేట, అక్టోబరు 15: పరిశ్రమలకు ఉపయోగించే బొగ్గు ధరను 50 శాతం పెంచిన సింగరేణి కాలరీస్ యాజమాన్యం బొగ్గు సరఫరాలో అవకతవకలకు విదానాలు అవలంబిస్తుండటంతో రాష్ట్రంలోని దాదాపు 13 వందలకు పైగా ప్రైవేటు రంగంలోని చిన్న తరహా పరిశ్రమలు, 28 భారీ మధ్యతరహా పరిశ్రమలు ఇందన వ్యయం పెరిగి నష్టాలు పాలుకావడమే గాకుండా, బొగ్గు పరిశ్రమంగా అందక అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నాడు.

బొగ్గు సరఫరా విషయంలో పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణికి చేస్తున్న విజ్ఞప్తులు పత్రికాలయం ఇవ్వడంలేదని కొంతమంది పారిశ్రామిక వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి కాలరీస్ రాష్ట్రంలోని కొత్తగూడెం, బెల్లంపల్లి, రామగుండం, ప్రాంతాలలో బొగ్గు ఉత్పత్తి చేస్తోంది. 527 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు వున్నాయని అంచనా. కొత్తగూడెం ఏరియాలో 12 అండర్‌గ్రౌండు. ఒక ఓపెన్ కాస్ట్‌మైన్ ద్వారా బొగ్గు ఉత్పత్తి చేస్తున్నారు. అదేవిధంగా రామగుండం, బెల్లంపల్లి ప్రాంతాలలో సుమారు 34 అండర్‌గ్రౌండ్ మైన్స్‌ద్వారా బొగ్గు ఉత్పత్తి జరుగుతోంది. కొత్తగూడెంనుంచి లభించే బొగ్గును ప్రధానంగా దర్శల్ విద్యుత్ కేంద్రాలకు, రైల్వేలకు పొగాకు క్యూరింగ్‌కు కేటాయిస్తుండగా, రామగుండం, బెల్లంపల్లి ఏరియాలో లభించే బొగ్గును ఎరువుల కర్మాగారాలు, సిమెంటు ఫ్యాక్టరీలకు, ఇతర పరిశ్రమలకు కేటాయించారు.

ఏ సంవత్సరాని కా సంవత్సరం బొగ్గు ఉత్పత్తిలో లక్ష్యాలను అధిగమిస్తున్నామని చెబుతున్న సింగరేణి కాలరీస్ రెండు పంచవర్షాలలో మూడుపార్టు బొగ్గు ధరను పెంచి పరిశ్రమలపై విపరీత భారాన్ని మోపింది. రెండు సంవత్సరాల క్రితం ఉన్నదు. 150 ఇన్న నాణ్యమైన బొగ్గు ధర ఈ సంవత్సరం టన్ను. 849 కి పెరిగింది. ఈ ధరకు సరఫరాచేసే బొగ్గులో కూడా 30 శాతం వరకు రాళ్ళు దుమ్ము ఉండటంతో పరిశ్రమల యజమానులకు చివరికి "దుమ్ము" మిగులుతోంది. కోల్ యార్డుల వద్ద బొగ్గు లారీలో ఎంపే సందర్భంగా ఒక్కొక్కసారి రెండుమూడు రోజులు జాప్యం జరగటంవల్ల పరిశ్రమల యజమానులు లారీలకు అదనంగా బాడుగ చెల్లించవల్సిన పరిస్థితి ఏర్పడుతోంది సింగరేణి కాలరీస్ మణుగూరు డివిజనులో మండి బొగ్గు కృష్ణాజిల్లాలోని పరిశ్రమలు వుండే ప్రాంతాలకి చేరేటప్పటికి టన్నుకి నష్టపరి టన్ను. 426 అవుతోందని చిన్న పరిశ్రమల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కోల్ యార్డులలో రాళ్ళు దుమ్ము మయంగా వుండే బొగ్గును గ్రేడింగ్ చేయించేందుకు పరిశ్రమ యజమానులు స్వంత కూలీలను నియమించుకోవాల్సి వస్తోంది. దూర ప్రాంతాలలో వుండే పరిశ్రమలు రైల్వే వ్యాగన్లద్వారా బొగ్గు తెప్పించుకోవల్సివస్తోంది. అయితే రైల్వే శాఖ పక్షమంగా వ్యాగన్లు సరఫరా చేయక పోవటంతో బొగ్గు సరఫరాకు అంతరాయం కలుగుతోందని సింగరేణి అధికారుల కథనం. అయితే తామ వ్యాగన్లు సరఫరా చేసినా సింగరేణి కాలరీస్ బాటిని పక్షమంగా వినియోగించుకోవటం లేదని రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ విధంగా సరఫరాపై విరుద్ధ ఆరోపణలతో పరిశ్రమలతో చలగాట మాడుతున్నారు పరిశ్రమలలో వుండే బాయిలర్ కెపాసిటీని అదనంగా చేసుకొని బొగ్గు సరఫరా చేయాలని చిన్నతరహా పరిశ్రమల సంఘం చేసిన విజ్ఞప్తిని కూడా సింగరేణికాలరీస్ పట్టించుకోలేదని తెలిసింది. బొగ్గు సరఫరాలో సింగరేణి కాలరీస్ నిర్లక్ష్యం వల్ల కొంతమంది పారిశ్రామిక వేత్తలు ఒరిస్సాలోని కాల్పేదుకుంటి అధిక ధరకు బొగ్గును కొనుగోలు చేస్తున్నారు.

రైల్వేలకు సింగరేణి బొగ్గుకాకుండా కోల్ ఇండియా నుండి బొగ్గు సరఫరా చేస్తే సింగరేణి గనులపై భారం తగ్గి, పరిశ్రమలకు బొగ్గు సక్రమంగా అందించే అవకాశం ఉందని ఈ పద్ధతిలో, బొగ్గు ధరకూడా తగ్గుతుందని రాష్ట్ర పారిశ్రామిక వాణిజ్య సమాఖ్య గతంలో కేంద్రానికి చేసిన విజ్ఞప్తి పట్టించుకున్న నాదుడెవరూ లేకపోవటం వల్ల పరిస్థితిలో మార్పు కనబడటంలేదు. బొగ్గుధర పెరుగుదల సరఫరాలో అవకతవకలవల్ల ఆంధ్రప్రదేశ్‌లో 120 పరిశ్రమలకు పైగా సంవత్సరంలో సగకాలం మూతబడే పరిస్థితి కలిగింది సింగరేణికాలరీస్ నిర్వహణ వ్యయాల్ని, నష్టాలను తట్టుకునేందుకు బొగ్గుధర పెంచి పరిశ్రమల నడుం విరగకొడుతోందని పారిశ్రామిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కాలరీస్‌లో జరిగిన అవినీతి. అక్రమాలు, అడుగడుగునా అక్రమవిక్రయం మూలంగా నష్టాలకు విలయమైన సింగరేణి బొగ్గుకొని తాము కష్టాలు పడాల్సివస్తోందని చిన్న పరిశ్రమల యజమానులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సింగరేణి కాలరీస్‌లో 1976 సంవత్సరంనుండి గత సంవత్సరం వరకు 78 కోట్ల రూపాయలకు పైగా నష్టం వచ్చింది. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను దాదాపుగా చేరుకుంటున్న కాలరీస్‌లో ఇంత పెద్దమొత్తంలో నష్టాలు రావటానికి కారణమేమిటో యాజమాన్యానికి తెలిసినా నిట్టించుకోకపోవటం వల్ల రాబోయే నష్టాలను పూడ్చుకొనేందుకు పరిశ్రమ నడుం విరగ్గొడుతోందని యాజమానులు గగ్గోలు పెడుతున్నారు. అయితే ఈ నష్టాలకు అధికారులు మాత్రం బక్కటి భావ్యం చివుతున్నారు. కార్మికుల సమ్మె మూలంగానే నష్టాలు వస్తున్నాయని బొగ్గు సరఫరాలో పరిశ్రమల యజమానుల ఆరోపణలు సహజమేనని వాదు శెలవిస్తున్నారు. (ఆ)

ముక్కామల వడలిరోడ్డు దుస్థితి

అన్నవరప్పాడు, అక్టోబరు 15: పెరవలి మండలంలోని ముక్కామల- వడలి జిల్లా పరిషత్‌రోడ్డులో సుమారు 5 కిలోమీటర్ల రోడ్డు పెద్దపెద్ద గోతులతో నిండి అధ్వాన్న స్థితికి చేరుకుంది. ఇటీవల అయితవ జాతీయ రహదారిరోడ్డు అన్నవరప్పాడు నుండి బండవల్లివరకు మరమ్మత్తులు నిర్వహించటంతో జాతీయ రహదారిలోని ట్రాఫిక్‌కు తరచు అంతరాయం కలుగుతుటచే ముక్కామల నుండి అన్నవరప్పాడు వెంటకు కలిపే ఈ రోడ్డుకు మళ్ళించి నడుపుటచేత మరింత గోతులు పడిందని స్థానికులంటున్నారు. మరియు తణుకునుండి వడలి తిరిగే ప్రయాణీకులు ఇన్సులలో ప్రయాణించే ప్రయాణీకులకు ఈ రోడ్డు దాటేవరకు ఎన్నో ఎత్రమాదం ముంచుకొస్తుందోనని ప్రాణాలు అరచేత పట్టుకొని ప్రయాణించవలసి వస్తోందని కొందరు ప్రయాణీకులు తెలియజేస్తున్నారు, దయచేసి ఈ రోడ్డుకు సంబంధించిన శాఖల వారిపై అధికారు వెంటనే ఈ రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహించాలని స్థానికులు మరియు ప్రయాణీకులు కోరుచున్నారు. (ఆ)

పోలీసు హెచ్చరిక

విజయవాడ, అక్టోబరు 15: దసరా ఉత్సవాల పేరిట అన్నదానాల పేరిట కొందరు సంఘ వ్యతిరేకులు ప్రజానీకం నుంచి ముఖ్యంగా వ్యాపారస్తులనుంచి మామూళ్ళు వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చినదని పేర్కొంటూ అలా వసూళ్ళు చేయడం నేరమైనందున వారిపై దృష్టి తీసుకొనేందుకు ప్రజలు అజ్ఞాతవంటివారిని పోలీసుల దృష్టికి తీసుకొనిరావాలని ఎస్. పి. ఒక ప్రకటనలో కోరాడు.

కాన్వాసేబిల్‌ను కత్తితో పొడిచిన నేరానికి జైలు శిక్ష

బందరు, అక్టోబరు 15: నిరిమాహాలు వద్ద బందోబస్తు చేస్తున్న ఇదివుడు పోలీసు కాన్వాస్టేబుల్‌పై కత్తితో పొడిచి గాయాలు కలిగించిన షేక్ మక్బూల్ అనే వాడికి ఒక ఏడాది కారాగారశిక్ష 600 రూపాయలు జరిమానాను విధిస్తూ అసిస్టంటు సెషన్స్ జడ్జి శ్రీ వెంకట్రామయ్య నేడు తీర్పు చెప్పాడు

11-3 84న నిరిమా హాల్ వద్ద టిక్కెట్లు కొనేవారి క్యూను త్రోసివేసి ముందుకు పోబోయిన మక్బూల్‌ను ఈ కాన్‌స్టేబుల్ అడ్డుకొంటే నందుకు ఈ అహంకారం చేశాడని అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. ద్వారా కేసు నమోదు చేశారు (వి)

దుష్యంతరావు ఖండన

తెనాలి, అక్టోబరు 15: విజయవాడలో దళితుల మహాసభలో అమానుషంగా జాతీలతో కొట్టడంపట్ల ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి తోట దుష్యంతరావు విచారం వెలిబుచ్చాడు.

ప్రజాస్వామ్య వ్యవస్థమీద నమ్మకం ఉన్న ప్రతిరాజకీయ పార్టీ దీనిని ఖండించాలని, దళిత వర్గాల ఐక్యతవలన తెలుగుదేశం ప్రభుత్వం పతనం కాక తప్పదని ఆయన హెచ్చరించాడు.

కర్త్తల్ సర్దార్ పటేల్ వెంటనే విడుదల చేయాలని దుష్యంతరావు డిమాండ్ చేశాడు.

భూసేకరణ ప్రకటన

ప్రభుత్వ మెమో నెం. 1070/ టి.జి.పి 11/85-1

తేది : 30-9-85

5.ఎ పారము

ఈ క్రింది పెద్యూలలో నిర్దిష్ట పరిచిన సుమారు 10-20 ఎకరాల విస్తీర్ణంగల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బ్రహ్మాపురం మిడికాల్వ ప్రత్యేక నిమిత్తం అవసరమై ఉంటుంది. భూసేకరణ చట్టంలో 8. 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక ఉపకలెక్టరు. భూసేకరణ, తెలుగుగంగ ప్రాజెక్టు, ఐదేళ్లకాను నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తరువును జారీ చేయవలసిందిగా ఆదేశించబడియున్నదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు ఆ చట్టంలోని 6 వ విభాగం క్రింద ఇందు మూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 11వ విభాగపు (1) (2)వ ఉపవిభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు, ఆ చట్టంలోని 9వ విభాగపు (1)వ ఉపవిభాగంలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేదీనుండి 15 రోజులు ముగిసిన మీదట, తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును ప్రత్యేక ఉపకలెక్టరు, భూసేకరణ తెలుగుగంగ ప్రాజెక్టు, ఐదేళ్లకాను వారి కార్యాలయములో ఉంచబడియుంది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయంలోనైనా అవిభక్తి చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కడప — మండలము : బి. మఠం

గ్రామము : ఎగువనెలటూరు — రీటు నెం. : 2

మెట్టలేక మాగాణి	సర్వే నెంబరు	పట్టాదారు పేరు/ అనుభవదారు పేరు	విస్తీర్ణము ఎ. సెం.
1	2	3	4
సర్కారు పొంబ	86/2	దాసరి ఇరాం/ దాసరి అంకమ్మ. చెన్నయ్య. పాపయ్య. గురవయ్య. చిన్నరామయ్య, చెన్నయ్య, పెద్ద రామయ్య	0.20
"	77/2	ఇక్కటివల్లి కొండయ్య/ ఇక్కటివల్లి అంకయ్య కొండయ్య	0.58
"	66/2	మలినేని సుబ్బరాయుడు/ మలినేని సుబ్బరాయుడు	2.00
"	65/2	బోయపాటి చెన్నయ్య/ బోయపాటి చిన్నయ్య. భాషం. సుబ్బాయుడు, సుబ్బయ్య. ఆదెమ్మ రుమాడుడు చిన్నయ్య	1.98
"	290/2	బోయపాటి సంపెయ్య. యానాదయ్య/ బోయపాటి సంపెయ్య. యానాదయ్య	1.26
"	28/1ది	మలినేని సుబ్బరాయుడు. యాకంటి పెద్దసుబ్బయ్య, చిన్న సుబ్బయ్య, అరిశెట్ల పిచ్చయ్య/ మలినేని సుబ్బరాయుడు. యాకంటి పెద్దసుబ్బయ్య చిన్న సుబ్బయ్య, అరిశెట్ల పిచ్చయ్య.	1.28
"	26/2ఎ2	దార్ల దేవాదానం/ దార్ల దేవానందం	2.70
"	26/3	దార్ల దేవాదానం/ దార్ల దేవానందం	0.20
		మొత్తం :	10-20

(సం) కె. కృష్ణయ్య,

ప్రత్యేక ఉపకలెక్టరు.

దక్షిణ మధ్య రైల్వే

నోటీసు

తెల్లు - ఉలవపాడు స్టేషన్ల మధ్య చాకిచెర్ల స్టేషనువద్ద హాల్టు ఏర్పాటుగా పని చేయుటకు దరకాస్తులు కోరబడుచున్నవి. ఈ స్టేషనుకు సంబంధించి స్థానికులైనవారు, ఆర్థికంగా మంచి స్థితియందున్నవారు, మరియు రిటైరైన రైల్వే సిబ్బందికి చెందిన వారు మాత్రమే దరకాస్తు చేయాలి. ఈ హాల్టు వద్ద అతడు అమ్మే టిక్కెట్లు పెలపై 10 శాతంను, అతని పేపలకు ప్రతిఫలంగా చెల్లించబడును.

ఈ దిగువ యివ్వబడిన వివరములతో దరకాస్తులను సీనియర్ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడవారికి 18-11-1985 తేదీన. లోగా తప్పక చేరవలెను.

1. పూర్తి పేరు :
2. తండ్రి పేరు :
3. పూర్తి పోస్టల్ అడ్రసు :
4. వయసు :
5. విద్యార్హతలు :
6. పూర్వానుభవం (ఉంటే) :

పై తెలిపిన గడువు తేదీ తర్వాత అందిన దరకాస్తులు పరిశీలింపబడవు.

ఇంటర్వ్యూనకు పిలిచిన అభ్యర్థులు తమ స్వంతఖర్చులతో విజయవాడకు విచ్చేయవలసిన తేదీ, సమయమునకు హాజరు కావలెను. ఇంటర్వ్యూ తేదీ, సమయం త్వరలో తెలియచ్చేయబడును. ఎన్నికైన అభ్యర్థులు కాంట్రాక్టును సక్రమంగా నిర్వహించుటకుగాను రు. 150 (నూట యాభై రూపాయలు మాత్రం) సెక్యూరిటి డిపాజిట్టు చెల్లించి రు. 5.00 విలువగల స్టాంపుపేపరుపై అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

(సై అర్డర్)

సీనియర్ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్,

విజయవాడ.

Pub. 349/85-86.

Printed and Published for Nageswara Rao Estate Privaet Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3. Editor S. Radhakrishna Phones ; Business 61247, 61248 Editorial 75667.

ప్రజోపయోగ సర్వీసుల సమన్వయ బోర్డులు

హైదరాబాద్, అక్టోబరు 14 : అక్షరాలపిడిన జనాదాగల అన్ని ప్రధాన పట్టణాలలోనూ ప్రజోపయోగ సర్వీసుల సమన్వయ మండలులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మండలులలో పురపాలకసంఘాలు విద్యుత్ శాఖ, విద్యుచ్ఛక్తిమండలి ప్రజారోగ్య ఇంజనీరింగ్‌శాఖ, టెలిఫోన్లు శాఖల ప్రతినిధులు సభ్యులుగా వుంటారు.

రోడ్ల క్రింద గల పైపులు, టెలిఫోను కేబుళ్ళు, డ్రయినేజి శాఖలవలు మొన్నగు వివిధ శాఖల నిర్వహణ క్రింద గలవస్తు లతు దెబ్బతగలకుండా ఆయా శాఖల వని వని సమన్వయం చేయటమే ఈ మండలుల ప్రధాన లక్ష్యం.

ఈ మండలులు నెలకొక సారి సమావేశమవుతాయి.

హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలకు సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ ఈ బోర్డుకు చైర్మన్‌గా వ్యవహరిస్తాడు. టెలిఫోన్ శాఖ ప్రతినిధి సభ్యుడుగా కన్వీనర్‌గా వుంటాడు. రోడ్లు, భవనాలశాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు, విద్యుచ్ఛక్తిమండలి ప్రతినిధి ఒకరు, ప్రజారోగ్య ఇంజనీరింగ్‌శాఖ ప్రతినిధి ఒకరు సభ్యులుగా వుంటారు.

ఇతర నగరాలకూ, పట్టణాలకూ సంబంధించి డాయింట్ కలెక్టరు బోర్డు చైర్మన్‌గా వ్యవహరిస్తాడు. రోడ్లు, భవనాలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మున్సిపల్ కమీషనరులేక ఆయన ప్రతినిధి, విద్యుచ్ఛక్తిమండలి, ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖ ప్రతినిధులు సభ్యులుగా వుంటారు. టెలిఫోన్‌శాఖ ప్రతినిధి సభ్యునిగా, కన్వీనర్‌గా వ్యవహరించగలరు.

భారత ప్రభుత్వపు టెలికమ్యూనికేషన్స్ శాఖ అన్ని ప్రధాన పట్టణాలలో టెలికమ్యూనికేషన్లను భారీ ఎత్తున విస్తరించనున్నట్లు అడ్డనీకం చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేసింది. పట్టణాలలోని రహదార్ల కింద భూగర్భంలో ఇంక్లోజ్ కేబుళ్ళను ఏర్పాటుచేయటం ఈ విస్తరణ కార్యక్రమంలో ప్రధాన భాగం.

టెలిఫోన్లు వినియోగదార్లకు తక్కువగా ఉపయోగపడాలంటే ఈ కేబుళ్లు దెబ్బతినకుండా వుండటం చాలా అవసరం ప్రజోపయోగ సర్వీసులకు సంబంధించిన ఇతరశాఖలు ప్రజల ఇతర ప్రయోజనాలు తీర్చే నిమిత్తం రోడ్లను త్రవ్వే సందర్భంగా టెలిఫోన్ కేబుళ్లు దెబ్బతింటున్నాయనీ, టెలిఫోన్లు సరిగ్గా పని చేయక పోవటానికి యిదే కారణమని కమ్యూనికేషన్ల శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేసింది.

ఇలాంటి నష్టాలు సంభవించకుండా ప్రజోపయోగా శాఖ అయిన టెలిఫోన్లు, విద్యుచ్ఛక్తి, డ్రయినేజి, మంచినీటి సరఫరా ప్రజారోగ్య ఇంజనీరింగు శాఖ, మున్సిపాలిటీలు మున్నగు శాఖలు ఒంటరుల అస్తులకు నష్టం కాకుండా తమ తమ శాఖల పనులను సమన్వయ పరచుకోవటం అవసరమని కమ్యూనికేషన్ల శాఖ సూచించింది. ఆ సూచన మేరకు ఇప్పుడీ బోర్డులు ఏర్పాటు చేయబడ్డాయి.



పాముకాటుకు యువకుని మృతి

భద్రాచలం, అక్టోబరు 15 : వెర్ల మండలంలోని కందుమూడు గ్రామస్థుడైన 22 సంవత్సరాల యువకుని విన్న ఉదయం గ్రామపొలం కరవగా భద్రాచలం తీసుకు వస్తుండగా దారిలో మరణించినట్టు తెలిసింది. (క)

పాపులర్ మామిడి
క్వాలిటీతో - రాయితీ
గల జోళ్ళను కొనండి
ఉచిత బహుమతి లాటరీ
కూపన్ కూడా పొందండి

పిల్లల అందత్వ నివారణకు 'ఏ' విటమిన్ విస్తృత వాడకం సిఫార్సు

హైదరాబాద్, అక్టోబరు 15 : పిల్లల్లో అందత్వ నివారణకు బహుశార్థ ఆరోగ్య శ్రద్ధ విధానంలో "ఏ" విటమిన్ విస్తృతంగా వాడటం అన్నఅంశాన్ని చేర్చాలని భారతీయ వైద్యపరిశోధన (ఐ. సి. ఎం. ఆర్) డైరెక్టరీ జనరల్ ప్రొఫెసర్ శ్రీ వి. రామలింగస్వామి అన్నారు.

నిన్న ఇక్కడ భారతీయపోషణ సంస్థ కార్యాలయంలో జరిగిన 10వ అంతర్జాతీయ విటమిన్ ఏ సంప్రదింపులవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ విటమిన్‌లోఎం దాని పరిణామం పోషక లోపంవల్ల కలిగే అంధత్వాన్ని దానిని అదుపుచేయగలిగిన సాంకేతిక పరిజ్ఞాన లక్ష్యమైతే విచారించవచ్చునని ఆయన అన్నారు.

త్వరలోనే పాఠశాలల పిల్లలకు పోషకాహారాన్ని అందజేసే జాతీయ కార్యక్రమాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రి శ్రీ చందూలాల్ చంద్రాకర్ అన్నారు.

ఈ సమావేశానికి ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 100 మంది ప్రతినిధులు హాజరైనారు.

కరువుప్రాంతంగా విశాఖజిల్లా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 15 : విశాఖ జిల్లా అంతటిని కరువు ప్రాంతంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ విశాఖ జిల్లా పరిషత్ ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని చేసింది. సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బొడ్డేటి రామారావు అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ అప్పల నరసింహం తీర్మానాన్ని పరిశీలనకు ప్రవేశ పెట్టగా, ఎమ్మెల్సీ వరం సమితి అధ్యక్షుడు శ్రీ పాలాపు దిన అప్పలనాయుడు, మాడుగుల శాసన సభ్యుడు శ్రీ రెడ్డి, సత్యనారాయణ తీర్మానాన్ని బలపరచారు. సాంకేతిక విద్యా మంత్రి శ్రీ వి. హెచ్. అప్పన్న పాత్రుడు, కలెక్టర్ శ్రీ కె. వి. రావు కూడా సభలో పాల్గొన్నారు.

శాసన సభ్యులు శ్రీ అళ్ళ రామచంద్రరావు, రాజా శ్రీ పాగి నరసింహరాజు, శ్రీమతి అల్లు భానుమతి, శ్రీ జి. ఎర్రనాయుడు, శ్రీ డి. తులసిరావు, శ్రీ కె. నూకరాజు, సమితి అధ్యక్షుడు శ్రీ సి.హెచ్. అప్పలస్వామి మొదలగువారు విశాఖ జిల్లాలో కరువు పరిస్థితులు గురించి ప్రసంగించారు జిల్లాలో నిర్వహిస్తున్న కరువు నివారణ కార్యక్రమాల గురించి వివరించి చెప్పారు.

మూసులు లేని గ్రామీణ నిరుద్యోగుల సహాయ పథకం క్రింద జిల్లాలో నిర్మించిన, సర్వీవరం, కోట ఊరట్ల, యెలమంచిలి, నక్కపల్లి, ముసింగివుట్, పాడేరు అనంతగిరి పెదబయలు, కొయ్యూరు, అరకు సమితులలో అద్దు చేయుటకు రూ. 20 లక్షల 29 వేల మంజూరు చేస్తూ మరో తీర్మానం చేశారు. ఇదే పద్దుకి విశాఖపట్నం, నరసీపట్నం, పాడేరు రెవెన్యూ డివిజన్లలో గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ 15 లక్షలు, జాతీయ గ్రామీణ ఉపాధిపథకం వార్షిక పథకానికి రూ 150 లక్షలు మంజూరుచేస్తూ తీర్మానించారు. ఈ కార్యక్రమంక్రింద 1985-86లో జిల్లాలో రోడ్లు నిర్మాణం. స్కూలు భవనాలనిర్మాణం, సమితి, మండల్ భవనాల నిర్మాణం సాగిస్తారు. ఇదే పథకం క్రింద ఏడవ ప్రణాళికలో మిగిలిన 4 సంవత్సరాలకి రూ. 422 లక్షలు మంజూరు చేశారు. జిలాలో మంచి నీటి కరువు నివారణకోసం వర్షధారితం కుపోవేందుకు రూ. 6 లక్షలు, 17 గ్రామాలలో బోర్ వెల్సు త్రవ్వడానికి రూ. 83 లక్షలు, నరసీపట్నం, పై డిపాలు, మాడుగుల, తిరుమ, రక్కపల్లి, ఉప్మాల్, చిలగుమ్మలూడు, తిమ్మాపురం గ్రామాలలో హరిజనవాడలలో రక్షిత నీటిసరఫరా పథకాలు చేపట్టడానికి రూ. 8 లక్షల 75 వేలు కూడా మంజూరు చేశారు.

కరదలో కొట్టుకు పచ్చిన ...లి కళేబరం

భద్రాచలం, అక్టోబరు 15 : ఇటీవల కురిసిన భారీవర్షాల ప్రవాహానికి ఇక్కడకు 12 కి. మీ. దూరంలోని పోడవరం వాగుకు మరణించిన్న పెద్దపులి ఒకటి కొట్టుకురాగా, అటవీశాఖ అధికారులు శవపరీక్ష జరిపించారు.

ఈ పులి ఎత్తు 1.7 మీటర్లు, పొడవు 1.5 మీటర్లు అని భద్రాచలం ఉత్తర మండల అటవీశాఖాధికారి చెప్పారు దీనిని సకాలంలో మరణమని, ఎటువంటి గాయాలేవని తెలిపారు. ఇది మధ్యప్రదేశ్ అడవులలోని వాగులగుండా ప్రవాహంలో కట్టుకుని వాగు భాగిందాడు.

నిదులురాక నిలిచిపోతున్న తెలుగుగంగ పథకం

శ్రీకాళహస్తి, అక్టోబరు 15 : శ్రీకాళహస్తి తెలుగుగంగ ప్రాజెక్టు డివిజన్‌లో స్థానిక పత్రికా ప్రతినిధులు శ్రీకాళహస్తి, తంగేళ్ళపాళెం, శివనాదపాలెం, పవన వారి కండ్రిగ, అంజూరు గ్రామాలవరకు కాల్వలవెంట ఎక్సిక్యూట్టు యింజనీర్లు శ్రీ ఎన్. సుబ్రమణ్యరెడ్డి, డిప్యూటి ఎక్సిక్యూట్టు ఇంజనీర్లు శ్రీ వాగేశ్వరరావు, నరేంద్రుడుతోటి పరిశీలన చేశారు

శ్రీ సుబ్రమణ్యరెడ్డి పత్రికలవారితో మాట్లాడుతూ, తన డివిజనులో ఈ కాల్వ 41 కి మీ. త్రవ్వడమైనదని. ఇందులో 18 లక్షల మనవు మీటరు మట్టినని జరిగిందన్నారు. ప్రస్తుతం కరులు కొరంగా, సుందరకొడిగా 200 మందితో పని జరుగుతోంది. కంట్రాక్టర్లను విచారించగా మనకు చేసిన పని లక్షరూపాయల బిలుతో నిలిచిపోయివున్నవి. పెట్టుబడి పెట్టటకు ఆర్థిక ప్రోత్సాహ లేకవున్నదని, కాన ప్రభుత్వం నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు.

తెలుగుగంగ ప్రాజెక్టు రిక్రియేషన్ క్లబ్‌లో అధికారి శ్రీ కె. శ్రీరామకృష్ణయ్య ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుగంగ ప్రాజెక్టు ఆసక్తికరమైన విషయాలు తెలియచేశారు. ప్రదర్శనలో ఈ పథకం తమిళనాడుకు క్రాగువెడుకు తలపెట్టినా, మన నీళ్ళు మన వ్యవసాయానికి తప్పనిసరి పరుచుకుని రూపొందించామన్నారు. గత రెండేళ్ళు పని చాలా చురుకుగా జరిగిందు. 60 కోట్లు బడ్జెట్టెట్టడం విశేషం. అపీసు భవనాలు. సిబ్బంది క్వార్టర్లు భవనాలకు రు. 15 కోటు కేటాయించి బడిన వన్నాడు. ఈ పథకం పూర్తి అయాక స్థానికులకు పాఠశాలలు, కళాశాలలు ఉపయోగపడునట్లు నిర్మించామన్నారు.

ఈ పథకం ద్వారా పొరుగు రాష్ట్రానికి మంచినీటి వ్యవస్థానికి వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి జరుగనున్నవన్నారు.

మొదటి సంవత్సరం యీ పని చాలా తృప్తికరంగా జరిగింది. ప్రస్తుతానికి రు. 10 కోట్లనిధులు పెండింగులో వున్న వని తెలుస్తోంది మావరం పెండింగు యాంజనీరు నిధులు రానందున పనులు నిలిచిపోయి వున్నవని చెప్పారు. (క)

పరీక్షలో కాపీ కొడుతున్న విద్యార్థుల పట్టివేత

బొబ్బిలి, అక్టోబరు 15 : ప్రస్తుతం జరుగుతున్న 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు కాపీ కొడుతున్న సందర్భంగా భారతీ స్కూలులో ఎనిమిది. బొబ్బిలిలో నాలుగు. గజపతినగరంలో ఒకటి కేసులు నమోదు చేసినట్లు డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరు శ్రీ ఎం. వి. సత్యనారాయణమూర్తి తెలిపారు.

ఇంటర్మీడియట్ పరీక్షలలో కాపీ కొడుతున్న విద్యార్థులనుకూడా పట్టుబడినట్లు భారతిపురంలో 4, కుడుపం 3, పాలూరులో 1. కేసులు నమోదయినట్లు బొబ్బిలి సంస్థాన హైస్కూలులో 8 నమోదు చేసినట్లు జీస్ మావరం పెండెంట్ శ్రీ కె. శివుడు నాయుడు తెలిపారు. (క)

శరఘాతానికి అడవి జింక మృతి

అశ్వారావుపేట, అక్టోబరు 15 : కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా అడవిలోకి ప్రవేశించి బాణాలతోను, విల్లంబులతోను వన్య ప్రాణి అయిన జింకను చంపటానికి ప్రయత్నించగా, జింక గాయంతో మరణించిందని ఐ యస్ యస్. ప్రొబేషనర్ (తమ్మపేట అటవీ శాఖాధికారి) శ్రీ రాంప్రసాద్ తెలిపారు.

వన్య ప్రాణులను వేటాడి అంత మొందించటం అంటే వాతావరణాన్ని కలుషితం చేయటమేనని అంటూ అడవులలోకి వేటకి వెళ్ళే వారిపై నిఘా వేసి వుంచామని అయన అన్నారు. (క)

దూరదర్శన్‌లో టెలీ టెక్స్ట్

(వ పేజీ తరువాయి)

(లేదా పుట) టి. వి. స్క్రీనుపై 25 పంక్తులలో మూడుదేశాలు ప్రతిపంక్తికి 40 స్థానాలవరకు (40 అక్షరాలు వుంటాయి ఇంట్లో వుండి ఇష్టం సమాచారం తెలుసుకోవటానికి ఇదిగొప్ప సదుపాయం.

ఇ సి ఐ ఎల్ వారు టెలీటెక్స్ట్ ప్రసారాన్ని అందుకనే "డీకోడర్" పరికరమైన టి.వి. రిసీవర్‌లను ప్రత్యేకంగా రూపొందించారు

అయితే టి.వి. పెట్టెకి "అంటెనా"కి "ఇంటర్ లింక్"గా. ఒక ప్రత్యేకమైన "డీ కోడర్" సుమారు రు 1500 ఖరీదు అయ్యేది ఎర్పాటుచేసుకొనవలసివుంటుంది.

ఉదయం 6 నుంచి అర్ధరాత్రి వరకు ఈనదుపాయం అందుబాటులో ఉంటుంది. వైద్య, ఆరోగ్య రక్షణ, సాంకేతిక విజ్ఞానాలను ప్రాచుర్యంలోకి తెచ్చుటకు యీ పద్ధతిని బాగా ఉపయోగించుకొన వచ్చును.

మార్కెట్ ధరలు

మద్రాసు మార్కెట్

మద్రాసు, అక్టోబరు 15 :

వేరుశనగ గింజ	470-00
వేరుశనగ నూనె	1380-00
వేరుశనగ పిండి	143-00
కొబ్బరినూనె (16.6 కె. జి.)	840-00
నువ్వుల నూనె	1290-00

వెండి, బంగారం ధరలు

	రు. పై
బంగారం 10 గ్రాములు	2185-00
వెండి (కిలో)	8940-00
10 గ్రాములు	40-40
22 క్యారెట్ల బంగారం	206-50

బొంబాయి మార్కెట్

బంగారం	2125-00
వెండి	8860-00

100 మంది రక్తదానం

విశాఖపట్నంలోని లియోక్లబ్ (రెడ్ లేడీ) హిందుస్థాన్ షిప్‌యార్డువారి వైద్యవిభాగం సంయుక్తంగా, గాంధీగ్రాం కాలనీలో ఏర్పాటుచేసిన "రక్తదాన శిబిరం"లో 100 మంది యువతీ యువకులు వచ్చి రక్తదానం చేశారు" లియోక్లబ్‌వారు ఈ కార్యక్రమంచేపట్టారు. స్థానిక కె జి ఆసుపత్రిలోని డాక్టర్లు ఈ కార్యక్రమంకు తోడ్పడారు. లియోక్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎల్. ఉదయకుమార్, కార్యదర్శి శ్రీ కె. వి. రవీంద్రన్. కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కె. జి. ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ (బ్లడ్‌బ్యాంకు) డా॥ సుందరేశన్ ప్రసంగించారు

చింతపల్లిలో వ్యవసాయ పరిశోధనాకేంద్రం

విశాఖపట్నం జిల్లా చింతపల్లిలో వ్యవసాయపరిశోధనా కేంద్రం ఒకటి నెలకొల్పబడుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా॥ అప్పారావు చెప్పడించారు వ్యవసాయ పంటలు ఎదుర్కొంటున్న రకరకాల తెగుళ్ళ నివారణకి, అధికదిగుబడినిచ్చే విత్తనాలకొరకు ఈ కేంద్రంలో పరిశోధనలు కొనసాగిస్తారని, అయన తెలియచేశారు విశాఖపట్నంలో పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ. వ్యవసాయ విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని వివరించి చెప్పారు

గ్రామ పంచాయితీ - నాగులపాడు,

టెండరు నోటీసు నెం. 4/85-86

గుంటూరుజిల్లా పొన్నూరు పంచాయితీ సమితిలోని నాగులపాడు గ్రామ పంచాయితీకి యీ క్రింద ఉపహరించిన అయిటంలు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు తి. 24-10-85 న సాయంత్రం గం. 2.00 లకు పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ సర్పంచి గారివల్ల స్వీకరించబడి అదేరోజు సాయంత్రం గం. 3.00 లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో పరిశీలించబడును.

వరుస నెంబరు	అయిటం	సంఖ్య	డిపాజిట్టు
1.	పంచాయితీకి 2 x 40 W ప్రోరసెంటు ట్యూబులైటు సెట్టు కంటెన్సరుతో	21 నెం.	రు 550/-
2.	పోర్ సిటు ట్యూబులైటు సెట్టు కరెంటు స్థంబమునకు ఏర్పాటు చేయుటకు అవసరమైన Fixture	21 నెం.	రు. 125/-
3	కరెంటు మోటారుకు కెపాసిటరు 4 KVAR సప్లయి చేయుట మరియు మోటారుకు బిగించుట.	4 నెం.	రు. 40/-
4.	మంచినీటి సరఫరా పథకమునకు స్లీదింగు పైపు.	250 కేజీలు	రు. 65/-

(సం.) ఎ. రాఘవయ్య,
సర్పంచి.

నాగులపాడు, తేది 14-10-85

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు
నెం. 5/కేటరింగ్/85.

విజయవాడలోని డిపార్టుమెంటల్ కేటరింగ్ యూనిట్లద్వారా జరిగి విక్రయించే నిమిత్తం దేశరీ బిలుములైన లేయర్ కేక్స్ కోకో బిస్కట్స్, ప్లమ్ కేక్ స్లైస్ మరియు యేదేని యితర పదార్థములను (పొటాటో చిప్స్, పొటాటో సైడర్స్, పేర్కొనిన పేరుశెనగలు, పాల్టా బిస్కట్స్, పేర్కొనిన శెనగపప్పు, కాజు బిస్కట్లు, బిస్ బిత్ షుగర్ ఈ జాబితాలో చేర్చబడలేదు) సరఫరా చేయుటకు సీలు వేసిన టెండర్లను డివిజనల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు కోరుతున్నారు.

టెండరు ఫారం ఖరీదు పేర్కొనుటతో చేర్చి రు. 11.00. ఈ మొత్తమును స్వయంగా డివిజనల్ క్యాషియర్ అండ్ పే. డ. మ. రైల్వే, విజయవాడ వారికి నగదు రూపంలో చెల్లించి, రసీదును సీనియర్ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్, ద. మ. రైల్వే, విజయవాడ వారికి 5-11-85 న, అలాగా దాలను చేసుకొని టెండరు ఫారములు పొందవలెను.

ధరావతు రు. 1250/- లను డివిజనల్ క్యాషియర్ అండ్ పే, ద. మ. రైల్వే, విజయవాడ వారికి చెల్లించి, రసీదును మరియు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్‌ను టెండరు ఫారమునకు జతపర్చవలెను.

ధరావతు డబ్బు చెల్లించుటకు ఆఖరు తేది 8-11-85. టెండర్లు ఉంచబడిన పిల్లా కవరుపై "Tender for Bakery items Vijayawada" అని తారీ 11-11-1985 మ. 3 గంటలలోపు దాఖలు చేయవలెను. వాటిని అదే రోజు సా. 4 గంటలకు తెరచెదరు.

టెండర్ 120 రోజులు చెలుబాటులో వుండవలెను. వరుసలు, నిబంధనలను మొదలైనవాటిని టెండరు ఫారంలో సరఫరా చేయబడును.

ఏకారణము చూపకుండా ఏ టెండరునైనా, పూర్తిగా లేదా పాక్షికంగా అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు రైల్వే అడ్మినిస్ట్రేషన్ హక్కు కలిగియుంటుంది.

పోస్టు ద్వారా టెండరు అందుటలో ఆలస్యములకు ఈ అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు.

డివిజనల్ రైల్వే మేనేజర్,
విజయవాడ

Pub 348 / 85-86.

క్రీడారంగం:

ఈతలో ఢిల్లీయువకునిప్రతిభ

అమరావతి, అక్టోబరు 15 : అఖిలభారత అంతర్విశ్వ విద్యాలయ ఈత పోటీలలో ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన బలరాజ్ రాత్ పురుషుల ఛాంపియన్ షిప్‌ను, కొంబాయి విశ్వవిద్యాలయానికి చెందిన అపితాబాద్ వీరి ఛాంపియన్‌షిప్‌ను సాధించారు.

పూనెజట్టు, కలకత్తాను ఓడించి వాటర్ పోలో టైటిల్ గెలుచుకున్నది. ఢిల్లీ జట్టుకు పురుషుల డైవింగ్ టైటిల్, దేవి అహల్యా విశ్వవిద్యాలయ జట్టుకు వీరి డైవింగ్ టైటిల్ లభించాయి.

బలరాజ్‌కు మొత్తం 7 స్వర్ణపతకాలు లభించాయి. 100మీటర్ల ఫ్రీస్టయిల్ ఈత పోటీని ఇతడు 59.9 సెకన్లలో పూర్తి చేశాడు.

పురుషుల 100 మీటర్ల బెస్టుస్ట్రోక్ పోటీని పాటి ఎం. అజి 1-13-9 నిమిషాలలో పూర్తిచేసి టైటిల్ గెలుచుకున్నాడు.

వీరి 100 మీటర్ల బెస్టుస్ట్రోక్ పోటీని ఢిల్లీకి చెందిన దెవిసింగ్ 1 28 2 నిమిషాలలో పూర్తిచేసి టైటిల్ గెలుపొందింది

100 మీటర్ల ఫ్రీస్టయిల్ పోటీని అపితాబాద్ 1 04.63 నిమిషాలలో పూర్తిచేసి టైటిల్ గెలుపొందింది

వాసుదేవన్ గెలుపు

టోక్యో, అక్టోబరు 15 : 145 500 డాలర్ల జపాన్, ఆపెన్ ఓపెన్ టెన్నిస్. ఛాంపియన్ షిప్ పోటీలో తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన ఎస్ వాసుదేవన్, జపాన్‌కు చెందిన కజుయా మోరిటాను 6-1. 6.0 స్కోరుతో ఓడించాడు.

మరొకపోటీలో అమెరికాకుచెందినడేవిడ్ పాకె మరొక అమెరికన్ క్రీడాకారుడు ఆండ్రీ కోహన్‌జర్‌ను 4-6 6-2, 6.3 స్కోరుతో ఓడించాడు



జిల్లెళ్ళమూడి అమ్మ ప్రేమ తత్త్వాన్ని ఆచరణకు తేవాలి

విజయవాడ అక్టోబరు 15 : అత్యాధునికమైన జిల్లెళ్ళమూడి అమ్మ ప్రేమతత్త్వాన్ని ఆచరణలోకి తీసుకొనవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని శ్రీ లక్ష్మణ పరిటాల ఉద్బోధించారు.

ఇక్కడి విశ్వ జనని సేవా సమితి ఆధ్వర్యాన ఆదివారం జరిగిన జిల్లెళ్ళమూడి అమ్మ ప్రేమార్చన ఉత్సవ సభకు అయన అధ్యక్షత వహించారు. ఉదయం 6 గంటకు సుప్రభాతంతో కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది

శ్రీ శ్రీరామ్ ఆధ్వర్యంలో అఖండ కేంద్ర భజనమండలి వారిచే నామ సంకీర్తన జరిగింది. చీరాల వాస్తవ్యుడు డా. పొట్టూరి సుబ్బారావు వివిధ రూపాలలో వున్న అమ్మ ఫొటోలను 200 కి పైగా ప్రదర్శించారు శ్రీ పార్థసారథి సహాయంతో అమ్మ సినిమా వీడియోద్వారా ప్రదర్శించారు.

శ్రీ కె నరసింహమూర్తి సభకు స్వాగతం పలికారు. శ్రీ టి. ఎస్ రాజు ప్రసంగిస్తూ, అమ్మలో కలిసిపోయే త్వమాత్మత్వాన్ని ప్రబోధించారు శ్రీ తూములూరి లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ, [illegible] జాతీయ [illegible] అమ్మ [illegible] ఎంత అవసరమో అర్థమవుతుందని అన్నారు.

ఆకాశవాణి డైరెక్టరు శ్రీ పి. ఆర్. రెడ్డి ప్రసంగిస్తూ, ప్రేమరాహిత్యం వల్లనే సామాజిక దుస్థితులు ఏర్పడుతున్నాయని, మాతృప్రేమను విశ్వవ్యాప్తం చేయాలనే అమ్మ అవతరించిందని అన్నారు.

డా. కె. మహాతీశంకర్, శ్రీమతి యు. వరలక్ష్మి శ్రీ మల్లాప్రగడ శ్రీ రంగారావు, డా. పి. వి. సుబ్బారావు, శ్రీ కొండముది రామకృష్ణ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ కె. భాస్కరరావు వందన సమర్పణ చేశారు. శ్రీ రావూరి ప్రసాద్, శ్రీమతి ఎల్ విజయ అమ్మనుగురించి పాటలు పాడారు. శ్రీ కె. రామకృష్ణ రచన ఆధారంగా శ్రీ ఎం శ్రీమన్నారాయణమూర్తి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యానం అందించారు శ్రీ పి శ్రీరామ్ అధ్యక్షతలో శ్రీ విశ్వజనని సంగీతాలయంవారు అనన్యమూ కళ్యాణ [illegible] కొన్ని పద్యాలు పాడారు

శ్రీ లలితా రహస్య నామ సహస్ర గూఢార్థ దీపిక

(స్తోత్ర, నామావళి సహితము)
ద్వితీయ ముద్రణము-1000 పేజీలు
వెల రు. 4-00
గ్రంథకర్త :
శ్రీ కల్యాణానందనాథ దీక్షితనామ
రావికొండ వేంకటేశ్వరరావుగారు

ఇంతవరకు ముద్రితములైన వ్యాఖ్యలలో లేని అనేక అమూల్య భావనాది విశేషముల యోచించి పఠనముగా వివరించి ప్రాసినయద్గ్రంథము దేవీ నవరాత్రముల సందర్భంగా పైకము M.O.ద్వారా ఎంపు భక్తమహాశయులకు, పోస్టు ఖర్చులు మేమే భరించి పుస్తకము వెంటనే పంపగలము

కవుతా శుభులబరావు,
గాయత్రీ నిలయము
1-13 బాడీపేట, గుంటూరు-522 002

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సాంఘిక సంక్షేమ శాఖ, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు

ఉద్యోగ ప్రకటన

ఆర్ పి. నెం.ఎ 1/1191/85, తేది : 4-10-1985

పశ్చిమ గోదావరి జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖలో నడపబడుచున్న ప్రభుత్వ వసతి గృహములలో సంరక్షకులు/సంరక్షకురాలు ఉద్యోగములకు అర్హతగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఉద్యోగము పేరు : సంరక్షకుడు/సంరక్షకురాలు.

సంరక్షకులు	పురుషులు	స్త్రీలు: సంరక్షకురాలు	
ఓ. సి	7	ఓ. సి.	6
బి. సి (ఎ)	1	ఎస్.టి	1
బి. సి (బి)	3	బి. సి. (ఎ)	1
ఎస్. సి.	2		
ఎస్ టి.	1		
మొత్తం	14		7

2. విద్యార్హతలు : పెకండరీ గ్రేడు ఉత్తీర్ణత.
3. వయస్సు : 18 సంవత్సరములు పైన 34 సంవత్సరములలోపు షెడ్యూల్డు కులము షెడ్యూల్డు తెగల, వారికి 5 సంవత్సరములు వయస్సు సడలింపుకలదు
4. జీతము : 410-10-650-20-700 మరియు ఇంటి అలవెన్సులు

దరఖాస్తులు తెల్లకాగితముపై పూర్తి వివరములతో అనగా పూర్తిపేరు, వయస్సు, కులము, విద్యార్హతలు, అడ్రసుతో పాటు బ్రూ కాపీలను జతపరచి నడపు దరఖాస్తులు తి. 25-10-85 లోపల ఉపసంచాలకులు, సాంఘిక సంక్షేమశాఖ, రామచంద్రరావుపేట, ఏలూరునకు చేరునట్లుగా పంపవలెను. నిర్ణయించిన తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు పరిశీలించబడవు. పశ్చిమ గోదావరి జిల్లాలోని అభ్యర్థులకు ప్రాధాన్యత ఈయబడును. దరఖాస్తుదారులు ఏలూరు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజునందు పేరును నమోదు చేసికొనియుండవలెను.

(సం.) పి. కె. అగర్వాల్,
కలెక్టరు

ఆంధ్రపత్రిక

డెయిలీ సీరియల్

భారతభాగ్యవిధాతా

(అన్నపూర్ణ రచన)

త్వరలోనే ప్రారంభం